ప్రజా రాజధాని
అమరావతికి ఆర్థిక మణిహారం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 297 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రజా రాజధాని
అమరావతికి ఆర్థిక మణిహారం




## ప్రజా రాజధాని
# అమరావతికి ఆర్థిక మణిహారం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కానుంది.
ప్రజా రాజధాని ఇకపై ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువు అయ్యేలా...

**15 బ్యాంకింగ్ & బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి**

## నేడు శంకుస్థాపన

**ముఖ్య అతిథి**

## శ్రీమతి నిర్మలా సీతారామన్
కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి

**గౌరవ అతిథి**

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

వేదిక : సీఆర్డీఏ కార్యాలయం వద్ద
తేదీ : 28 నవంబరు, 2025
సమయం : ఉదయం 10 గంటలకు

ఈ ఆర్థిక సంస్థల ద్వారా
రూ.1,328 కోట్ల పెట్టుబడులతో పాటు
6,541 ఉద్యోగాలు రానున్నాయి

Amaravati THE PEOPLE'S CAPITAL

SBI | LIC | केनरा बैंक Canara Bank | बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda | IDBI BANK | Indian Overseas Bank | इंडियन बैंक Indian Bank
Union Bank | सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India | pnb punjab national bank ...the name you can BANK upon! | Bank of India Relationship beyond banking | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ Andhra Pradesh Grameena Bank | APCOB | NABARD

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

28-11pg2exHMNWJQEVP_28-11pg2exHMNWJQEVP.qxd 11/28/2025 1:18 AM Page 1





గురువారం వెంకటపాలెం వెంకటేశ్వరాలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సిఎం చంద్రబాబు

# దేవతల రాజధానిగా అమరావతి

>> రించి, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం టిటిడి ఛైర్మన్ నాయుడు ముఖ్యమంత్రికి శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక పవిత్ర దేవాలయమైన వెంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు సంకల్పించామన్నారు. దేవతల రాజధాని అమరావతి అన్నారు. మన రాష్ట్రంలో కలియుగ దైవం అవతరించారు. 2019లో ఆలయాన్ని నిర్మించేందుకు సంకల్పించాం అన్నారు. ఇక్కడి రైతులు సహకరించి 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ విధానంలో ఇచ్చారు.25 ఎకరాల్లో పవిత్రమైన ప్రదేశం, కృష్ణానది ఒడ్డున వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. ఈ అమరావతి విషయంలో ఎవరికీ అనుమానం అవసరం లేదు అన్నారు. దేవతల రాజధానిగా అమరావతి ఎప్పుడూ ఉంటుంది...ఆ నమూనాగా మన అమరావతి ఉండాలని వెంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నా అన్నారు. ఎన్టీఆర్ తిరుపతిలో నిత్య అన్నదానం 1983లో ప్రారంభించారు అన్నారు. నేను 2003లో ప్రాణదానం తిరుపతిలో ప్రారంభించాను అన్నారు. వెంకటేశ్వరస్వామికి అపచారం తలపెట్టే పనులు చేయను. ఎవరినీ చేయనివ్వను.ఆ దేవుడి సన్నిధిలో మనం ఉన్నప్పుడు పవిత్ర, పరిశుభ్రత, స్వచ్ఛమైన ఆలోచన ఉండాలి. అన్నారు.అప్పుడే నిజమైన భక్తితో పనిచేసినట్టు అవుతుంది అన్నారు.నేను ఎప్పుడు తిరుపతి వెళ్లినా క్యూలైన్లో భక్తితో వెళ్తాను. దేవుడి దగ్గరకు పెత్తందారుగా వెళ్లకూడదు అన్నారు. తప్పు చేసిన వారిని ఈ జన్మలోనే స్వామి శిక్షి స్తారు అన్నారు. ఆయన పవిత్రను ఆయనే కాపాడుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచిచేసిన సందర్భాలులేవు. మంచి సంకల్పంతో రైతులు భూములను ఇస్తే నరకాన్ని చూపించారు. మీరు వెంకటేశ్వరస్వామిని నమ్ముకున్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు యాత్ర చేసి రాజధానిని కాపాడుకోవడానికి పాటుపడ్డారు అన్నారు.ఈ పవిత్రమైన దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తాం అన్నారు.అమరావతికి వచ్చిన వారు.. ఈ ప్రాంతాన్ని కాపాడే శక్తిగా దేవాలయానికి ఉంది.రెండున్నరేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని టిటిడిని కోరుతున్నాం అన్నారు. రాష్ట్రంలో దేవాలయాల నిర్మాణానికి భక్తులు ముందుకు రావాలి రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని ఏడేళ్ల ముందు అప్పటి టిటిడి సర్కార్ నిర్ణయం తీసుకుంది. వెంకటపాలెం గ్రామంలో ప్రభుత్వ అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్ట మధ్యలో 25 ఎకరాలను కేటాయించింది. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలను తలపించేలా శ్రీవారి ఆలయం నిర్మించాలన్నది ఆలోచన. ఈ ప్రతిపాదనకు టిటిడి ధర్మకర్తల మండలి 2018లో ఆమోదం తెలిపింది. శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టిటిడి ఇఒ. అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ,పలువురు టిటిడి బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన**

మొదటి దశలో రూ.140 కోట్ల వ్యయంతో విస్తరణ పనులు రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం. రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, అర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మాణం చేపడతారు.రూ.120 కోట్లతో రెండోదశ పనులు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులుసిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సౌకర్యాల కల్పనకు శంకుస్థాపనను సిఎం చంద్రబాబు చేసారు.

# 'ద్విత్వాహ్' తుఫాన్

>> ఖాతం తమిళనాడు ప్రాంతాల్లో తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో 24 గంటల్లో ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెప్పారు. దీని ప్రభావంతో శనివారం నుంచి సోమవారం వరకూ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది.ఆదివారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, యానాంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశము ఉందని పేర్కొంది. గురువారం తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్ర, శని, ఆదివారాల్లో గరిష్ఠంగా 60 కిలోమీటర్ల నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. ఇక మలక్కా జలసంధి, ఇండోనేసియా సమీపంలోని తీవ్ర వాయుగుండం ఇప్పటికే తుపానుగా బలపడింది. దీనికి భారత వాతావరణ విభాగం సెన్యార్‌గా నామకరణం చేసింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ అతి తక్కువ సమయంలోనే ఇండోనేసియాలో తీరం దాటింది. ఈరోజు (గురువారం) సాయంత్రం వరకు తీవ్రత కొనసాగుతుందని, తర్వాత బలహీనపడుతుందని అంచనా. ఇది దిశ మార్చుకుని తిరిగి మలేసియా వైపు వెళ్లే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దీని ప్రభావం భారత భూభాగం పై ఉండదని స్పష్టం చేసింది.

# 3 కొత్త జిల్లాల నోటిఫికేషన్లు జారీ

>> జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు.

యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్లోని యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

# మంగళగిరిలో మోడల్ గ్రంథాలయం

>> ఫ్లోర్‌లో పిల్లల కోసం రీడింగ్ రూమ్, ప్లే ఏరియా, వివిధ దిన పత్రికలు, వార, మాసపత్రికలు అందుబాటులో వుండేవిధంగా రూమ్, బుక్ రీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రీడింగ్ ఏరియా, పబ్లిక్ రీడింగ్ ఏరియా, ఫలహారశాలతో పాటు మొదటి అంతస్తులో రెండు టీచింగ్ హాల్స్, స్టడీ రూమ్, నైపుణ్యంతో పాటు పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారికోసం రీడింగ్ ఏరియా, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటుచేశారు. మోడల్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. లైబ్రరీ మొత్తం కలియతిరిగి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఫోటోలు దిగారు.

**ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాల ఆవిష్కరణ**

మంగళగిరి రూరల్ పరిధిలోని ఆత్మకూరు సెంటర్‌లో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా ఆత్మకూరు సెంటర్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయాన్ని మంత్రి లోకేశ్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కొండపనేని టౌన్ షిప్ పార్క్ ప్రారంభం**

మంగళగిరి బైపాస్‌లోని కొండపనేని టౌన్ షిప్ వద్ద రూ.1.23 కోట్ల వ్యయంతో 0.65 ఎకరాల్లో ప్రభుత్వం నూతనంగా అభివృద్ధి చేసిన కొండపనేని టౌన్ షిప్ పార్క్‌ను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పార్క్‌లో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఇంటర్నల్ పాత్ వేస్, స్టేజ్, యోగా డెక్, సీనియర్ సిటిజన్ సీటింగ్ ఏరియా, ఔట్ డోర్ జిమ్ ఏరియా, మోడ్రన్ లైటింగ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, లాన్ ఏరియాలను ఏర్పాటుచేశారు. పార్క్‌లో వసతులను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. అనంతరం మంగళగిరి ఆటోనగర్‌లో మహమ్మద్ అలీ గౌస్, సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిస్మిల్లా మటన్ హౌస్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పోరేషన్ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతోపాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో దేవ్‌జీ, మరో 50 మంది!

## 30న దండకారణ్య బంద్: మవోయిస్టుల లేఖ

**చర్ల,నవంబర్ 27, ప్రభాతవార్త:** మారేడుమిల్లి అటవి ప్రాంతంలో నవంబరు 18న జరిగిన నకిలీ ఎన్ కౌంటర్ లో కేంద్ర కమిటి సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు మడివి హిడ్మాతో సహ ఆరుగురు మృతిచెందగా 19న జరిగిన మరో భూటకపు ఎన్ కౌంటర్లో ఏవోబి సభ్యుడు సురేష్ టెక్ శంకర్ తో 5గురు కాంమ్రెడ్స్ మృతిచెందారనివీరందరినీ పోలీసులు పట్టుకొని చంపారని ఈ ఎన్‌కౌంటర్‌కి నిరసనగా ఈనెల 30న చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్ పిలుపునిస్తున్నామని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు.

**పోలీసుల అదుపులో దేవ్ జీ**

మా వోయిస్టు కేంద్ర కమిటి కార్యదర్శి తిప్పరి తిరుపతి ఆలియాస్ దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నట్లు వికల్ప్ పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.దేవ్‌జీ తోపాటు మరో 50 మందిని హిడ్మా ఎన్ కౌంటర్ రోజునే వివిధ ప్రదేశాలలో అరెస్టు చేసారని పోలీసులఅదుపులో తిరుపతితో పాటు మరో 50 మంది సభ్యులకు ఎటువంటి హాని తలపెట్ట కుండా కోర్టులో హాజరు పరచాలని కోరారు.ఏపి పోలీసుల అదుపులో ఉన్న దేవ్ జీ మిగిలిన సభ్యుల విడుదలకు న్యాయవాదులు మానవహక్కులసంస్థలు సామాజిక సంస్థలు ప్రజా స్వామిక వాదులు విద్యార్థులు మేధావులు పత్రికా మిత్రులు కృషిచెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఇటువంటి మారణగోమాలను ఆపడానికి ముందుకు సాగాలని ఈ అణిచివేతకు వ్యతిరేకంగాజరుగుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు.కాగా హిడ్మా ఎన్ కౌంటర్‌పై న్యాయవిచారణ చెయ్యాలని హక్కులసంఘాల నేతలు ఇప్పటికే కోరుతుండగా దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నాడని ఆయన్ని వెంటనే కోర్టులో హాజరు పరచాలని మద్దతుదారులు ప్రజాసంఘాల నేతలుహైకోర్టును ఆశ్రయించిన వేళ ఆంధ్రప్రదేశ్ డిజిపి దేవ్ జీ పోలీసుల అదుపులో లేదని కోర్టువిన్నవించినట్లు పత్రికలలో చూసాం.కాగా మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరట విడుదలైన లేఖతో సర్వత్రా కొంత ఆందోళన నెలకొంది.

**వారం - వర్జ్యం**

28-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా.12.11
శతభిషం రా.2.46, అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.9.03-10.37
దు.ఉ.8.34-9.19,
2) మ.12.19-1.04
రాహుకాలం - ఉ.10.30-12.00

**వార్తాఫలం**

**మేషం:** విజ్ఞాన సంబంధిత అంశాల పట్ల ఆకర్షితులవుతారు. రహస్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు.

**వృషభం:** దాన, ధర్మాలు చేస్తారు. మమ్మల్ని సహాయం అర్థించిన వారికి చేతనైన సహాయాన్ని అందిస్తారు.

**మిథునం:** చేతి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. రాజకీయం పరిచయాలు ఉపకరిస్తాయి. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కర్కాటకం:** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకుంటారు.

**సింహం:** ఇతరత్రా విషయాల ప్రభావం వృత్తి, వ్యాపారాలపైన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. ప్రయాణాలు సౌలభ్యం.

**కన్య :** వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే అవకాశాలు అందివస్తాయి. సద్వినియోగ పరచుకోండి. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**తుల :** స్పెక్యులేషన్ ఎంత మాత్రమూ లాభించదు. ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి మీరు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** సహోదర వర్గం వలన చికాకులు ఏర్పడుతాయి. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** స్వార్థబుద్ధితో మీతో స్నేహం నటిస్తున్న వారిని గుర్తించి వారిని దూరంగా ఉంచుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా ఉంటాయి.

**కుంభం:** భూములకు సంబంధించి వివాదాలు తొలగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. వస్త్రాలాభం వుంటుంది.

**మీనం:** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. నూతన ప్రయత్నాలు సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడి మార్కెటింగ్ జిఎం అరెస్టు

>> విషయం విదితమే. ఇంకా మరోకోణంలో రెండువారాల క్రిందట టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పూర్వ పిఎ చిన్నఅప్పన్నను అరెస్ట్‌చేసిన సిట్ కీలక సమాచారం సేకరించడం, ఆ తరువాత సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని విచారణ చేయడం జరిగిపోయింది. ఇప్పుడు టిటిడి వర్గాల నుండి మార్కెటింగ్ జిఎంను అరెస్ట్‌చేసిన సిట్ మరీ ఈనెలాఖరుకు ఇంకెవరినీ అరెస్ట్ చేయనుందనేది టిటిడిలో సంచలనంగా మారింది. కల్తీనెయ్యి బాగోతంలో పోటు విభాగంపై కూడా ఆరోపణలు వెల్లువెత్తిన దరిమిలా అప్పటి పోటు అధికారులకు అరెస్ట్‌ల భయం పట్టుకుంది. టిటిడిలో ఒక్క నెయ్యిసరఫరాకు సంబంధించి మాత్రమేగాక ముడిపదార్థాలు, ఆహారపదార్థాలు,పప్పులు, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు వంటి సరుకులు కొనుగోలుకు మార్కెటింగ్ విభాగం నుండి టెండర్ ప్రతిపాదనలు తయారుచేసి టిటిడి ఇఒకు, జెఇఒకు ఫైల్ పంపుతారు. దీన్ని పరిశీలించిన టిటిడి ఉన్నతాధికారులు అనంతరం టిటిడి బోర్డు ఆమోదం పొందుతారు. ఈ కొనుగోళ్లు నాణ్యతగా ఉండేలా, సరసమైన ధరలకు కొనుగోలుచేసేందుకు మార్కెటింగ్ విభాగం అధికారులతోబాటు బోర్డు సభ్యులను కొనుగోళ్ల కమిటీలో నియమించి అంతా సజావుగా జరిగేలా చూస్తారు.మార్కెటింగ్ విభాగంలో కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతోబాటు నాణ్యతలేని నెయ్యి సరఫరాకు ఈయన సహకరించారనేది ఆరోపణలు. అయితే 2019-2024 సంవత్సరం మధ్యకాలంలో ఐదేళ్లలో అప్పటివైసిపి ప్రభుత్వం హయాంలోని వైసిపి బోర్డులో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, కొందరు బోర్డు సభ్యులు కీలకంగా అధికారం చలాయించారనేది టిటిడి ఉద్యోగుల్లో వినిపించిన వ్యాఖ్యలు. ఇదే నేపథ్యంలో శ్రీవారి లడ్డూల తయారీకిఅవసరమైన నెయ్యి సరఫరా చేసేలా అప్పటి బోర్డులో పెద్దలు ఉత్తరాఖండ్‌లో ఉన్న బోలేబాబాడెయిరీ, తమిళనాడులోని ఎఆర్ డెయిరీ, తిరుపతి జిల్లా పునబాకలోని వైష్ణవీ డెయిరీ, ఉత్తరప్రదేశ్‌లోని మాల్‌గంగ డెయిరీలకు,ప్రుడెన్షియల్ ఆగ్రోఫుడ్స్‌డెయిరీల నుండి 1.61కోట్ల కిలోల నెయ్యి కొనుగోలుచేసినందుకు 250 కోట్ల రూపాయలు వరకు టిటిడి నగదు చెల్లించింది. ఇందులో 68లక్షల కిలోల నెయ్యి కల్తీజరిగినట్లు అధికారులు గుర్తించారు. తిరుమల ఆలయంలో పోటులో లడ్డూల తయారీకి రోజుకు 12వేల కిలోల నెయ్యి వినియోగం జరుగుతుంది. కల్తీనెయ్యి సరఫరా జరిగినా పరీక్షల ద్వారా తెలుసుకుని వెనక్కుపంపాల్సిన టిటిడి మార్కెటింగ్ విభాగం ఎందుకు మౌనం వహించిందనేది ఇప్పటికీ అర్థంకాని సమస్య. అంతేగాక మార్కెటింగ్ విభాగం, పరిశోధనశాల అధికారులపై ఒత్తిడి చేసిన అప్పటి బోర్డులో పెద్దలు, ఉన్నతాధికారులు ఎవరనేది కూడా ఇప్పుడు మార్కెటింగ్ జిఎం సుబ్రమణ్యంను సిట్ విచారణ చేసి కీలక సమాచారం రాబట్టనుంది. ఈ కేసు దర్యాప్తు దాదాపు చివరిదశకు చేరుకోవడంతో సిట్ అధికారుల బృందం దూకుడు మరింత పెంచింది.

**నెలాఖరులోపు నెక్ట్స్ అరెస్ట్‌లు ఎవరో?**

తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా జరిగిన సంచలన వ్యవహారంలో ఇప్పటికే 10మందిని పాత్రధారులను అరెస్ట్‌చేసిన సిబిఐ సిట్ అధికారుల బృందం గురువారం మార్కెటింగ్ జిఎంను అరెస్ట్ చేయడంతో నెలాఖరులోపు సూత్రధారులను అరెస్ట్‌చేయనుందనేది టిటిడిలో పెద్ద చర్చ మొదలైంది. టిటిడిలో ఎలాంటి నిధులు మంజూరుచేయాలన్నా, టెండర్లు పిలవాలన్నా, ఆ టెండర్లు ఏ సంస్థకు అప్పగించాలనే విషయాలపై అధికారులు ప్రతిపాదనలు తయారుచేసేలా టిటిడి ఉన్నతాధికారులు,బోర్డులో ఛైర్మన్, కొందరు సభ్యులు కీలకం. అలాంటిది 2019-24 మధ్య కాలంలో నెయ్యి సరఫరాకు టెండర్లు ఆమోదించిన కీలక సభ్యులు, అధికారులు ఇప్పుడు తెరపైకి రానున్నారు. సిట్ చిన్నఅప్పన్నను కూడా కస్టడీకి తీసుకుని అవసరమైన సమాచారం రాబట్టిందనేది తెలిసింది. ఇప్పటికే ఈకల్తీనెయ్యి సరఫరా, వినియోగించి లడ్డూల తయారీలో సిట్ అధికారులు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని విచారణ చేసినా పరస్పరం అటు బోర్డుపై ఇటు అధికారులపై వాదనలు వినిపించారనేది సిట్ రాబట్టిన కీలక విషయాలు. మరీ ఈ నేపథ్యంలో మలివిడతగా ఆ ఇద్దరు కీలక వ్యక్తులను మూడురోజుల్లో మళ్లీ విచారణ చేస్తే ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనేది కూడా టిటిడి వర్గాలను కలవర పెడుతోంది.



గురువారం న్యూఢిల్లీలో అంధుల టి-20 ఛాంపియన్స్‌తో ప్రధాని మోడీ

# అమరావతిలో మరో క్వాంటం కంప్యూటర్ భవనం

## మొదటి భవనానికి డిసెంబరులో శంఖుస్థాపన

## కంపెనీల నుంచి భారీగా ప్రతిపాదనలు

### అత్యున్నత ప్రమాణాలతో నిర్మించేందుకు అధికారుల యోచన

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో మరో క్వాంటం భవనాన్ని నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది,. క్వాంట ం వ్యాలీలో అమరావతి క్వాంటం కంప్యుటేషన్ సెంటర్(ఏక్యూసీసీ) భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే టెండరు పిలవగా...డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అదనంగా మరో భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది..ప్రస్తుతం నిర్మించనున్న ఎకూ ్యసీసీ భవనంలో మూడు క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుకు అవకాశం ఉంది. ఐబీఎం సంస్థ 133 క్యూబిట్‌ల సామర్థ్యం ఉన్న క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇందులో ఏర్పాటు చేయనుంది.మైక్రోసాఫ్ట్‌తో పాటు మరో ప్రముఖ సంస్థ స్థానికంగా పెట్టుబడి పెట్టే భాగస్వామ్య సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఆ రెండు సంస్థలూ ఏక్యూసీసీలో క్వాంటమ్ కంప్యూటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రాథమికంగా అనుమతించింది. అంటే నిర్మించనున్న భవనం ఆ మూడు కంప్యూటర్లకు సరిపోతోంది. వాటితో పాటు మరికొన్ని కంపెనీలు క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుకు చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ దృష్ట్యా మరో భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు.అమరావతి క్వాంటమ్ వ్యాలీలో నిర్మించే భవనాలు క్లాస్-4 డేటా సెంటర్ కేటగిరీగా అధికారులు చెబుతున్నారు. ఇందులో ఏర్పాటు చేసే క్వాంటమ్ కాంప్యూటర్ 99,995 శాతం అప్‌టైమ్ లక్ష్యంతో పనిచేస్తుంది.ఐటీ కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా నిర్వహణ,మరమ్మత్తులు నిర్వహించే వీలుంటుంది.అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు ఉంటాయి.ఒక వేళ సరఫరాలో అంతరాయం తలెత్తితే అందులోని కూలింగ్ సిస్టంలు పనిచేసేందుకు వీలుగా అతి పెద్ద యూపీఎస్ బ్యాకప్ జనరేటర్లు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉంటాయి.ఈ భవనంలో ప్రెజర్,ఉష్ణోగ్రతలనుర నిర్దిష్ట విధానంలో నిర్వహించాలి. కంప్యూటర్లు ఏర్పాటు చేసిన భవనంలో కనీసం పాదాలతో గట్టిగా చప్పుడు కూడా చేయకూడదు.ఈ తరహా డేటా సెంటర్ నిర్వహించాలంటే చదరపు అడుగుకు సుమారు రూ.25వేలు ఖర్చు అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అమెరికా వంటి దేశాల్లో రూ.80 వేలు ఖర్చవుతుంది. ఈ ప్రమాణాలతో భవనాన్ని నిర్మించాలంటే కనీసం 6 నెలలు పడుతుంది. ఏవైనా సంస్థలు క్వాంటం కంప్యూటర్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తే ప్రస్తుతం స్పేస్ ఇచ్చే అవకాశం లేదు. అందువల్ల ముందస్తుగా మరో భవన నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు అవసరమైన స్పేస్ మాత్రమే ప్రభుత్వం కల్పిస్తుంది. కంప్యూటర్ తయారీ కోసం నిధులు కంపెనీకి సొంతంగా సమకూర్చుకోవాలి. వాటికి వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలి.క్వాంటమ్ వ్యాలీలో రూ.99.62 కోట్లతో ఏక్యూసీసీ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు పిలిచింది. 45000 చదరపు అడుగులో కఠినమైన పర్యావరణ,వైబ్రేషన్ ఐసోలేషన్,ఎలక్ట్రో మాగ్నెటిక్ ప్రమాణాలకు అనుగుణంగా దీన్ని నిర్మిస్తున్నారు. దీనికి డిసెంబరు మొదటి వారంలో శంఖుస్థాపన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

## 50 మంది నైజీరియన్లు అరెస్ట్, సెక్స్ వర్కర్లు సైతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్27:** తెలంగాణ పోలీసులు దేశ రాజధాని ఢిల్లీలో బిగ్ ఆపరేషన్ నిర్వహించారు. తెలంగాణ పోలీసుల ఈగల్ టీమ్, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్ లో అంతర్జాతీయ డ్రగ్స్ సరఫరా, హవాలా రాకెట్‌ను ఛేదించారు. నెలల తరబడి సాగిన ఈ ఆపరేషన్‌లో సేకరించిన ఆధారంతో తాజాగా 50మంది నైజీరియన్ పౌరులను అరెస్ట్ చేశారు. కిలోల కొద్దీ అధిక విలువ చేసే మెతాంపెటమైన్, కొకైన్ వంటి సింథటిక్ డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ టీమ్ ఢిల్లీలోని 20 కీలక లొకేషన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్ కోసం తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రత్యేకంగా రెండు రైలు బోగీల్లో 100 మందికి పైగా సిబ్బందిని ఢిల్లీకి తరలించినట్లు తెలుస్తోంది. వారంతా వారాల తరబడి ఢిల్లీలోనే మకాం వేసి ఇంటెలిజెన్స్ అభివృద్ధి, నిఘా, దాడుల అమలులో కీలక పాత్ర పోషించారు. నోయిడా, విజయవాడ, గ్వాలియర్ పోలీసులు సైతం ఈ ఆపరేషన్లో భాగమయ్యారు.డ్రగ్ కార్టెల్ నెట్వర్క్ ఢిల్లీ నుంచి హైదరాబాద్, బెంగళూరు, గోవా, కేరళ వరకు విస్తరించి ఉన్నట్లు విచారణలో బయట పడింది. కొరియర్ విధానం, డె డ్రాప్ పద్ధతుల్లో డ్రగ్స్ సరఫరా చేసిన ఈ గ్యాంగ్ దాదాపు 2,000 మంది కస్టమర్లను గుర్తించిందని అధికారులు వెల్లడించారు. ఆహార డెలివరీ యాప్ల తరహాలో దాచిపెట్టిన కమ్యూనికేషన్ విధానాలతో ట్రాన్సాక్షన్లు జరిగేవని అధికారుల సమాచారం. డ్రగ్స్ సరఫరా వ్యవస్థను మరింత విస్తరించడానికి సెక్స్ వర్నర్లను కూడా ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు.ఈ నేపథ్యంలో డ్రగ్స్ పాటు పలువురు సేల్స్‌గర్ల్స్, సెక్స్ వర్కర్లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన డబ్బును స్థానిక హవాలా ఆపరేటర్ల ద్వారా దాచిపెట్టేందుకు ఈ సిండికేట్ వినూత్న పద్ధతులు అనుసరించినట్లు పోలీసులు కనుగొన్నారు.

# సిగాచీ పేలుళ్ల ఘటనలో దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు27:** సిగాచీ పేలుళ్ల ఘటనలో పోలీసుల దర్యాప్తు తీరుపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సిగాచీ పేలుళ్లపై బాబురావు అనే వ్యక్తి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సాధారణ ఘటన కాదని, 54 మంది కార్మికులు చనిపోయారన్నారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడమేంటని, ఇంత పెద్ద ప్రమాదంలో బాధ్యత ఎవరిదో ఇప్పటికీ నిర్ధారణ కాలేదా? అంటూ ఏఏజీ రజినీకాంత్ రెడ్డిని కోర్టు ప్రశ్నించింది. దర్యాప్తులో 237 మంది సాక్షులను విచారించినా ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటి వరకు ఘటనకు బాధ్యులెవరని తేల్చలేదా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఘటన జరిగితే డిఎస్పిని ఎందుకు దర్యాప్తు అధికారిగా నియమించారని ఏఏజిని సిజె నిలదీశారు. దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ఏర్పాటు చేసి ఉండొచ్చు కదా అని సిజె ప్రశ్నించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరపు న్యాయవారి వసుధా వాదనలు వినిపించారు. పేలుడు సంభవించి ఐదు నెలలు దాటినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని న్యాయవాది కోర్టుకు తెలిపారు. నిపుణల కమిటీ పరిశ్రమల నిర్వహణలో లోపాలున్నాయని తేల్చిందని, నిబం ధనలకు విరుద్ధంగా 17 టన్నుల సోడియం క్లోరైడ్ నిల్వ చేశారని కమిటీ గుర్తించినట్లు న్యాయవాది కోర్టుకు వివరించారు. పేలుడు తీవ్రతకు ఎనిమిది మంది శరీరాలు ఆనవాళ్లు లేకుండా కాలిపోయాయని న్యాయవాది వసుధా కోర్టు దృష్టికి తీసు కెళ్లారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఏఏజీ రజినీకాంత్ కోర్టుకు తెలిపారు.

**"భారత చైతన్య యువజన పార్టీ" ఒక క్రొత్త రాజకీ పార్టీగా ఆంధ్రప్రదేశ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదయ్యే ప్రక్రియలో జారీ చేయబడిన నోటీసు**

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 26-11-2025

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2001నకు లోబడి భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు శ్రీ రామచంద్ర బోడె గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానికానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. పార్టీ ప్రధాన కార్యవర్గములో శ్రీ రామచంద్ర బోడె అధ్యక్షులు గాను, శ్రీమతి పి. సుశీల బాయి సాధారణ కార్యదర్శి గాను మరియు శ్రీమతి పాల శ్రీలత కోశాధికారి గాను వ్యవహరించెదరు. సదరు పార్టీ నమోదుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము మొదటి అంతస్తు, క్రొత్త విభాగాధిపతుల భవనము, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా, ఎం.జి.రోడ్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్ వారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమి రానియెడల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు భారత చైతన్య యువజన పార్టీని ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

శ్రీ రామచంద్ర బోడె
అధ్యక్షులు - భారత చైతన్య యువజన పార్టీ

28-11Pg3exHMNWJQEV_28-11Pg3exHMNWJQEV.qxd 11/28/2025 2:02 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 297 పేజీలు: 12 వెల: 6.50


గురువారం మంగళగిరిలో పౌర గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

# మంగళగిరిలో మోడల్ గ్రంథాలయం

## రూ. 1.72 కోట్లతో ఆధునీకరణ, ప్రారంభించిన మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. మంగళగిరి పట్టణం శివాలయం వద్ద రూ.1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. లైబ్రరీ ఆధునీకరణకు సిఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ.90 లక్షలు, ఏపి టెక్నాలజీ సర్వీసెస్ రూ.42 లక్షలు, నోవో ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 లక్షలు అందించారు. లైబ్రరీ గ్రౌండ్ >>2


# దేవతల రాజధానిగా అమరావతి

**తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానం ప్రారంభిస్తే, నేను ప్రాణదానం చేపట్టా..**

**వెంకటేశునికి అప్రతిష్ఠ తెచ్చే పనులు చేయం, చేయనివ్వను**

**వెంకటపాలెంలో బాలాజీ ఆలయ రెండో ప్రాకారం అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన సిఎం చంద్రబాబు**

**మొదటి దశలో రూ. 140, రెండోదశలో రూ. 120 కోట్ల పనులు**


గురువారం వెంకటపాలెం వెంకటేశ్వరాలయ విస్తరణ పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి అపవిత్రత కలిగించే పని తాను చేయను, ఎవరినీ చేయనివ్వనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేవతల రాజధాని ఎలా ఉంటుందో అదే నమూనాతో ఎపి రాజధాని అమరావతి ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, పవిత్ర కార్యక్రమానికి రైతులు సహకరించారని అభినందించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాళెం వేంకటేశ్వరస్వామివారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ సిఎం చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాలకు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హోమం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు.

మొదటగా సిఎం నారా చంద్రబాబునాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంఅర్చకుల వేద మంత్రాలు, మంళవాయిధ్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ముఖ్యమంత్రి పునాదిరాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ద్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి అనంతరం ముఖ్యమంత్రి అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తర్వాత సిఎం ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్క >>2

**జీర్ణోద్ధరణ స్థితిలోని ఆలయాలకు పూర్వవైభవం: సిఎం చంద్రబాబు** 7లో

## ఎంపి మిథున్‌రెడ్డికి ఎసిబి కోర్టులో ఊరట

### పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యేందుకు అనుమతి



**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో నిందితునిగా ఉన్న వైఎస్సార్సీ ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టులో కాస్త ఊరట లభించింది. పార్ల మెంటు సమావేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 1 నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు అను మతి ఇవ్వాలంటూ మిథున్ రెడ్డి ఎసిబి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై గురువారం ఎసిబి కోర్టు విచారణ జరిపింది. ఇరువైపుల వాదనలువిన్న కోర్టు.. ఎంపి మిథున్ రెడ్డి పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై కూడా ఎసిబి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డికి జైలులో సౌకర్యాలు కల్పించాలని కోర్టు ఆదేశించింది.

# 'రాజధాని' నోటిఫికేషన్ ఇవ్వండి


గురువారం అమరావతి రైతులతో త్రిసభ్య కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**కేంద్రాన్ని ఇప్పటికే కోరినట్లు వెల్లడించిన సిఎం చంద్రబాబు**

**కేపిటల్ గెయిన్స్ పొడిగింపులపై కేంద్రంతో చర్చిస్తాం**

**రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత**

**అమరావతి రైతులతో సమావేశంలో ముఖ్యమంత్రి**

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిని రాజధానిగా గుర్తించాలని ఇప్పటికే కేంద్రాన్నికోరామని.. ఈ అంశంపై కేంద్రంతో మరో సారి చరిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ గడువును మరికొంత కాలం పాటు పొడిగించే అంశంపైనా కేంద్రంతో మాట్లాడతామని చెప్పారు. గురువారం రాజధాని రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఐదో బ్లాకులో సమావేశమయ్యారు. రైతుల తమకున్న సమస్యలను వివరించారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'జరీబు, గ్రామకంతాలు, లంక భూములు, రిటర్నబుల్ ప్లాట్లల్లో మౌలిక సదుపాయాల కల్పనపై రైతుల అభిప్రాయాలు నా దృష్టికి వచ్చాయి. లంక భూములను పూలింగ్ తీసుకోవడానికి అనుమతి ఇచ్చాను. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ముందుగా త్రిసభ్య కమిటీతో చర్చించండి. అవసరమైతే నేనూ మీతో మాట్లాడతాను. ఇకపై రెగ్యులర్‌గా అమరావతి రైతుల సమస్యలపై సమీక్షిస్తాను" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**రైతులకు అన్ని చెప్పాలి... మనస్సు విప్పి మాట్లాడుతున్నా**

"రైతులతో మనస్సు విప్పి మాట్లాడాలి... కాబట్టి అన్ని చెబుతున్నా. అమరావతే రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఉండాలి. రాజధాని అభివృద్ధి చెందాలి.. ఇక్కడ జరిగిన అభివృద్ధి ఫలాలను రాజధాని రైతులే ముందు అందుకోవాలి. అమరావతి ప్రాంతానికి.. రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత. నా హయాంలో ఎప్పుడూ భూ సేకరణలో ఇబ్బందులు రాలేదు. భూముల ధరలు పెరగబోతున్నాయి.. రిటర్నబుల్ ప్లాట్లను రైతులు అమ్ముకోవద్దు. తిరుమల తరహాలో అమరావతి ఆలయాన్ని అభివృద్ధిచేస్తాం. బిట్స్ పిలానీ, క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతున్నాయి. అద్భుతమైన అభివృద్ధి జరగబోతోంది. తిరుపతి సమీపంలో 5వేల ఎకరాలు ప్రభుత్వానికి లభించింది. అక్కడ ఎరో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలో ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. రెండో విడతలోనూ ల్యాండ్ పూలింగులో భూములు తీసుకుని అభివృద్ధి చేద్దామని చూస్తున్నాం. రైతులు చెప్పే ఏ సమస్యనైనా వీలైనంతవరకు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే అందరూ కలిసి కట్టుగా ఉండాలి. ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం" అని సీఎం చెప్పారు.

సిఎంతో సమావేశం సందర్భంగా రైతులు మాటాడుతూ "రాజధానికోసం జెఏసిలు ఏర్పాటు చేసుకుని ఉద్యమించాం. ఇక అమరావతి డెవలెప్మెంట్ అసోసియేషన్ ఏర్పాటుచేసుకుంటాం. రెండో విడత భూ సమీకరణకు పూర్తిగా సహక రిస్తాం. సిఎం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే మాకూ మేలుజరుగుతుంది. ల్యాండ్ పూలింగ్ ఇవ్వనివారిని పిలిపించి మాట్లాడితే సమస్య త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఎఫ్ఎస్ఐ పెంపు వల్ల కలిగే లాభనష్టాలను వివరించే బాధ్యత సిఆర్‌డిఎ తీసుకోవాలి. రైతులకు కొన్ని అంశాల్లో సరైన అవగాహన లేదు. ఏదైనా ఇబ్బంది అయితే నష్టం రైతులకేకలుగుతుంది" అనిసిఎంతో చెప్పారు.

## సంజయ్ సస్పెన్షన్ 6 నెలలు పొడిగింపు



**విజయవాడ, నవంబరు 27, ప్రభాత వార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్‌పై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్‌పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఎసిబి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈకేసులో అరెస్టయిన సంజయ్..ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

## 3 కొత్త జిల్లాల నోటిఫికేషన్లు జారీ

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు జిల్లాలతోపాటు ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు మంగళవారం ఆమోదం తెలిపారు. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరంజిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒకమండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి >>2



# నైరుతి బంగాళాఖాతంలో 'ద్విత్వాహ్' తుఫాన్

**చిత్తూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం**

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడింది. పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 640 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకు దక్షిణ ఆగ్నేయంగా 730 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమైంది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న తీవ్ర వాయుగుండం మరికొన్ని గంటల్లో తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి 'ద్విత్వాహ్' తుఫానుగా వాతావరణ శాఖాధికారులు నామకరణం చేసారు. 48 గంటల్లో నైరుతి బంగాళా >>2

# టిటిడి మార్కెటింగ్ జిఎం అరెస్టు

**దర్యాప్తు చివరి దశలో సిట్ మరింత దూకుడు**

**సుబ్రహ్మణ్యం అరెస్టుతో కదులుతున్న కల్తీ నెయ్యి డొంక**

**నాలుగు రోజుల్లో మరికొందరు అరెస్టయ్యే అవకాశం**

**అరెస్టు భయంలో అప్పటి పోటు అధికారులు**


గురువారం టిటిడి మార్కెటింగ్ జిఎం సుబ్రమణ్యంకు రుయాలో వైద్యపరీక్షలు (ఇన్‌సెట్ సుబ్రమణ్యం)

**తిరుమల, నవంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్నలడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగించారన్న పాపంలో కీలకంగా బాధ్యుడైన టిటిడి మార్కెటింగ్ విభాగం (కొనుగోళ్ల)జిఎం కె. సుబ్రమణ్యంను గురువారం సాయంత్రం సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతిలోని ఎన్జీఒకాలనీలో నివాసముంటున్న ఆయన్ను టిటిడి భవనంనుండి అరెస్ట్‌చేసి రుయాకు తరలించారు. రుయా ఆస్పత్రిలో ఆయనకు వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం ఆయన అరెస్ట్‌ను టిటిడి అధికారులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈరాత్రికి నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరుపరిచారు. కల్తీనెయ్యి బాగోతంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జనవరి నుండి దర్యాప్తు చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు తాజాగా మార్కెటింగ్ జిఎంఅరెస్ట్‌తో మొత్తం పదిమందికి చేరింది.అయితే అధికారవర్గాల వైపునుండి మార్కెటింగ్ జిఎం అరెస్ట్ తొలిగా నమోదవడం విశేషం. ఈ కేసులో ఇప్పటివరకు పలుకోణాల్లో విచారణ చేసిన సిట్ బృందం నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వ్యాపారులను మాత్రమే అరెస్ట్ చేసిన >>2

## పౌరసత్వానికి 'ఆధార్' రుజువు కాదు: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ సర్వే నిర్వహిస్తోంది. ఇటీవల బీహార్‌లో చేపట్టి విజయవంతంగా ఎన్నికలుముగిశాయి. త్వరలో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్‌లో జరిగే రాష్ట్రాలపై ఎన్నికల సంఘం దృష్టిపెట్టింది. ప్రస్తుతం ప్రత్యేక ఓటర్ సర్వే నడుస్తోంది. ఇంకోవైపు ఎస్ఐఆర్ నిలిపివేయాలంటూ మూడు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధార్‌కార్డుతో చొరబాటుదారులను ఓటర్లుగా గుర్తించడమేంటి? అని ప్రశ్నించింది. ఆధార్‌కార్డుఅనేది పౌర సత్వానికి రుజువుకాదని వ్యాఖ్యానించింది. ఆధారు కార్డు అనేది కేవలంసంక్షేమ ప్రయోజ నాలు పొందడానికేనని తెలిపింది.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే అజెండా

**టిడిపిపి సమావేశంలో ఎంపీలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**పార్లమెంట్‌లో రాష్ట్ర అంశాలు ప్రస్తావించండి**

**ప్రాజెక్టులకు అనుమతులు, రైతు సమస్యలకు పరిష్కారం ముఖ్యం**

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యధిక యువ పార్లమెంటేరియన్లు కలిగిన పార్టీ టిడిపి అని, ఈ యువ శక్తి పార్లమెంట్ వేదికగా రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాల్సిన అవసరం ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం నారా చంద్రబాబునాయుడు టిడిపి ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు సేవ చేయడమే టిడిపి ఐడియాలజీగా పేర్కొన్న సిఎం... రాష్ట్రాభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఎంపీలు అంతా సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సి వ్యూహంపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. మొంథా తుఫాన్ నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని చెప్పారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాష్ట్ర వాటా, గోదావరి ట్రెబ్యునల్, సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలని ఎంపీలకు సూచించారు. వంశధార-గోదావరినల్లమల సాగర్ అనుసంధానం, వెలిగొండ, ఉత్తరాంధ్ర జల ప్రాజెక్టులు ఇవన్నీ రాష్ట్ర భవిష్యత్‌ని నిర్ణయిస్తాయని... నీటి భద్రతే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు. పోలవరం ప్రాజెక్టును 2027 జూన్‌లో జాతికి అంకితం చేసేందుకు కేంద్ర సహకారాన్ని కోరాలన్నారు. పత్తి, మొక్కజొన్న, అరటి ధరల పతనం, సీసీఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని ఎంపీలకు సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు పంటల మార్పిడికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు ఆకట్టుకునేలా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

సమావేశంలో సిఎం మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీ, గ్రీన్‌హైడ్రోజన్, డేటా సెంటర్లకు అవసరమైన శక్తి వసతులపై కేంద్ర సహాయం సాధించాలి. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కులు, 4బి-5బి కనెక్టివిటీ, క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలి. విశాఖ-విజయవాడ మెట్రో రైలు, విశాఖ-తిరుపతి-అమరావతి ఎకనామిక్ రీజియన్స్, భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖ రైల్వే జోన్,వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌వంటి అంశాలపై కేంద్రంతో చర్చలు జరపాలి. పిపిపి మోడల్‌లో తీసుకొస్తున్న మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆస్తులేనని, 70 శాతం సేవలు ఉచితమని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. ప్రతిపాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, విద్యార్థుల్లో ఆవిష్కరణలనుప్రోత్సహించే కార్యక్రమాలపై ఎంపీల సహకారం అవసరం అన్నారు.

## మెడికల్ కాలేజీల్లో ఇడి సోదాలు

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీల్లో అవినీతి, అక్రమాలు భారీ ఎత్తున చోటు చేసుకుంటున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీలపై ఈడీ అధికారులు గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) పీజీ సీట్ల కేటాయింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ సభ్యులతోపాటు మెడికల్ కాలేజీల ప్రతినిధులను సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అనంతరం తాజాగా ఈడీ అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి ఈ దాడులు నిర్వహించారు,దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో సోదాలను ఈడీ అధికారులు చేపట్టారు.

28 -11 pg4_28 -11 pg4.qxd 11/28/2025 1:22 AM Page 1



వార్త

దుఃఖం అనేది శిక్ష కాదు. సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే.


న-గోథె

# తరగతి గదికి దూరమవుతున్న ఉపాధ్యాయుడు!

**సాంకేతికతపై అతిగా ఆధారపడుతున్నారు. డిజిటల్ టూల్స్,యాప్‌లు, స్మార్ట్ బోర్డులు, స్మార్ట్‌క్లాస్ రూములు దర్శనమిస్తున్నాయి. మానవ స్పర్శ లోపించి యాంత్రికత కేంద్రీకృతమైంది. బోధనలో స్వేచ్ఛ కల్పించనంత కాలం ఉపాధ్యాయుడి బోధనాకౌశల్యం పెరిగే అవకాశం లేదు. అతడు అనేక ప్రయోగాలు చేస్తూ వాటిలో ఉత్తమమైన దానిని తానే గుర్తించి ఉపయోగించి విద్యార్థులకు మరింత నేర్పుతో, కౌశల్యంతో, పట్టుదలతో ప్రభావవంతంగా బోధించగలుగుతాడు కానీ ఉన్నతాధికారులు అందుకు ఒప్పుకోరు. తమ ఫార్మాట్‌లోనే తమ మూసలోనే బోధించాలనేదే వారి సూత్రం. ఈ ప్రయోగాలు ఉపాధ్యాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అతని స్వేచ్ఛను హరిస్తున్నాయి. మొత్తంగా అతడికి బోధనపై ఉన్న ఆసక్తిని తగ్గిస్తున్నాయి.**

శ్రీ శ్రీ కుమార్

ఉపాధ్యాయుడిని బోధనను విడదీసి చూడలేము. బోధన అతడి ప్రాథమిక విధి. బోధనలోనే ఉపాధ్యాయుడికి నిజమైన సంతోషం లభిస్తుంది. సమాజమే అతడి సర్వస్వం, పాఠశాల అతడి ప్రపంచం తరగతి గది అతడి తరగని నిధి. విద్యార్థులే విడదీయలేని లోకం. వారి అభివృద్ధి మాత్రమే అతడి పరమావధి. వారు ప్రయోజకులైతే అతడి సంతృప్తికి అవధులు ఉండవు. అతడి అంతరంగం నిండా విద్యార్థులు నిండి ఉంటారు. ఇలాంటి ఉపాధ్యాయుడు నేడు బోధనకు ఒక రకంగా చెప్తే వృత్తికి కూడా దూరం అవుతున్నాడు. ఇది మనం చూస్తున్న వాస్తవం, చేదు నిజం. ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టమైన విషయం. ఆ వృత్తిని ఇష్టపడి చాలామంది ఎన్నుకుంటున్నారు. కానీ కొద్ది కాలానికి వారు ఆ వృత్తిని వీడిపోతున్నారు. నిరుద్యోగులుగా కూడా ఉండటానికి జీవితంలో అనిశ్చితిని ఎదుర్కొనడానికైనా వారు సిద్ధపడుతున్నారు కానీ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడంలేదు. రాజీనామా చేసి వెళ్ళిపోతున్నారు. అంటే ఏదో అలసట, అసంతృప్తి, నిరాశ వారిని ఆవహించినట్లు స్పష్టం అవుతుంది. ఈ రకమైన పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో ఒక లోతైన అధ్యయనం చేయవలసి ఉంది. యునెస్కో తన అధికారిక పత్రిక 'ప్రాస్పెక్ట్స్' లో విద్యపై జరిగే త్రైమాసిక సమీక్షలో 'ఉపాధ్యాయులు ఎటు పోతున్నారు?' అంటూ ప్రశ్నించింది. యునెస్కో ఈ రకమైన ఉపాధ్యాయ వలస ధోరణిని రెండు దశాబ్దాల క్రితమే గమనించింది. ప్రపంచంలోని అనేక ఖండాల్లో జరిపిన సర్వేల్లో గొప్ప అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు ఈవృత్తిపై ఉన్న అసంతృప్తి, ఇందులోని శూన్యతను గూర్చిన ఫలితాలను చర్చించింది. వారు ఈ వృత్తితో రాజీపడలేక రాజీనామా చేస్తున్నారు. ఈ సర్వే ఈ వృత్తిలోని నిశ్శబ్ద సంక్షోభానికి రకరకాల కారణాలను గుర్తించింది. అందులో కొన్ని అంశాలు పాఠశాల తరగతిగది పరిస్థితులకు సంబంధించినవి అయితే మరికొన్ని పాఠశాలలో విద్యార్థి ప్రవర్తనను ప్రభావితం చేసే గృహ వాతావరణం వంటివి. భారతదేశంలో ఈ దిశగా అర్థవంతమైన అధ్యయనాలేవీ జరిగిన దాఖలాలు లేవు. ఉపాధ్యాయులు ఎంతసేపు తమ వృత్తిపరమైన జీవితాలను ఇబ్బంది పెడుతున్న అంశాల గురించి మాత్రమే చర్చించుతారు. వారి నుండి వచ్చే ముఖ్యమైన ఫిర్యాదు ఉన్న తాధికారుల ఒత్తిడికి, ఆగ్రహానికి తాము నిస్సహాయంగా పనిచేస్తున్నామని భావన. కొంతమంది ఈ విషయమై తప్పుగా అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతాధికారుల ఒత్తిడి ఆకాంక్షలు ఉన్నాయనుకుంటే పొరపాటు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో యాజమాన్యాల ఒత్తిడి వారికుండే ఫలితాలపై ఆశలు ఉపాధ్యాయుల మనసులపైపనిచేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వృత్తిపరమైన స్వయం ప్రతిపత్తిని కోరుకోవడం అత్యాశ అవుతుంది. అది అన్ని యాజమాన్యాలలో కూడా తిరస్కరించబడుతుంది. అంటే ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేదు లేదా ఇవ్వరు అనేది వాస్తవం. అది యాజమాన్యాలకు లేదా ఉన్నతాధికారులకు ఇష్టం లేని విషయం. ఇంతవరకు మనం యాజమాన్యాల కోణం నుండి చూడగా ఉపాధ్యాయుల పరిస్థితిని ఇతర కోణాల నుండి కూడా అధ్యయనం చేయాలి. వారిని తరగతి గదికే పరిమితం చేస్తే వారు విద్యార్థి బౌద్ధిక వికాసానికి బాధ్యత వహిస్తారు. కానీ వారిని బోధనేతర పనులకు వినియోగించడం సర్వసాధారణమై పోయింది. బోధన వారి వృత్తిపరమైన జీవితంలో అతి చిన్నభాగం కాగా ఇతర పనులు సింహభాగాన్ని ఆక్రమించాయి. తరచుగా పై అధికారుల నుండి వచ్చే రకరకాల ఫార్మాట్లు నింపి పంపడం వారికి నిత్యకృత్యమైపోయింది. ఉపాధ్యాయులు బోధన కంటే నివేదికలు ఫారంలో డేటాను అప్లోడ్ చేయడంలో ఎక్కువగా నిమగ్న



మవుతున్నారు. ఫొటోలు పంపడం, సాక్ష్యం ఇవ్వడం లాంటివి వారి దైనందిన జీవితంలో భాగమయ్యాయి. తరగతి గదిలో కంటే కంప్యూటర్ స్క్రీన్ ముందు గడిపే సమయం పెరిగింది. అర్థంపర్థం లేని శిక్షణలు అవి కూడా పాఠశాలలు చాలా చక్కగా జరుగుతున్న కాలంలో ఉపాధ్యాయులు ముఖ్యంగా సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో నిమగ్నమైనప్పుడు వారిని శిక్షణల పేరుతో శిక్షలకు గురిచేస్తారు. అందులో కొత్తగా నేర్చేదిఏమీ ఉండదు, నేర్చుకునేది అంతకన్నా ఉండదు. శిక్షణా కాలం చివరన ఫీడ్ బ్యాక్ పేరున ఇచ్చే ఫారాలలో చాలా గొప్పగా ఉపయోగపడే శిక్షణగా బలవంతంగా రాయించుకుని పంపిస్తారు. ఇక ప్రభుత్వాలకు గుర్తొచ్చినప్పుడల్లా సర్వేలు నిర్వహించాలి. అందుకు ఉపాధ్యాయులే తగిన వ్యక్తులు. సర్వేలు ఎలా నిర్వహించాలో శిక్షణ సర్వేలకు కూడా అంతుండదు. ఇక ప్రజాస్వామ్య పరిరక్షణ మూల స్తంభాలలో ముఖ్యమైనది ఎన్నికలు. ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయులు అత్యవసరం. ఎందుకంటే వీరికి సహనం ఎక్కువ.నోరు మూసుకొని తిండి తిప్పలు మాని ఉద్యోగ ధర్మం పేరు మీద అర్ధరాత్రి వరకు ఎన్నికల డబ్బాలు అప్పగించడానికి గంటల తరబడి క్యూలో నిలబడి కనీసం మంచినీళ్లకుకూడా నోచుకోని అభాగ్యులు. ఆ ఏర్పాట్లు ఎలా ఉంటాయో ఉపాధ్యాయులందరికీ అనుభవమే. నిత్యం విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో వీరికి ఏదో విధమైన సంబంధ బాంధవ్యాలు ఉంటాయి. ఆ ఎన్నికలను సాధ్యమైనంత వరకు పని దినాల్లోనే నిర్వహించడం రివాజు, వాటికి శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తారు. విద్యార్థులకు ఎంత నష్టమైనా ఉపాధ్యాయులకు ఎంత కష్టమైనా అధికారులకు ఏమీ పట్టదు. కొన్నిసార్లు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకునే అవకాశం కూడా లేకుండా పండుగలు, పబ్బాలు లేకుండా కూడా ఎన్నికల కమిషన్ ప్రవర్తిస్తుంది. ఇక భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు ఒక గుదిబండగా తయారైంది. ఆశయం మంచిదే, ఆచరణలోనే ప్రభుత్వ అయిష్టత,అలసత్వం అందుకు క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు మూల్యం చెల్లించుకుంటున్న పరిస్థితినెలకొన్నది. దీనికి సంబంధించిన లెక్కల సమర్పణ ఇవన్నీ బోధనా సిబ్బంది బాధ్యత కాదు, విధిగా మారడం దారుణం. ప్రతి రోజును ఏదో ఒక దినోత్సవంగా జరుపుకోవడంఎక్కువైంది. ప్రమాణాల కంటే ప్రదర్శనలు ఎక్కువైనాయి. అంటే ప్రభుత్వమే ఒక పథకం ప్రకారం ఉపాధ్యాయులను తరగతిగదికి దూరం చేస్తున్నది. ఇవన్నీ చాలవన్నట్టు పుస్తకాల పంపిణీ, యూనిఫామ్స్ పంపిణీ, రవాణా వాటిలెక్కలు లాంటి బోధనేతర పనులు బోధనా వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. ఉపాధ్యాయుడి ఆసక్తి దారి తప్పుతున్నది. ఇంకా డిజిటల్ అభ్యసనం, ఆన్లైన్ అభ్యసనం లాంటివి కూడా టీచర్ స్థానాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాయి. సాంకేతికతపై అతిగా ఆధారపడుతున్నారు. డిజిటల్ టూల్స్,యాప్‌లు, స్మార్ట్ బోర్డులు, స్మార్ట్‌క్లాస్ రూములు దర్శనమిస్తున్నాయి. మానవ స్పర్శ లోపించి యాంత్రికత కేంద్రీకృతమైంది. బోధనలో స్వేచ్ఛ కల్పించనంత కాలం ఉపాధ్యాయుడి భోదనాకౌశల్యం పెరిగే అవకాశం లేదు. అతడు అనేక ప్రయోగాలు చేస్తూ వాటిలో ఉత్తమమైన దానిని తానే గుర్తించి ఉపయోగించి విద్యార్థులకు మరింత నేర్పుతో, కౌశల్యంతో, పట్టుదలతో ప్రభావవంతంగా బోధించగలుగుతాడు కానీ ఉన్నతాధికారులు అందుకు ఒప్పుకోరు. తమ ఫార్మాట్‌లోనే తమ మూసలోనే బోధించాలనేదే వారి సూత్రం. ఈ ప్రయోగాలు ఉపాధ్యాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అతని స్వేచ్ఛను హరిస్తున్నాయి. మొత్తంగా అతడికి బోధనపై ఉన్న ఆసక్తిని తగ్గిస్తున్నాయి. ఇంకా ఇతర పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బోధనను పర్యవేక్షి ంచడానికి కూడా ఉపాధ్యా యులను వినియోగించుకుంటున్నారు. వారిని టీములుగా తయారు చేసి ఇతర పాఠశాలలకు పంపుతున్నారు.మంచిది కానీ వారిని తమ తరగతి గదికి దూరం చేస్తున్నారు. మరో పక్క కంప్యూటర్ స్కిల్స్ ఉండి అర్హతలు సంపాదించిన ఉపా ధ్యాయులు ఈ రోటీన్ బోధనను విడిచిపెట్టి ఇతర వృత్తుల ను ఆశ్రయిస్తున్నారు. మంచి వేతనాలతో సాఫ్ట్‌వేర్. ఉద్యో గాలు వారిని ఆకర్షిస్తున్నాయి. కొంతమంది గ్రూప్ సర్వీసు ల్లోకి వెళ్లిపోతున్నారు.పర్యవసానంగా తరగతి గదిలోబోధన కుంటుపడుతున్నది.పాఠశాల నిలబడాలి. విద్య కొనసాగాలి. అభ్యసనం నిరంతరంగా సాగాలి. నేర్చుకోవడానికి, బోధించడానికి వయస్సుతో నిమిత్తం లేదని తరగతిగదిని బ్రతికించా

# చుక్కల్లో ధరలు

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం' మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నా యేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నది.నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నంకానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ఇటు కేంద్రంలోకానీ, రాష్ట్రాల్లో కానీ పాలకులు ఈ ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ప్రధానంగా నల్లబజారు వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరిగినప్పుడు వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. నిబంధనలు విధించారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ రాజకీయ జోక్యం మితిమీరిపోతున్నది. తమ సిఫారసులకు, రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరిగిమాన్యాలను పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైనా నేడు పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పాలి. బిల్లు, బెల్లు అనే తీరులో వ్యవహరించేవారే ఎక్కువైపోయారు. మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో ఇంకొందరు రాజకీయ నాయకులు మమేకం అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులకుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారం చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతుంది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పక తప్పదు. కొందరు బడా వ్యాపారులు మరికొందరు రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల ఖర్చుకు చందాలు ఇవ్వని తప్పని పరిస్థితి. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించడక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేమనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం పప్పుదినుసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరో రెండు,మూడు నెలల వరకు కొత్త పంటలు వచ్చే అవకాశంలేదు. ఖరీఫ్‌లో పప్పుదినుసులతోపాటు వాణిజ్యపంటలు కూడా అధిక వర్షాలతో బాగా దెబ్బతిన్నాయి. యాసంగి పంట దిగుబడులు వస్తే తప్ప పప్పుదినుసులు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. అందుకే మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు కూడా అభిప్రాయపడుతున్నారు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనెలవంటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. నియంత్రణ, పర్యవేక్షణ కమిటీలు సమీక్షలతో కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగు రకరకాల కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. దీనికితోడు విడవని వర్షాలు కూడా భారీ నష్టాన్ని చేకూర్చాయి. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారస్తులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపు లేకపోవడం దురదృష్టకరం. ఇక కూరగాయల సాగు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగరాలకు, పట్టణాలకు, చివరకు మండల కేంద్రాలకు దగ్గరల్లో కూరగాయలు సాగవుతున్న భూములు ప్రస్తుతం ఇండ్ల ప్లాట్లుగా మారిపోయాయి.ఒక్క తెలంగాణ రాష్ట్రంలో చూసుకున్నా లక్షలాది ఎకరాలు మరో యాభైయేళ్లకు సరిపోయే విధంగా ఇళ్ల ప్లాట్లు చేసే శారు. దీనికితోడు ప్రభుత్వం నుండి కూరగాయల సాగుకు అందించే ప్రోత్సాహకాలు కనుమరగైపోయాయి. మార్కెట్ మాయాజాలంలో కూరగాయల సాగు రైతులు బలైపోతున్నారు. దీంతో ఆ సాగుకు మంగళంపాడారనే చెప్పొచ్చు. ఫలితంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బీదాబిక్కే కాదు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టుకోవాలో తోచని నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు. నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదేసమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

భయం వలన పొందే ఆధిపత్యం కన్నా, అభిమానంతో పొందే బానిసత్వం మిన్న.



మహాత్మా గాంధీ

అనేక విత్తనాలను విత్తడం ద్వారా నేల ఏ విధంగా సారవంతమవుతుందో అలాగే రకరకాల విషయాలను పరిశీలించడం ద్వారా మనసు వికసిస్తుంది.



జెఫర్‌సన్

# అభివృద్ధికి ఓటరు దిక్సూచిగా ఉండాలి!

డా.పోలం సైదులు

తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు నవంబర్ 25,2025న గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి 12,728 గ్రామాలలో నూతన సర్పంచులను ఎన్నుకునేందుకు డిసెంబర్ 11,14,17న మూడు విడుతలలో ఎన్నికలను నిర్వహించేదుకు సిద్దమైంది.ఈ ఎన్నికలో భాగంగా వివిధ గ్రామాలలో జరగబోతున్న పరిణామాలు,వాటితీరు సగటు మానవున్ని ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుందని చెప్పవచ్చు. మిగతా ఎన్నికలతో పోలిస్తే పంచాయతీ ఎన్నికలు ప్రత్యేకం.ఎందుకంటే గ్రామాలలో 500 నుండి 25000 జనాభాకు 5నుండి 21 వార్డులుగా విభజింపబడి ఉంటుంది.పంచాయతీ రిజర్వేషన్ ప్రకారం ఇప్పటికే ఆశావాహులు ఓటరులిస్టు ముందర పెట్టుకొని ప్రచారం చేసుకుంటూ,తమ ఓట్లను లెక్కబెట్టుకుంటూ తమగెలుపుకోసం ఏమేమి చేయాలో,ఎలా చేయాలో విశ్లేషణతో ఒక అంచనా వేసుకుంటుంటారు. గ్రామాలలో కొంతమంది ప్రజలు ఒక వర్గానికి బహిరంగంగా మద్దతునిస్తూ ప్రచారంలో సైతం పాలుపంచుకుంటారు. ఇలాంటి వాళ్ళతో అభ్యర్థులకు ఎలాంటి అనుమానం లేదు. అయినప్పటికీ అభ్యర్థులు వారికి వివిధ ప్రోత్సహకాల ఆశచూపో, ఇంకేమైనా అవకాశాలు కల్పించో, రహస్యంగా మంతనాలు జరుపుతూ,తమవైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తుంటారు .మరొక వర్గం బరిలోనున్న అందరితో మంచిగా నడుచుకుంటూ ఎవ్వరు వచ్చి ఓటు అడిగినా సరేనని తల ఊపుతూ వుంటారు. వీరు ఎవ్వరికి ఓటు వేస్తారో తెలుసుకోలేక అభ్యర్థులు తలలు పట్టుకుంటారు.వీరిని తమవైపు తిప్పుకోవడానికి భారీ ప్రోత్సహకాలను, బహుమతులను, వివిధ రకాల హామీలిస్తూ,విందు వినోదాలతో ఎక్కువ సమయం గడుపుతుంటారు. అలా గడిపి హమ్మయ్యా ! వీరి ఓట్లను సాధించాను అనుకునేలోపే మరుసటి రోజు మరొక అభ్యర్థితో రహస్యంగా ఇలాంటి తంతే జరుగుతుంది. ఒకవేళ తెలిసి ఏం ఇలా జరిగిందని ప్రశ్నిస్తే ?నా ఓటు నీకే కానీ ! అతను పిలిస్తే వెళ్ళాను, ఏదో అలా వారు చెప్పింది విని వచ్చానని చెప్పడం. ప్రత్యేకంగా గ్రామాలలో ఒక వింత ఆచారం కొనసాగుతుంది. ఓట్లకోసం ప్రమాణాలు చేయించడం,వివిధ దేవుళ్లపై ఒట్లు పెట్టించడం,డబ్బులు పంచడం,మద్యం పంచడం లాంటివి చేస్తుంటారు.ఒక అభ్యర్థి గెలవడానికి పెట్టే మొత్తం ఖర్చులో సగానికిపైగా మద్యం కొరకే పెడుతున్నారన్న ఆశ్చర్యబోనక్కరలేదు.ఇలాంటి పరిస్థితి కేవలం గ్రామాలల్లో జరుగుతుందని తేలికగా తీసివేయడానికి వీలులేదు.గ్రామాలలో సైతం ఉన్నత చదువులు చదివిన యువత ఉండికూడా ప్రజలలో మార్పును తీసుకరాకపోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే, అన్నీ విషయాలలో సంపూర్ణ జ్ఞానమున్నవారే ఈ అలవాటుకు కారకులవుతున్నారన్నది ముమ్మాటికీ నిజం. నేను నా దేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు.ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను.పోరాడి రాజులవుతారో అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. ఓటరు అంటే అభివృద్ధికి దిక్సూచీ. ఓటరు ఎలాంటి ప్రోత్సాహకాలను ఆశించకుండా,నిష్పక్షపాతంగా ఉంటూ,ఓటు విలువను పలువురికి తెలియబరుస్తూ,ప్రోత్స హిస్తూ,అభివృద్ధికి పాటుబడే అభ్యర్థి పక్షాననిలిచి,బలపరుస్తూ, విజయంలో కీలకపాత్ర వహించి, గెలుపుకు పాటుబడుతూ ఆతర్వాత కావల్సిన అభివృద్ధిని చేయించుకోవడానికి, ప్రశ్నించడానికి ప్రతిఒక్కరికి ధైర్యంగా ఉంటుంది.కావున ప్రతిఒక్కరు ఆ విధంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఓ ఓటరు మహాశయా ! ఈ ప్రజాస్వామ్యంలో,రాజ్యాంగ బద్దంగా నీకే అభివృద్ధికి బాటలువేసే మార్గాన్ని సూచించి వెళ్లారు మహనీయులు. ఓటర్లందరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మనం మారకుంటే మనల్నీ మార్చేవారు సైతం మనదగ్గరకు రాలేరు. ఆలోచించి మంచినిర్ణయాన్ని తీసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ,సమాజాభివృద్ధిలో భాగం పంచుకోవాలి. ●

# ప్రజావాక్కు



## అభివృద్ధి దిశగా కీలక అడుగు

**ఆదిలాబాద్‌లో** కొత్త విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను డిసెంబరు 14నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం, ప్రాంతీయ అభివృద్ధికిదారితీసే ముఖ్యమైన పరిణామంగా పరిగణించాలి. మొత్తంగా700ఎకరాల భూమిసేకరణకు సూచనలు ఇవ్వడం,ప్రాజెక్ట్ అమలులోప్రభుత్వం చూపుతున్న దృఢసంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు కలగటం వంటి అంశాలను పరిగణించినప్పుడు విమానాశ్రయ అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకసారి విమానాశ్రయం ఏర్పాటు అయితే ఈ ప్రాంతం రవాణా, వర్తకం, పెట్టుబడులు, ఉపాధి వంటి అనేక రంగాల్లో వేగంగా ఎదగగలదు. ప్రభుత్వ చురుకుదనం, సమయపాలన, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ ఈ మూడు అంశాలు సమన్వయంగా నడిస్తే ఈప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకు ఒక కొత్త దిక్సూచి కావొచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## విద్యార్హతలు అవసరం

**త్వరలో** తెలంగాణా రాష్ట్రంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజా ప్రతినిధులకు విద్యార్హతాలు అవసరం. వార్డ్ మెంబెర్, సర్పంచ్,ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలకు పదవతరగతి, ఇంటర్మీడియట్,డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యుయేషన్, వంటి విద్యాఅర్హతలను ప్రజా ప్రతినిధులకు నిర్ణయించాలి. ఎలక్షన్ కమిషన్ ఈ విషయం అమలు చేయాలి. విద్యావంతులునిరుద్యోగసమస్యలు ఎదురుకొంటున్నారు. వీరిలో చాలా మంది ప్రజాసేవ చేయాలనీ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం కోసం విద్య అర్హత చాలా ఉపయోగంగా ఉంటుంది.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## నిబంధనలు విధించాలి

**ఒకప్పటి** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన కర్నూల్ దిన, దినాభివృద్ధి చెందుతుంది.ఇటుతెలంగాణ, అటు కర్ణాటక వారు తరచుగా కర్నూల్‌కు ప్రయాణం చేస్తుంటారు. అయితే కర్నూల్‌లో కూడా ట్రాఫిక్ బాగా పెరిగిపోతుంది. ఇక్కడ చలా హాస్పిటల్స్ తోపాటు, విద్యాలయాలు కూడా ఉన్నాయి7సీట్ల ఆటోలను ఇప్పటికే నిషేధించారు.

- షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

## మహిళా రిజర్వేషన్ అమలు వాయిదా!

**మహిళారిజర్వేషన్** చట్టం (106వ రాజ్యాంగ సవరణ, 2023) ఆమోదం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక మైలురాయి. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, ఢిల్లీ అసెంబ్లీలలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలని ఈ చట్టం నిర్దేశించినప్పటికీ, దాని అమలుకు అవసరమైన జనగణన, నియోజకవర్గ పునర్విభజన (డిలిమిటేషన్) ఇంకా పూర్తికాలేదు. చట్టం అమలును వాయిదా వేస్తున్న పరిస్థితుల నేపథ్యంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని సమాధానం కోరుతూ నోటీసులు జారీ చేయడం, ఈ వ్యవహారానికి ఉన్న అత్యవసరతను మళ్లీ ముందుకు తెచ్చింది. భారతీయ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం ఇంకా పరిమితంగానే ఉంది. పార్లమెంటులో సగటు మహిళా ప్రాతినిధ్యం 15 శాతం కంటే తక్కువగా ఉండటం,జనాభాలో సగంమంది మహిళలున్న దేశానికి అసంబద్ధం. డిలిమిటేషన్ పూర్తయ్యాకే రిజర్వేషన్ అమలు చేయాలన్న నిబంధనం సాంకేతికంగా సరైనదే కానీ, దీన్ని అనంతంగా వాయిదా వేయడం ప్రజాస్వామ్య సమానత్వానికి నష్టం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## చిరుద్యోగులకు ఓ గొప్పవరం

**రాష్ట్రంలోని** కూటమి ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ పథకం వల్ల పేద, మధ్యతరగతి మహిళలు రవాణా ఛార్జీలకు అయ్యేమొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారు. ప్రయాణాల సమయంలో ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల బేరమాడే అవసరం ఉండదు. దినసరి కూలీ పనులకు వెళ్లే మహిళలు, వివిధ షాపుల్లో, చిన్నచిన్న వ్యాపార సంస్థల్లో చిరుద్యోగులుగా చేసే మహిళలు, ఇలా పేద మధ్యతరగతి వర్గాల వారికి రవాణా ఖర్చులు లేకుండా ఈ పథకం ఎంతో ఉపయుక్తంగాఉంది.తద్వారాఆర్థికంగా కొంత ఆదా అవుతుంది.

-కాట్రగడ్డ వెంకట్రావు నాయుడు, మచిలీపట్నం

## డిజిటల్ ఐడి తప్పనిసరి

**యునైటెడ్** కింగ్డంలో ప్రజలు డిజిటల్ ఐడిని వ్యతిరేకిస్తూ ఉద్యమం చేయడంతో ప్రభుత్వం డిజిటల్ ఐడి ఐచ్ఛికమని ప్రకటించడం జరిగింది. ఉద్యోగస్తులు మాత్రం తప్పనిసరిగా డిజిటల్ ఐడి తీసుకోవాలి. ప్రజలు సంఘటితంగా ఉద్యమించడం ద్వారా ప్రభుత్వ విధానాలను మార్చగలరని ఈ సంఘటన నిరూపించింది. డిజిటల్ ఐడి తప్పనిసరి. ప్రజలు ఐక్యంగా ఉద్యమిస్తే ఏదైనా సాధించవచ్చు.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

# సినీ రంగం వారివి మేడిపండు నీతులేనా?



అన్నవరపు బ్రహ్మయ్య

ఐబొమ్మ వ్యవహారంలో ఇమ్మడి రవి నేరస్థుడా? శిక్ష పడుతుందా? లేదా అనే అంశాలనుపక్కన పెడితే సినిమా రంగానికి చెందిన ప్రముఖులు ప్రజల దృష్టిలోవిలన్ల మారారనిపిస్తోంది. ఇమ్మడి రవి అరెస్టు అయిన సందర్భంగా ఏదో ఘనకార్యం సాధించినట్లు సినిమా నటులు, దర్శకులు, నిర్మాతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం, సమావేశంలో వారు మాట్లాడిన తీరు చాలా చౌకబారుగా వుంది. అంతేకాకుండా సినిమా ప్రముఖుల పుణ్యమా అని పోలీసు అధికారులను కూడా ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలలో కొద్దిగా విలువలు కలిగిన హీరో చిరంజీవి. విలేకరుల సమావేశంలో పాల్గొనకుండా వుంటే బాగుండేదనే అభిప్రాయపడుతున్నారు. నిర్మాత చిల్లర కళ్యాన్ మరో అడుగుముందుకు వేసి రవిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాలంటూ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి సమాజం పట్ల, చట్టం పట్ల వారికున్న పరిజ్ఞానం ఏపాటిదో అర్థం అవుతోంది. అంతేకాకుండా కళ్యాన్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేయకపోతే సినిమారంగానికి చెందిన మనమే అతనిని ఎనౌంటర్ చేయాలంటూ ఆవేశంగా మాట్లాడారు. ఆయన దృష్టిలో ఎన్‌కౌంటర్ చేయడం అంటే హత్య చేయడం. ఒక వ్యక్తి బహిరంగంగా హత్య చేస్తామని ప్రకటించడం భారతీయ శిక్షాస్మృతి ప్రకారం నేరమవుతుంది. సినిమా రంగానికి చెందిన వ్యక్తులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ప్రస్తావించిన అంశాలన్నింటిని ప్రజలు సోషల్ మీడియా ద్వారా తూర్పారపడుతున్నారు. వందలు, వేల కోట్ల రూపాయల పెట్టుబడితో సినిమాలుతీస్తున్నామని, పైరసీ కారణంగా నష్టపోతున్నామని, సినిమా పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతింటోందని వారు చెప్పడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అసలు వందలు, వేల కోట్ల రూపాయలతో సినిమాలు ఎవరు తీయమన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కథాబలం, తగినవిధంగా చిత్రీకరణ చేసిన కోటి, రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎర్రదండు, ఒరేయ్ రిక్షా వంటి సినిమాలే కాకుండా 'ఈ నగరానికి ఏమైంది? వంటి సినిమాలు ఆర్థికంగా ఎంతో ఘన విజయం సాధించాయి. 'అత్తారింటికి దారేది' అనే సినిమా విడుదలకు ముందే పైరసీకి గురైన, విడుదలైన తర్వాత ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలుసు. నిజంగా సినిమా మెచ్చే విధంగా వుంటే భారీ సినిమానా,చిన్న సినిమానా అని చూడరు. ప్రస్తుతం సమాజంలో వివిధ రంగాలలో పని చేస్తున్న వృత్తిదారులు, ఒక హీరో పడే కష్టం కంటే సాంకే తిక నిపుణులు పడే కష్టం అగ్రభాగంలో ఉంటుంది. నిజానికి గ్రాఫిక్స్, యాని





మేషన్ అభివృద్ధి చెందిన తర్వాత హీరోల కష్టం నామ మాత్రంగా మారింది. హీరో, హీరోయిన్లకు, దర్శకులకు వందల కోట్ల రూపాయల పారితోషికం ఇచ్చి భారీ సినిమాలంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. భారీ పెట్టుబడుల పేరు చెప్పి ప్రభుత్వం నుంచి రాయితీలు పొందడం, 100 రూపాయల సినిమా టిక్కెట్ను 1000 నుంచి 3000 రూపాయలకు పెంచి, నిర్మాతలు పేదల ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ సినిమా థియేటర్ తొక్కిసలాట జరిగిన సందర్భంలో ఎట్టిపరిస్థితుల్లో సినిమా టిక్కెట్ల ధరలను పెంచడానికి అనుమతించమని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కూడా దాటకుండానే టిక్కెట్ రేటు పెంచడానికి అనుమతించించడానికి వెనుక వున్న రహస్యం ఏమిటని కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సినిమా టిక్కెట్ల రూపంలో చేసే దోపిడి చాలదన్నట్టుగా సినిమా థియేటర్ల యజమానులు ప్రజల జేబులను కొల్లగొడుతున్నా రు. 20 రూపాయాల పాప్కార్న్ 200 రూపాయలు, 20 రూపాయల వాటర్ బాటిల్ 150 రూపాయలు, 40 రూపాయల కూల్డ్రింక్ బాటిల్ 120 రూపాయలు, 10 రూపాయల చాక్లెట్ 100 రూపాయల వంతున అమ్ముతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వపరంగా వందల కోట్ల రూపాయలు రాయితీ పొందే నిర్మాతలు, వందల కోట్ల పారితోషికం తీసుకొనే హీరోలు సినిమా విజయం తర్వాత కిందిస్థాయి కార్మికులకు ఎటువంటి మేలు చేయడం లేదు.కొంత మంది పెద్ద హీరోలకు చెందిన సంస్థలకు చెందినవారు 'మాలాంటి సంస్థలలో మీకు వేషం ఇవ్వడమే ఎక్కువ అంటూ చిన్ని చిన్న నటులకు జూనియర్లకు సరిగా పారితో షికం కూడా చెల్లించరనేది బహిరంగ రహస్యం 'కమిట్మెంట్' వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సమయంలో గెస్ట్ అరిస్టులు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తే అర్థమవుతుంది. బొమ్మ రవిపై పెట్టిన కేసులలో బెట్టింగ్ యాప్లను ప్రమోటీకు సంబంధించినది కూడా వుంది. ప్రముఖ సినిమా నటులు కొందరు బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేశారు. ఒక ప్రముఖ సినిమా నిర్మాతకు చెందిన ఓటిటి సంస్థ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన యాడ్లను కూడా ప్రసారం చేసింది. అయినా ఆ నటులందరూ దర్జాగా బయట తిరుగుతూనే వున్నారు. అదే విధంగా మాదక ద్రవ్యాల వినియోగం, వ్యాపారాలకు సంబంధించి కూడా సినిమా నటులపైకేసులు వున్నాయి. వంద కోట్ల రూపాయలు గడిస్తున్న సినిమా స్టూడియో యజమానులు కొందరు కనీసం పన్నులు కూడా సకాలంలో చెల్లించకుండా నీతులు చెప్పడం ఆశ్చర్యం అనిపిస్తోంది. ఇతర దేశాలకు చెందిన సినిమా కథలను కాపీచేసి సినిమాలు నిర్మిస్తున్న కొంతమంది ప్రముఖ నిర్మాతలు, దర్శకులు పైరసీ గురించి నీతులు చెప్పడం మరీ వింతగా వుందంటున్నారు. 'మేడిపండు చూడు మేలిమై వుండు పొట్ట విప్పి చూడు పురుగులుండు' అన్న శతకకారుని పద్యంవీరికి కచ్చితంగా సరిపోతుంది. అన్నింటికి మించి ప్రస్తుతం భారతదేశ పౌరసత్వం వదులుకొని, ఇతర దేశంలో పౌరసత్వం తీసుకున్న ఇమ్మడి రవిపై పోలీసులు కేసులు ఏ మేరకు ప్రభావం చూపిస్తాయో వేచిచూడాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

## పశ్చిమ ప్రాంత ప్రజల కల నెరవేర్చారు..

- జీవితాంతం రుణపడి ఉంటాం చంద్రన్న
- మార్కాపురం జిల్లాగా గజిట్‌లో చేర్చండి సీఎంకు ఎమ్మెల్యే కందుల వినతి

**మార్కాపురం,ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా జిల్లాను ప్రకటించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి కి తెలియజేశారు. మార్కాపురం జిల్లా పరిధిలోని ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు.. హామీని నెరవేర్చి ప్రజల కలను సాకారం చేయడం పట్ల జీవితాంతం మీకు రుణపడి ఉంటామన్నారు. చంద్రన్న మార్కాపురం జిల్లాగా గజిట్లో చేర్చాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. చరిత్రలో నిలిచిపోయేలా తీసుకున్న మీ నిర్ణయం మా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చంద్రన్న మార్కాపురం జిల్లాగా నామకరణం చేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి ప్రస్తావించిన పలు అంశాల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలత వ్యక్తం వ్యక్తం చేశారు.

## గుంటూరు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభం

- అభివృద్ధి దిశగా మరో ముందడుగు ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో గుంటూరు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను గురువారం రామయ్య నాయుడు హాస్పిటల్ సమీపంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాసరావు యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, శ్రీశైలం దేవస్థానం పాలక వర్గ సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన బ్రాంచ్ ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరిలో బ్యాంకింగ్ సేవలు విస్తరించడం ద్వారా వ్యాపారులు, రైతులు, స్వయం ఉపాధి దారులు చిన్న పరిశ్రమలకు మెరుగైన ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా రుణాలు, డిపాజిట్ సదుపాయాలు, ఆధునిక బ్యాంకింగ్ సేవలు లభించడం వల్ల ఆర్థిక అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. చైర్మన్ బోనబోయిన శ్రీనివాసరావు యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రజల విశ్వాసానికి అనుగుణంగా సేవలు అందిస్తూ కస్టమర్లకు నమ్మదగిన ఆర్థిక భాగస్వామిగా పని చేస్తుందని చెప్పారు. కనిగిరి బ్రాంచ్ ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు కూడా లాభం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రారంభ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, కనిగిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు అధ్యక్షుడు అచ్చాల రవి, తమ్మినేని సురేంద్రారెడ్డి, బొల్లా నరసింహారావు, ఆల్ఫా మాలకొండరెడ్డి, కొండ కృష్ణారెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, రాచపూటి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు, వ్యాపారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం హర్షం వ్యక్తం చేశారు. ఈ బ్రాంచ్ ప్రారంభం కనిగిరి అభివృద్ధికి మరో మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



## శ్రీ వెంకటేశ్వర హోమ్స్ నూతన నిర్మాణానికి దామచర్ల భూమి పూజ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ధరణి ఇన్ఫ్రా వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర హోమ్స్ నూతన నిర్మాణానికి గురువారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి ఇన్ఫ్రా వారు ఇప్పటివరకు చేపట్టిన ప్రాజెక్టులన్ని సూపర్ సక్సెస్ అయ్యాయని అంతకుమించి శ్రీ వెంకటేశ్వరహోమ్స్ ప్రాజెక్ట్ నిర్మిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధరణి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్మించిన పలు ప్రాజెక్టులు ఇప్పటివరకు నిర్మించిన పలు ప్రాజెక్టులు మంచి వాతావరణంలో నిర్మించి కస్టమర్లకు అందించారని అదేవిధంగా ఇప్పుడు స్థానిక మంగమ్మ కాలేజ్ వెనుక వైపు వెంకటేశ్వర నగర్ లో శ్రీ వెంకటేశ్వర హోమ్స్ లో వెంకటాద్రి, గరుడాద్రి, నారాయణద్రి, అంజనాద్రి లాంటి నాలుగు బ్లాకులు ఏర్పాటుచేసి ప్రతి ప్లాటు భవనాన్ని తూర్పు ముఖ ద్వారంతో నూరుశాతం వాస్తుతో నిర్మాణాన్ని చేపట్టారన్నారు ఇందులో వస్తున్న 55 ప్లాట్స్ నిర్మాణ దశలోనే వారికి సేలవుతాయని ఎమ్మెల్యే తెలిపారు ఈయన వెంట ఓడా చైర్మన్ రియాజ్, జిల్లా జనసేన నాయకులు కంది జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ ఏఎంసీ చైర్మన్ కార్పొరేటర్స్ మరియు ధరణి ఇన్ఫ్రా బిల్డర్స్ మారెళ్ళ వివేకానంద, మారెళ్ళ సుబ్బారావు, గూడా ప్రసాద్ రెడ్డి, భీమవరపు నాగిరెడ్డి, దన్నారపు మస్తాన్ రావు పలువురు కస్టమర్లు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ చెప్పారు. గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటి వరకు వచ్చిన పురోగతిని సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. ఫిజికల్ వెర్ఫికేషన్ పూర్తయిందని, వాటిని సిస్టంలో ఆన్‌లైన్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరులోగా ఈ పక్రియను కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన్న ఓబులేసును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, జాన్సన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలకి 2 లక్షల విలువగల కిటికీలు,బీరువాలు అందజేత

- ఎన్ఎస్‌కేసీ ట్రస్ట్ తరపున సాయం

**ఒంగోలు, ప్రభాతవార్త**



డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ తరపున ఒంగోలు అగ్రహారంలో గల మున్సిపల్ హైస్కూల్‌కి రూ. రెండు లక్షల విలువగల పది కిటికీలు, రెండు బీరువాలు అందజేశారు. గతంలో హై స్కూల్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో కన్వీనర్, వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి గారిని కిటికీలు, బీరువాలు కావాలని కోరగా ఆయన అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వాటిని పాఠశాలలో అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకి, ఆపదలో ఉన్న వాళ్లని ఆదుకునేందుకు అవసరమైన సాయం అందజేసేందుకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుంది అని నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా ఉపఅధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమర సింహం, మహిళా నాయకురాలు తీగల సత్యవతి, 5వ మండల అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ,1వ మండల కన్వీనర్ కొప్పురి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా

**ఒంగోలు, ప్రభాతవార్త**



శ్రీశైలం వాసవి విహార్‌లో జరిగిన శ్రీశైలం దేవస్థానం పి.ఆర్.ఓ అధికారి టి.శ్రీనివాస్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు,లక్ష్మి పద్మావతి దంపతులు.

# ప్రకాశం




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## మెప్మా అక్రమాలపై నిగ్గు తేల్చండి - మాజీ మంత్రి బాలినేని డిమాండ్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు మెప్మాలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. గురువారం బాలినేని ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ పేద మహిళలకు చేయూత నం దిచాటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెప్మాను ఏర్పాటు చేశారని అన్నారు. కానీ కొందరు అధికారులు, సిబ్బంది రాజకీయ ప్రతినిధుల అండతో అక్రమాలకు పాల్పడటం సిగ్గు చెటన్నారు. ఏ పార్టీకి సంబందించిన వారైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి పేర్లు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరారు. ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్రమాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయని, నాటి నుంచి నేటి వరకు జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి దోషులను చట్టం ముందు నిలపెట్టాలని డిమాండ్ చేశారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'రైటర్లదే రాజ్యం'..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇప్పటికి డాక్యుమెంట్ రైటర్లదే రాజ్యం నడుస్తుంది. ఏజంట్లుగా, మధ్యవర్తులుగా వారి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఒక్కో డాక్యుమెంట్‌కు వేలాది రూపాయలు కమీషన్ తీసుకుంటున్నారు. వారిని కాదని స్లాట్ బుక్ చేసుకుని నేరుగా ఆఫీసులకు వెళ్తే.. అక్కడి అధికారులు, సిబ్బంది ఏదో ఒక కొర్రీ పెడుతూ రిజిస్ట్రేషన్లు చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఏసీబీ అధికారులు తనిఖీ చేసినా పరిస్థితుల్లో మాత్రం మార్పుకానరావడం లేదు. డబ్బులు చేతులు మారనదే పనులు జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఒంగోలు, చీరాల, అద్దంకి, కందుకూరు, సింగరాయకొండ, చీమకుర్తి, సంతనూతలపాడు, అమ్మనబ్రోలు, దర్శి, పొదిలి, కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, కంభం, ఇంకా పలు ప్రాంతాల్లో ఈ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వ్యవసాయేతర ఆస్తులు అయిన ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లన్ని ఇక్కడి నుంచే జరుగుతాయి. స్లాట్ బుక్ చేసుకుని డాక్యుమెంట్లు సబ్మిట్ చేసి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తే రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేయాలి. కానీ మధ్యవర్తి లేనిదే పని జరగడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. డాక్యుమెంట్ రైటర్ విధానాన్ని తీసివేసి కొన్ని సంవత్సరాలు గడుస్తుంది. కానీ దాదాపు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇప్పటికి ఈ వ్యవస్థ కొనసాగిస్తున్నట్లు కనిపిస్తుంది. నేరుగా వెళ్లిన వారికి అక్కడ




అధికారులు, సిబ్బంది ఏవో కారణాలు చెప్తూ తిప్పి పంపిస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు, మధ్యవర్తుల ద్వారా వెళ్లిన వారికి మాత్రం ఏవి పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికి ప్రతి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎటు చూసిన డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్ల కార్యాలయాలే ఉంటున్నాయి. వారి ద్వారానే స్లాట్ చేసుకుని వెళ్తున్న వారి పని జరుగుతుంది. దీంతో వారు ఆన్‌లైన్ ఫీజులే కాకుండా ఒక్కో డాక్యుమెంట్‌కు భూమి ధరను బట్టి వేలల్లో కమీషన్ తీసుకుంటున్నారు. లిటికేషన్ ఉన్న ప్లాట్లు, ఇళ్లు ఉంటే వాటికి లక్షల్లో వసూళ్లు చేస్తున్నారు. వీరి ద్వారా వెళ్తే నాలా కన్వర్షన్ లేని ప్లాట్లు, అసైన్డ్, ప్రభుత్వ భూములకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ సైతం జరుగుతున్నాయి. కార్యాలయ సిబ్బంది కూడా రైటర్లు, ఏజెంట్లు, మధ్యవర్తుల ద్వారా వచ్చిన వాటికి ప్రత్యేకమైన కోడ్ ఇస్తున్నారు. పెన్సిలు లేదా కలర్ పెన్నులతో పైన టిక్‌లు కొడుతున్నారు. దానికి అనుగుణంగానే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి చేస్తున్నారు. ఇన్‌చార్జి అధికారులు ఉన్న చోట అయితే ఎలాంటి డాక్యుమెంట్లు పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్త తనిఖీల్లో భాగంగా ఏసీబీ అధికారులు జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇటీవల తనిఖీలు చేపట్టగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అన్ని విభాగాల్లో మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్లు ఏజెంట్ల ద్వారానే పనులు చేస్తున్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్ చేసే డాక్యుమెంట్లతో పాటు రిజిష్టర్ అయిన డాక్యుమెంట్లు కూడా వారి చేతుల్లో ఉండడంతో ఆ విషయాలను కూడా పరిశీలించి ఉన్నతాధికారులకు చేరవేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తుల ద్వారానే ఎక్కువగా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ అవుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతంలోనూ చాలా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. అయినా గాని ప్రైవేటు వ్యక్తులు తగ్గడం లేదు. డాక్యుమెంట్లు అన్ని వారి ద్వారానే రిజిస్ట్రేషన్ అవుతున్నట్లు ఏసీబీ అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినా చేసుకోవాలనుకునే వారికి అదనపు ఖర్చు కూడా తప్పడం లేదు. ప్రభుత్వం ఏ పద్దతి తీసుకువచ్చినా డాక్యుమెంట్ రైటర్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

## అన్నదాతకు మహాకూటమి ప్రభుత్వం అండదండ

- వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది..
- రైతన్నలో వోల్టేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు జమచేయాలి
- అన్నదాత సుఖీభవ ద్వారా 46.85 లక్షల మందికి పెట్టుబడి సాయం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**బల్లికురవ నవంబర్ 27, ప్రభాతవార్త**





అన్నదాతల అభ్యున్నతి కోసం మహాకూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుందని రాష్ట్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో గురువారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలోని 462 మంది ఈనాం భూముల రైతులకు 46.40 లక్షలు రైతు భరోసా కార్యక్రమం కింద ప్రభుత్వం అందజేయడం జరిగింద న్నారు. వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ రంగంలో లో వోల్టేజ్ సమస్యలకు తావు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని మొత్తం 879ఈనాం భూముల రైతులకు గాను రెండవ విడతలో 462 మందికి రైతు భరోసా అందజేయడం జరిగిందని,అదేవిధంగా మూడవ విడత అర్హులైన మిగిలిన వారికి కూడా అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ విద్యుత్ రంగంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గ్రామాలలో లోగోల్డ్ డిజి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం 133 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం త్వరలో కార్యరూపం దాల్చుందన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 18.5 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిఎస్ఆర్ నిధులతో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రతి ఒక్క ఉన్నత పాఠశాల విద్యార్థికి సైకిళ్ళు అందజేసే కార్యక్రమం స్వచ్ఛంద సంస్థల సహకారంతో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్ మల్లీనీడి గోవిందరావు, తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి,సీఐ వెంకట్రావు, ఎస్ఐ నాగరాజు, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు, యాగంటి సింగరయ్య, గొట్టిపాటి శంకర్ పాల్గొన్నారు.

## పురయాపా అదెక్కడా..? - అవగాహన కల్పించడంలో యంత్రాంగం విఫలం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కాని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పురపాలక యంత్రాంగం విఫలమైంది. రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, మంచినీరు, పారిశుధ్యం వంటి సమస్యలను పురమిత్ర యాప్‌లో పొందుపరిచారు. జిల్లాలో ఆయా పురపాలికలో 50శాతం మంది కూడా దీనిని డౌన్‌లోడ్ చేసుకోకపోవడం గమనార్హం. యాప్ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాల్సి ఉన్నా ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు లేవు. అయితే ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించినట్లు చూపడంలో ఆరితేరి పోతున్నారు. వాలంటీర్ వ్యవస్థ కంటే వేగంగా యాప్ ద్వారా సమస్య అధికారుల దృష్టికి చేరుతుందనే ఉద్దేశంతోనే ఈ విధానం తెరపైకి తెచ్చారు. కానీ కొంత మంది అధికారులు ఉదాసీనతో అనుకున్న లక్ష్యం నెరవేరని పరిస్థితి నెలకొంది.

## మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

- రచ్చబండలో బూచేపల్లి, డాక్టర్ మేరుగ

**చీమకుర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త**





మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వలన పేద ప్రజలు వైద్యానికి వైద్య విద్యకు దూరమౌతారని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. చీమకుర్తి 15,16,17 వార్డులకు సంభందించి అంకమ్మ గుడి వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గురువారం జరిగిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమానికి డాక్టర్ బూచేపల్లి, మాజీ మంత్రి సంతనూతలపాడు ఇంచార్జ డాక్టర్ మేరుగా నాగార్జున జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలో ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమానికి బూత్ కమిటీల అధ్యక్షుడు సోమా శేషాద్రి సభ ఆహ్వానం పలుకగా, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి సభా అధ్యక్షత వహించారు. మెడికల్ కళాశాలల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చంద్రబాబు భినామీల జేబులు నింపడం కోసమేనని బూచేపల్లి అన్నారు. ప్రైవేటీకరణ వలన ప్రజలకు నష్టం కలుగుతుందని, పీపీపీ విధానాన్ని ఆపాలని డాక్టర్ మేరుగఅన్నారు. బూచేపల్లి కుటుంబ నాయకత్వంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలను స్థానిక ఎన్నికలలో సమర్థంగా ఎదుర్కొందామని, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని డాక్టర్ మేరుగ పిలుపునిచ్చారు. పోస్టర్లు ఆవిష్కరించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి చంద్ర, వైస్ చైర్మన్ నలబోలు మాణిక్యం, మాజీ చైర్ పర్సన్ చల్లా అంకులు, ఆముదాలపల్లి ప్రమీల, మేకల సులోచన ఎల్లయ్య, బీసీ సెల్ కార్యదర్శి తెల్ల మేకల గాంధీ, కౌన్సిలర్లు తప్పట బాబురావు, భీమన వెంకట్రావు, పత్తి కోటేశ్వరరావు, షేక్ కాజా, నాయకులు మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, రాయళ్ల వెంకయ్య, గాదం శెట్టి హరి, దుడ్డు మార్కు, సూది శ్రీకాంత్,పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించాలి

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**పొన్నలూరు, నవంబరు 27, ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. తూర్పు నాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను గురువారం మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్ హామీలన్నీ 17 నెలల్లోనే అమలు చేశామని ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురికి సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా 106 మంది లబ్ధిదారులకు రూ.55 లక్షల విలువైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.9 కోట్ల 4 లక్షల విలువైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# పంట నష్టం జరిగినా రైతుకు దక్కని భరోసా..!

- పత్తి ధర తగ్గడంతో దిగాలు పడ్డ రైతు
- మొంథా ప్రభావంతో రైతులకు అపార నష్టం

**పుల్లలచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త**





ఆరుగాలం శ్రమించి ప్రకృతి విపత్తులను ఎదుర్కొని పంటలు పండిస్తే పండించిన పంట కొనేవారు లేక కష్ట నష్టాలు తప్పటం లేదు. పత్తి పంట చేతికొచ్చే సమయంలో ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ రైతులను నిలువునా ముంచేసింది. ఆరుగాలం పండించిన పంటలు కళ్ళముందే నీట మునిగి ఈ ఏడాది పంట చేతికి అందనున్న దశలో రైతులను నిలువునా నష్టానికి గురి చేసింది. పుల్లల చెరువు మండలంలో ఈ ఏడాది మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. అదికాస్త బాగుందిలే రైతు చిరునవ్వుతో ఇంటికిపోతే వెంటనే తుఫాన్ రావడంతో కాసిన చేలల్లోకి నీళ్ళు చేరడంతో పత్తికాయ పాచిపోయి నేలపాలై పోయింది. మండలంలోని పిడికిటివానిపల్లి 157, చాపలమడుగు 45, నాయుడుపాలెం 22, కొమరోలు 74 హెక్టార్లు నష్టం వాటిల్లిన ఇప్పటికి ఏం చేయాలో తెలియక అయోమయంలో రైతులు దిగాలు చెందారు. గత ఏడాది మార్కెట్‌లో మిర్చి రైతులకు ఆశించిన ధరలు లేకపోవడంతో ఈ ఏడాది మిర్చి సాగుపై రైతులు అంతగా ఆసక్తిని చూపలేదు. అందుకు ప్రత్యామ్నాయంగా పత్తి, మొక్కజొన్న పంటలను అధికంగా సాగుచేసి ఆశగా దిగుబడి వస్తుందని వేయి కళ్లతో ఎదురు చూశారు. తీరా చూస్తే పత్తి ధర ఒక్కసారిగా పడిపోవడంతో రైతుకు నెత్తిన ఉన్న తలపాగా నేలకు పడిపోయింది. పెట్టిన పెట్టుబడి రెట్టింపుకావడంతో ఏమి చేయాలో తెలియక రైతు అయోమయంలో ఉన్నాడు. అయితే ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ మండలంలోని రైతులను నిట్టనిలువునా ముంచేసింది. ఎన్నడు లేనంతగా అధిక వర్షపాతం నమోదవడంతో చెరువులు, కుంటలు నిండడంతో దిగువ భాగాన ఉన్న పొలాల్లో నీరు నిలబడి పంటల నిండా నీరు చేరి ఎందుకు పినికిరాకుండా పోవడంతో, కొన్ని చోట్ల రైతులు ఇప్పటికి పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. అంతే కాకుండా కురిసిన ఎదురు గాలులకు మొక్కలు నేలకు పడిపోవడంతో వాటిని తిరిగి యధాతదస్థితికి చేర్చేందుకు అధికంగా కూలీలనువెచ్చించి వ్యవసాయ పనులను చేయించుకుంటున్నారు. ఇలా ఆశించిన దిగుబడులు రావనే ఆశతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పంటలకు నష్టం వాటిల్లితే వాటి అంచనాలను రూపొందించాల్సిన వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు మాత్రం మాకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని తప్పించుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

Main tab page 6_Main tab page 6.qxd 11/28/2025 12:23 AM Page 1



## మల్లెబోయిన కుటుంబానికి ఉగ్ర, దాపనేని పరామర్శ

**పామూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



పామూరు మండలం తిరగలదిన్నె టీడీపీ సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య కుమారుడు మల్లెబోయిన కిషోర్ యాదవ్(30) గుండెపోటుతో చిన్న వయసులో ఆకస్మికంగా మరణించడం తీవ్ర విచారకరం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తెలియజేశారు. యువ నాయకుడిగా అందరి మనసు గెలుచుకున్న కిషోర్ యాదవ్ అకాల మరణం ఎంత పెద్ద నష్టమో మాటల్లో మాటల్లో చెప్పలేనిదని ఉగ్ర చంద్రశేఖర్ అన్నారు. కిషోర్ సేవా భావం, అందరితో మెలిగిన తీరు పార్టీ నిబద్ధత ఇలాంటి గుణాలు ఉన్న యువకుడిని ఇలా కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లెబోయిన కుటుంబం మా కుటుంబానికి ఎంతో సన్నిహితం. ఈ విషయంలో నేను వ్యక్తిగతంగా తీవ్రంగా మానసిక వేదనకు గురయ్యాను. వారి కుటుంబ సభ్యులందరికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. దేవుడు వారికి మనోధైర్యం ఇవ్వాలని ఉగ్ర నరసింహారెడ్డి, దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## నెల్లూరువారి పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని

**పామూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండల విశ్రాంత ఉపాధ్యాయులు నెల్లూరు నరసింహారావు కుమారులు పామూరు పట్టణ ప్రముఖ డెంటల్ డాక్టర్ నెల్లూరి రవిబాబు ధర్మపత్ని సుభద్ర దంపతుల ఏకైక కుమార్తె మానస పుష్పాలంకరణ వేడుక పామూరు పట్టణంలోని సత్యదేవుని కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని చిన్నారి మానసను అక్షింతలతో ఆశీర్వదించి దీర్ఘాయుష్యం భవ అని దీవించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలలో పామూరు ప్రముఖ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు, కనిగిరి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తిరవీధి జనర్దాన్‌రావు, శ్రీమదన వేణుగోపాలస్వామి ట్రస్టు బోర్డు చైర్మన్ బండ్ల నారాయణ, పామూరు పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, టీడీపీ నాయకులు ఫత్తు మస్తాన్, డివిపాలెం హజరత్, గద్దె సుధాకర్ అండ్ బ్రదర్స్, రిటైర్డ్ ఆర్ఐఎన్ నాగేశ్వరరావు, పలువురు రాజకీయ ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి మానసను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సాయిబాబా గుడి కాలనీ సీసీ రోడ్డుకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి

**యర్రగొండపాలెం, నవంబర్ 27, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని సాయిబాబా గుడి ప్రధాన రహదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నుంచి విజ్ఞాన్ జూనియర్ కళాశాల వరకు రూ.10లక్షల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ రహదారికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి చుట్టుతిరిగి పోకుండా ఈ రహదారి గుండా వెనుక బంగ్లారస్తాకు, అక్కడి కళ్యాణ మండపానికి దగ్గర రహదారి అని ఇక్కడి పాఠశాలకు వచ్చేందుకు పిల్లలకు ఈ దారి ఎంతోగానో దోహదపడుతుందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో వేసిన రహదారి ఇక్కడ నా క్యాంపు కార్యాలయం ఉందని, ఈ రహదారి వదిలేయడం ఇక్కడి కాలనీ వాసులకు అన్యాయం చేయడం లాంటిదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న హడావుడి చూస్తుంటే గతంలో మా ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసాను అన్నదాత సుఖీభవ పేరు మార్చి రైతులకు ఏదో ఇచ్చానని చెప్పుకోవడం కోసం రైతన్న నీ కోసమంటూ కార్యక్రమం పెట్టడం హాస్యాస్పదమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, మాజీ సర్పంచ్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, జడ్పీటీసీ విజయభాస్కర్, సర్పంచ్ అరుణాబాయిలతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమిష్టి ఉద్యమ ఫలితమే
## మార్కాపురం జిల్లా ఏర్పాటు జిల్లా సాధన సమితి కన్వీనర్

- దర్శి నియోజకవర్గం లేని జిల్లా సహేతుకంగా లేదు
- దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు మండలాలు ఒంగోలుకు సుదీర్ఘ దూరం
- శ్రీ శైలం ప్రాంతాన్ని కూడా మార్కాపురం జిల్లాలో విలీనం చేస్తే పుణ్యం, పురుషార్థం దక్కుతుంది

**యర్రగొండపాలెం, నవంబర్ 27, ప్రభాతవార్త**



మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి సమిష్టి ఉద్యమ ఫలితమేనని మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు జరగడంపై మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో విజయోత్సవం జరిగింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటన పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్, మెడబలిమి వెంకటేశ్వరరావు, కో కన్వీనర్లు సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, సాధన సమితి నాయకులు పలువురు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రకటన మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలోని ఉద్యమ ఫలితంగా ఈ ప్రకటన వెలువడిందని హర్షం వ్యక్తం చేశారు. కానీ ఈ ప్రాంత ప్రజల కలల సాకారం నేటికి ఇంకా పూర్తి కాలేదని, గిద్దలూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, దొనకొండ, కురిచేడు మండలాలు ఒంగోలుకు సుదీర్ఘ దూరం కావడంతో దర్శి నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం నూతన జిల్లాలో భాగం చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జునస్వామి కొలువైన శ్రీశైలం ప్రాంతాన్ని కూడా మార్కాపురం జిల్లాలో కలపాలని కోరారు. మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 65 రోజులు పాటు సుదీర్ఘ ఉద్యమంలో పలుపంచుకున్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక కర్షకులతో పాటు వివిధ కుల సంఘాలు, విద్యార్థి, యువజన మహిళలు, ఉద్యోగ సంఘాల అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం జిల్లా కృషి ఏ ఒక్కరి నాయకత్వంలో జరిగిన ఉద్యమం కాదని ఇది సమిష్టి ఉద్యమమేనని సమిష్టి విజయమేనని తెలిపారు. మార్కాపురం జిల్లాలో ఏర్పాటులో ఇంకా జరగాల్సిన అంశాలపై కులంకుశంగా మాట్లాడుకొని తదుపరి ఉద్యమం చేయబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రాచేటి ప్రసాదరావు, బీసీ నాయకులు యాపర్తి వీరయ్య, బట్టపోతుల వెంకటేశ్వర్లు, ఎస్టీ నాయకులు చెవుల అంజయ్య, వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య, గజ్జ వెంకటేశ్వర్లు, చేదురి లక్ష్మయ్య, నియోజకవర్గ బీసీ నాయకులు ముటుకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు గర్నెపూడి వినయ్, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీసీఈ ఆదేశాల మేరకు దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి.సుజాత మెంబర్స్ ఎన్‌వీ రమణ, వైవీ బాబు కలిసి పోస్టర్ తయారీ, చర్చా పోటీలను కండక్ట్ చేశారు. హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఇందులో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్సీ జువాలజీ విద్యార్థులు జోద్సన్, విజయలక్ష్మి, బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దర్శిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి డాక్టర్ లక్ష్మీ వినతి

- మంత్రి అనగాని సానుకూలత

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రెవెన్యూ సబ్ రిజిస్టర్ల శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. సచివాలయంలో గురువారం మంత్రి అనగానిని డాక్టర్ లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లాలో దర్శిని కొనసాగించడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అవసరమైన సుమారు రెండు కోట్ల నిధుల అంచనాలతో మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తో పాటు రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌తో కూడా ఆమె మర్యాదపూర్వక భేటీలో మాట్లాడారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తిరిగి దర్శిలో తెలుగుదేశం జెండా ఎగురుతుందని, మీరు పడుతున్న కష్టం తెలుసని ఆయన డాక్టర్ లక్ష్మీ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌ను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

- ఎంపీడీవో సురేష్‌బాబు వెల్లడి

**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో గల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో రైతాంగానికి రెండవ దఫా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అందించిన నగదును రైతాంగం సద్వినియోగ పరుచుకోవాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు కోరారు. సంతనూతలపాడు ఒకటవ సచివాలయం పరిధిలో ముద్రగడ బజార్ నందు గురువారం జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో సర్వే టీంతో కలిసి పాల్గొని దీనికి సంబంధించి కరపత్రాలను అందజేసి రైతులకు వివరించారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకే ఈ సంక్షేమ పథకాన్ని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. రెండవ విడతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాలో ఒక్కొక్కరికి 7వేల రూపాయలను జమ చేయడం జరిగినట్లు ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని ఆయన తెలిపారు. రైతులు డిమాండ్ ఆధారిత పంటలవైపు మక్కువ చూపాలన్నారు. ప్రతి పంటకు ప్రభుత్వం నీటి భద్రత కల్పిస్తుందన్నారు. అంతే కాకుండా పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని, ముఖ్యంగా పశువులకు క్యాటల్ షెడ్స్, నీటి తొట్టెలు, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన పశుగ్రాసాన్ని కూడా అందిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్, పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, గ్రామ వ్యవసాయ నాయకులు సీహెచ్ మల్లిఖార్జున, మత్స్యశాఖ సహాయకులు షేక్ కరీం భాష, ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు నల్లగట్ల నాగలక్ష్మీ, శేషమ్మ, సంతనూతలపాడు ఒకటవ సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. సర్వే టీంను ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.

## శానిటేషన్ పక్రియను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు

**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



సంతనూతలపాడులో గురువారం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, శానిటేషన్ పక్రియను ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యాదర్శి ఎన్.ప్రతాప్ కుమార్‌ను ఎంపీడీవో సురేష్‌బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, పంచాయతీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ వై.మనీ, పంచాయతీ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుక

**మార్టూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా మార్టూరులోని నేతాజీ నగర్ రామ్ నగర్ మధ్యలో ఉన్నటువంటి అంబేద్కర్ సభా ప్రాంగణం నందు భారత రాజ్యాంగ 75 సంవత్సరాల పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మాలల జేఏసీ నాయకులు మైలా చిన్న నాగేశ్వరరావు అధ్యక్షతన విచ్చేసినటువంటి ముఖ్య అతిధులుగా పీవీ సునీల్ కుమార్, మాల నాయకులు కలిసి ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. సునీల్ కుమార్ మాట్లాడుతూ మన గ్రామం మన పంచాయతీ మన ఓట్లు అనే నినాదం ముందుకు పోవాలని తెలియజేశారు. రాష్ట్ర మాలల జేఏసీ రాష్ట్ర నాయకులు పంతగాని రమేష్, దాసరి చెన్నకేశవులు, ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రిజర్వేషన్ వ్యతిరేకిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ ఎస్సీ మాల సామాజిక వర్గం అభివృద్ధి పథంలోనూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోటీపడి నడవాలని ఆర్థికంగా ఎదగటం సామాజిక కార్యకర్తలగా సమిష్టిగా ఎదిగి సామాజిక వర్గాన్ని అభివృద్ధి పథంలో ఉండి మన హక్కులు మనం కాపాడుకుందాం మన రాజ్యాధికారం కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ మాల మహానాడు నాయకులు, దళిత నాయకులు అంబేద్కరిస్టులు బహుజనులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మండల అకడమిక్ ఫోరం పాఠశాలలు తనిఖీ

**మార్టూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



కోలలపూడి, తాటివారిపాలెం గ్రామాలలోని పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ ఆధ్వర్యంలో మండల అకడమిక్ ఫోరమ్ తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా కోలలపూడి గ్రామంలోని ఏపీ మోడల్ ప్రాథమిక పాఠశాలను తదుపరి తాటివారిపాలెం గ్రామంలోని హెచ్ఈ ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ నిపుణులు పాఠశాలలోని వివిధ అంశాలను, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలన చేసి, పాఠశాల సిబ్బందికి తగు సూచనలు చేశారు. తనిఖీ అనంతరం సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కే.ప్రేమలత, కాంప్లెక్స్ చైర్మన్ కృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.ఏకాంబరం, కే.కరుణాకర్, వి.వెంకటస్వామి, ఎస్‌కే జానీ భాష, చింతల శ్రీనివాసరావు, ఏ.సురేష్, సీఆర్పీ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వేమవరంలో కరణం సందడి

**బల్లికురవ, నవంబర్ 27, ప్రభాతవార్త**



చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి గురువారం మండలంలోని వేమవరం గ్రామంలో సందడి చేశారు. గ్రామానికి చెందిన పత్తిపాటి శివయ్య, సూర్యనారాయణమ్మ మనుమరాలు కౌసల్యా దేవి, ఖ్యాతి సాయి, శ్రీ నయనిక శ్రీల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భండలంలోని పలు గ్రామాల నుండి కరణం అభిమానులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి తమ అభిమాన నేతను ఆప్యాయంగా పలకరించారు. అందరిని పేరుపేరునా పలకరిస్తూ కరణం ప్రేమాభిమానాలను చూపారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల వైకాపా కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, గోరంట్ల వెంకటేశ్వర్లు, గోరంట్ల రవిబాబు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏఐసీసీసీ సెమీ క్రిస్మస్ వేడుకలు

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**




దర్శిమండలంలోని వెంకటాచలంపల్లి గ్రామంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ఏఐసీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వై.ఆదామ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవరెండ్ దేవదానం,రెవ జాన్, రెవ దేవప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు. పాస్టర్లు క్రైస్తవ సోదర సోదరీమణులు ఐక్యత కలిగి ఉండాలని, క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించాలని, కలిసి దేవుని పని చేయాలని వక్తలు కోరారు. అనంతరం ఏఐసీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ రెవ ఆదాంబాబు, ఏఐసీసీసీ స్టేట్ యూత్ సెక్రటరీ బలబద్ర సురేష్ కేక్ కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని పలు మండలాల నుండి 200 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటు పట్ల సీపీఎం హర్షం

- సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, ప్రకాశం జిల్లాలోనే దర్శి నియోజకవర్గాన్ని కొనసాగించడం, మార్కాపురం జిల్లా కొత్తగా ఏర్పాటు చేయడం పట్ల సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు హర్షం తెలిపారు. భౌతిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా ప్రజలకు మేలు చేకూరే విధంగా జిల్లాల ఏర్పాటు ఉందని తాండవ రంగారావు అన్నారు.

## యర్రగొండపాలెంలో టీడీపీని బలోపేతం చేద్దాం

- గూడూరి ఎరిక్షన్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం
- యర్రగొండపాలెం నియోజకవర్గ బూత్ అబ్జర్వర్ పొదిలి శ్రీనివారావు

**పెద్దదోర్నాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శక్తిని మరింత పెంచేందుకు ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలని, అదే క్రమంలో సమిష్టిగా పనిచేసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని యర్రనపాలెం నియోజకవర్గ బూత్ పరిశీలకులు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక వీఎం గ్రాండ్‌ఇన్‌లో గురువారం పెద్దదోర్నాల టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు అధ్యక్షతన గ్రామాల పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్ల సమన్వయక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీల అబ్జర్వర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్కడక్కడ కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయ లోపం సరి చేసి టీడీపీ శ్రేణులను బలోపేతం చేసేందుకు నారా లోకేష్‌బాబు తనను యర్రగొండపాలెం నియోజకవర్గానికి పంపారని అందరం సమన్వయంతో పని చేసి టీడీపీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. అధినాయకత్వం, పార్టీ నిద్రపోదని అన్నింటిని పర్యవేక్షించి కార్యకర్తలకు, నాయకులకు మధ్య న్యాయం చేస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు మధ్య చిన్న చిన్న లోపాలు సహజమని, అయితే వాటిని సమన్వయపరుచుకొని సమిష్టితో పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం అన్నారు. ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు ప్రజలు పార్టీకి చేరువ కావాలి, సమస్యలు వినాలి, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బూత్ లెవల్‌లో ఉన్న ప్రతి ఇంటిని సంప్రదించి పార్టీ బలం పెంపుకు కృషి చేయాలని బూత్ అబ్జర్వర్ శ్రీనివాసరావు కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు బూత్ లెవల్‌లో ఉన్న ప్రతి ఇంటిని సన్ప్రదించి పార్టీ బలం పెంపుకు కృషి చేయాలని బూత్ అబ్జర్వర్ శ్రీనివాసరావు కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలుగుదేశం పార్టీలో అంకితమైన సేవలందించిన మంచి అనుభవం ఉన్న వ్యక్తి అని, రాబోయే ఎన్నికల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కీలకమని పార్టీ బూ అబ్జర్వర్ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

**పెద్దదోర్నాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లిలో 32 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని వేద మంత్రాల మధ్య భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈఈ ప్రసాదరావు, ఎంపీడీవో టీఎల్ ప్రసూనాదేవి, గ్రామ సర్పంచ్ ఎక్కంటి రమాదేవి, ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, మాజీ మండల కన్వీనర్ ఏరువ మల్లిఖార్జునరెడ్డి, టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, బీజేపీ మండల మాజీ కన్వీనర్ సువరం గండి వీరారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చంటి, కొప్పుల సుబ్బారెడ్డి, నాయకులు తోట కృష్ణయ్య, పవన్, రంగసాయి నాయక్, సింగ ఏసు, చెంచయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతులు అధిక లాభాలు వచ్చే పంటలపై దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**వెలిగండ్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**



రైతులు అధిక లాభాలు వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జిల్లెల్లపాడు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో నగదు పొందిన రైతులను కలిసి ముఖాముఖీగా మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంపై పట్టు సాధించాలని రైతులకు సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విత్తనాల వినియోగంపై ఆయన రైతులకు వివరించారు. రైతులను రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ రంగాన్ని పరిపుష్టి చేయటం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీని తగ్గించగా దాన్ని ఈ ప్రభుత్వం 90 శాతానికి పెంచింది. యంత్రాలు, టెక్నాలజీ వాడుకతో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుంది. అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. కొంత మంది రైతులు టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నగదు పడలేదని ఆయన దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని తక్షణం పరిశీలించి నగదు పడేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కేవలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, చిలకల జయరామిరెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి, సందడి మల్లిఖార్జున, వ్యవసాయ అధికారి టి.శిల్ప, తహసీల్దార్ వాసు, ఎంపీడీవో గంగాధర్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయం చేసేందుకు రైతన్న మీ కోసం

- వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు

**కొనకనమిట్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను అభివృద్ధి దిశగా నడిపించేందుకే రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయాధికారి కే.ప్రకాశరావు అన్నారు. రైతన్న మీ కోసం వారోత్సవాల్లో భాగంగా గురువారం నాగరాజు కుంట, మునగపాడు గ్రామాలలో సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సూత్రాలు ప్రవేశపెట్టిందని నీటి భద్రత డిమాండ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వ మద్దతు ధర ఈ ఐదు సూత్రాలను గ్రామంలో ఉన్న ప్రతి రైతుకు తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ వారం రోజులు రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన టీం సభ్యులు రోజుకు 30 మంది రైతులను ప్రభుత్వం వారిచ్చిన యాప్ నందు ఆన్‌లైన్ సర్వే చేసి ప్రభుత్వం ఉద్దేశించిన ఐదు సూత్రాలను రైతులకు వివరించాలని తద్వారా రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ పథకాలు సమర్థవంతంగా వినియోగించుకొని లాభసాటిగా వ్యవసాయం చేయాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. గ్రామంలోని రైతులు ఈ కార్యక్రమంలో తగు సూచనలు సలహాలు ఇచ్చిన ఎడల దాని ఆధారంగా గ్రామాల వారీగా కార్యచరణ ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రం, గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, శ్రీను, ఇతర డిపార్టుమెంట్ సిబ్బంది, వీఆర్వోలు సర్వేలో పాల్గొన్నారు.

## వేములవారి వివాహ శుభ కార్యక్రమంలో
## పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులు

**ముండ్లమూరు, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం(అగ్రహారం) గ్రామంలో ముండ్లమూరు వైస్ ఎంపీపీ వేముల పద్మ జానకి రామయ్య కుమారుడు వివాహం సందర్భంగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, నాయకులు దేవినేని కోటి, సుంకర రాఘవరెడ్డి, కూరపాటి నారాయణ స్వామి, గజ్జల సుబ్బారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, చింతపల్లె వెంకటేశ్వర్లు, పాలపర్తి సుబ్బారావు, ఉమామహేశ్వరపురం, టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## స్వార్థ రాజకీయాలతో కూటమి ప్రభుత్వం - కైపు వెంకటకృష్ణారెడ్డి

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగటం మంచి పరిణామం అని దర్శి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదే విధంగా దొనకొండ, కురిచేడు మండలాలని మార్కాపురం జిల్లాలోనే ఉంచాలని, అలాగే మరో రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని ఆర్డీఓ ఆఫీసుని దర్శిలోనే ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. అలా కాకుండా అద్దంకిలో ఆర్డీఓ ఆఫీసును ఏర్పాటు చేసుకోవడం మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వార్థ రాజకీయమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ సమస్యలపై ఇంతకుముందు పోరాడామని, ఇప్పుడు కూడా పోరాడుతామన్నారు.

## షిర్డీసాయిబాబా దేవస్థానం కమిటీ సభ్యుల సేవా కార్యక్రమం అభినందనీయం

### - ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**

శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థాన కమిటీలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం షిర్డీ సాయిబాబా దేవస్థానంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. దేవస్థాన కమిటీ పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దుప్పట్లు పంపిణీకి కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబుల్‌రెడ్డి, సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, దేవస్థానం కమిటీ వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తంగుటూరి గోవింద రావు, టీవీ కృష్ణారెడ్డి, గాదంశెట్టి లక్ష్మణకుమార్, అరుణోదర్, రాచమడుగు సంజీవయ్య, దేవకి శ్రీనివాసులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబుల్‌రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, శ్రీరాం మురళి, మండ్లా వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఫిరోజ్, కమిటీ సభ్యులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, పాల్వాది జయరాం, పాల్వాది జగదీష్, బచ్చు వెంగళరావు, రాచర్ల నరేష్, అద్దంకి సుబ్రహ్మణ్యం, తాళ్లూరి చెంగలయ్య, పైడిమర్రి సుబ్బయ్య, పేర్ల రమేష్, అరుణోధర్, టీవీ కృష్ణారెడ్డి, గాదంశెట్టి లక్ష్మణకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయిబాబా భక్తులు, పేదలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## ఏఎంసీ చైర్మన్ యారవకు ఘన సన్మానం

### - రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతంచేయాలి

### - ఏఎంసీ చైర్మన్



**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో రామయ్య నాయుడు హాస్పిటల్ దగ్గర గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన గుంటూరు కో- ఆపరేటివ్ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌తో పాటు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్, సిబ్బంది కలిసి ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ బ్యాంక్ రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు తక్కువ వడ్డీకి అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సులభంగా రుణాలు మంజూరు చేస్తే వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరిలో ఈ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం ద్వారా రైతులు, వ్యాపారులు, సాధారణ ప్రజలకు ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ నూతన బ్రాంచ్ కనిగిరి అభివృద్ధికి మరో మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా సూరా పాపిరెడ్డి నగర్‌లో శ్రీసీతారాముల దేవస్థాన భూమి పూజ

### - ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమైన నూతన ఆలయ నిర్మాణం

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సూరాపాపిరెడ్డి నగర్‌లో శ్రీ సీతారాముల వారి దేవస్థానం నూతన నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు దూళిపాళ్ల మల్లిఖార్జునరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఐవీ నారాయణ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, కనిగిరి ప్రముఖ కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. దేవస్థాన కమిటీ నిర్వాహకులు బత్తుల శ్రీనివాసులు, బత్తుల మల్లేశ్వరి, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, కేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వికలాంగుల హక్కుల వేదిక నాయకులు వేగినేటి సుబ్బారెడ్డి, శ్రీరామ లక్ష్మీ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. వేద పండితులు పంతులు సాయి శర్మ, సాదు చలపతిరావు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం మంత్రోచ్ఛరణలతో మార్మోగింది. దేవస్థాన నిర్మాణం ద్వారా ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలు తీర్చడంతో పాటు సాంస్కృతిక విలువలు మరింత విస్తరించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు పొందారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు - ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై కే.మాధవరావు వాహనదారులను హెచ్చరించారు. గురువారం కంభం- కనిగిరి రహదారిలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బత్తుల నాగార్జునరెడ్డి(ఎన్ఆర్ఐ) ఆశీస్సులతో నల్లగండ్లలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**హనుమంతునిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 25న ప్రపంచమంతా నిర్వహించుకునే క్రిస్మస్‌కు సాధృశ్యంగా ముందు రోజులలో నిర్వహించుకునే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండలంలోని నల్లగండ్ల గ్రామం ఎస్సీ కాలనీలో బత్తుల నాగార్జున రెడ్డి(ఎన్ఆర్ఐ) ఆశీస్సులతో యువత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ నాగార్జునరెడ్డి ఆమెరికాలో ఉంటూ తన సొంత గ్రామమైన నల్లగండ్ల గ్రామ ప్రజల మీద ఆయనకు ఉన్న ప్రేమను చాటుకుని ఆయన సొంత నిధులతో గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిపించడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా సంఘ కాపరి పాస్టర్ బాలయ్యతో ప్రార్ధన ఏర్పాట్లు చేయించి, గ్రామ ప్రజలందరికి ప్రేమ విందు ఏర్పాటు చేసి అలాగే కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లందరికి తమ చేతుల మీదుగా బట్టల పంపిణీ చేయించడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తూ క్రీస్తు ఆశీస్సులు వారిపైమెండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పాస్టర్లు ప్రార్ధనలు చేసి నాగార్జునరెడ్డిని వారి కుటుంబ సభ్యులను దీవించి ఆశీర్వదించారు. ముందుగా ఏసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి చిన్నలు, పెద్దలు, మహిళలు క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకొని నాగార్జునరెడ్డికి క్రిస్మస్ అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత, కాలనీ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో పరిడవిల్లిన పాతమాగులూరు

### స్వాముల ఇరుముడి ఉత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం



**సంతమాగులూరు, నవంబర్ 27, ప్రభాతవార్త,**

సంతమాగులూరు మండలం పాతమాగులూరు ఆధ్యాత్మిక శోభలో మునిగి తేలింది. గ్రామంలో యువకులు కుల, మతాలకు ,పార్టీలకు అతీతంగా తమ ఇష్ట దైవాలయిన అయ్యప్ప, శివయ్య, కనకదుర్గ మాలల దీక్షలు ధరించి తమ 40 రోజులు దీక్షలనుపూర్తి చేసుకుని తీర్థయాత్రలకు బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వాములందరూ ఒకేరోజు ఇరుముడి వేడుక ఏర్పాటు చేయడం, భారీ అన్న సంతర్పణ ఏరానపటు చేయడంతో గ్రామం అద్భుతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. గ్రామం స్వామి మాలధారుల చుట్ట బంధువులతో పండుగ వాతావరణం నెలకొంది.

## మార్కాపురం జిల్లాగా ప్రకటించినందుకు ప్రజల కృతజ్ఞతలు

### - జన్మజన్మలకి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటాం

### - నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి



**మార్కాపురం, నవంబరు 27,ప్రభాతవార్త :**

మార్కాపురం ప్రత్యేక జిల్లాగా రూపుదిద్దుకోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం మార్కాపురం పట్టణం 25వ వార్డులో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలకు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు జన్మజన్మలకి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటారన్నారు. అత్యంత వెనుకబాటు ప్రాంతంగా ఉన్న మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని మేము గతంలోనే కోరాము. అయితే గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన సమయంలో ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారు. ఆ సమయంలో ఇచ్చిన హామీని ఇప్పుడు నిలబెట్టుకుని మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం పట్ల ప్రజలు అపారమైన కృతజ్ఞతతో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సత్యనారాయణ, కనిగిరి బాల వెంకట రమణ, టిడిపి నాయకులు,పట్టణ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుముల కృషి ఫలితంగా గిద్దలూరు నియోజకవర్గం మార్కాపురం డివిజన్‌లో కొనసాగింపు



**గిద్దలూరు, నవంబరు 27 ప్రభాతవార్త :**

మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆశలు ఫలించాయి. అయితే నియోజకవర్గంలోని ఆరు మండలాలు కనిగిరి డివిజన్‌లో కలుస్తాయనే అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో, ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం కోసం నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతరంగా కృషి చేశారు. గత కొంతకాలంగా ఆయన పలుమార్లు అధికారులను, మంత్రులను, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబును వ్యక్తిగతంగా కలిసి గిద్దలూరు నియోజకవర్గానికి అన్యాయం జరగకుండా చూడాలని, అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాంతంలోని ఆరు మండలాలు మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగాలనే విషయాన్ని స్పష్టంగా వివరించారు. గిద్దలూరు ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా అవసరాలు అన్నింటినీ సమగ్రంగా వివరించి, ప్రజా ప్రయోజనాలను సమర్థవంతంగా ప్రతిపాదించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పట్టుదల, ప్రజల తరఫున చేసిన నిరంతరమైన పోరాటం చివరకు ఫలించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలను మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగించేలా సానుకూలంగా అంగీకరించారు. ఈ నిర్ణయం గిద్దలూరు ప్రజల్లో ఎంతో ఆనందాన్ని, ఉపశమనాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కీలక నిర్ణయం గిద్దలూరు ప్రాంతానికి పరిపాలనా సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేరడానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు ప్రజల హక్కుల కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**రాచర్ల, నవంబరు 27 ప్రభాతవార్త :**

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, చట్టాలపై గురువారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 బాలురకు 21 సంవత్సరం నిండితేనే వివాహాలు చేసుకోవాలని అందుకు విరుద్ధంగా వివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన శిక్షార్హులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జి వెంకటేశ్వర్లు, ఎం ప్రసాద్, ఏఎన్ఎం లక్ష్మి ్మ, ఆశ వర్కర్ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రావణి ఆసుపత్రిలో ఉచిత మెడికల్ క్యాంప్



**మార్కాపురం, నవంబరు 27, ప్రభాతవార్త :**

శ్రావణి హాస్పిటల్‌లో ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఎస్‌వికెపి కళాశాల రోడ్డు మార్గాన గల శ్రావణి హాస్పిటల్స్ నందు ఉచిత మెడికల్ క్యాంప్ నేడు శుక్రవారం జరుగుతుందని ఆసుపత్రి నిర్వహణ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ క్యాంప్‌లో గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత ఓ పి, ఉచిత స్కానింగ్, క్యాంప్‌లో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ నార్మల్ డెలివరీ ఖర్చులో 30తగ్గింపు, మహిళలు ఈ ప్రత్యేక అవకాశాన్ని తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. వివరాలకు ఫోన్: 08596 222550లో సంప్రదించ వలసినదిగా తెలిపారు.

## అఖిల్ ప్రతిభ గర్వకారణం - బాలాజీ స్కూల్స్ అధినేత లక్ష్మిరెడ్డి



**అద్దంకి రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త,**

మానవ ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడే కరాటే విద్యలో ప్రపంచ స్థాయి లో లింకా ఆఫ్ బుక్ రికార్డు సాదించిన సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామానికి చెందిన గంటెన పాటి అఖిల్ అలియాస్ ఇస్రా యేలు అసాధారణ ప్రతిభ ఆంధ్ర రాష్ట్రానికే గర్వకారణం అని సంతమాగులూరు లోని ప్రముఖ ప్రవేటు విద్యా సంస్థ బాలాజీ స్కూల్స్ అధినేత కొండారెడ్డి లక్ష్మిరెడ్డి అన్నారు. ఇటీవల తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సరూర్ నగర్‌లో జరిగిన విజన్ మాస్టర్స్ ఆర్ట్ కరాటే అకాడమీ వారి సౌజన్యంతో నిర్వహించిన లింకా బుక్ ఆఫ్ రికార్డు నకు జరిగిన పోటీలలో 30 నిముషాల పాటు కళ్లు చెదరేలా 8,86400 కిక్స్ ఇచ్చి ప్రంచ రికార్డులో అఖిల్ తనపేరు సమోదు చేసుకున్న సంగతి పాఠకులకు విధితమే. సంతమాగులూరు బాలాజీ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కోచ్ గా కూడా కొనసాగుతున్న అఖిల్ అలియాస్ ఇస్రాయిల్ ను సంతమాగులూరు బాలాజీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆవరణలో గురువారం విద్యార్థులు పాఠశాల బోధన. బోదనేతర సిబ్బంది సమక్షంలో సంస్థల అదినేత కొండారెడ్డి లక్ష్మిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ అఖిల్ ప్రతిభ అసమాన్యమని అతని ఏకాగ్రత అద్వితీయమని అన్నారు. అఖిల్ లింకా బుక్ ఆఫ్ రికార్డు నమోదుచేసుకోవడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. అఖిల్ సారధ్యంలో తమ పాఠశాల విద్యార్థులు కూడా అసమాన్య ప్రతిభావంతులుగా తీర్చి దిద్దబడతారని లక్ష్మిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి లక్ష్మిరెడ్డి తో పాటు సంతమాగులూరు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ షేక్ కరిమున్ ,సీనియర్ పానరతికేయుడు బలుపునూరి కృష్ణారెడ్డి, సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అదనయక్షులు కంచర్ల సుబ్బారావు,పాత్రికేయుడు పోలెబోయిన బాలాంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## గురిజేపల్లి కార్యదర్శి చంద్రమోహన్‌కు డిప్యూటీ



**సంతమాగులూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలంలో గ్రేడ్ 1 పంచాయితీ గురిజేపల్లి పంచాయితీ కార్యదర్శి ఏ.చంద్ర మోహన్‌కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థలో తీసుకు వచ్చిన సంస్కరణల్లో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందినఏ.చంద్ర మోహన్‌కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గద్దల జ్యోతిర్మయి పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు.

## రాకపోకలకు అవాంతరం కలిగించే అడ్డంకులు తొలగించండి

**కొండేపి, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొండపిలోని ఆర్అండ్‌బి రోడ్డు పక్కన రోడ్డు ప్రజల రాకపోకలకు వాహన రాకపోకలకు అవాంతరం కలిగించే అడ్డంకులను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కొండపిలోని బస్టాండ్ సెంటర్ నుండి కామేపల్లి రోడ్డు టంగుటూరు రోడ్డు మద్దులూరు రోడ్డు పొదలి రోడ్డు వెంట రోడ్డుపై ఆక్రమణలతో రోడ్లు కుంచిన్చుకుపోయాయి. ఆ కారణంగా వాహన రాకపోకలకు, పాల చారులకు ఇబ్బందులు కలవడంతోపాటు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎన్టీఆర్ బొమ్మ నుండి జండా చెట్టు వరకు రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు శాశ్వతమైన పందిళ్లు ఏర్పాటు చేసు కోవడం వల్ల రోడ్డు వైశాల్యం తగ్గిపోయింది. దాంతో వాహనాలు నడవడానికి కొంత ఇబ్బందికరంగా మారింది. అదేవిధంగా గాంధీ బొమ్మ సెంటర్లో పూర్తి మలుపు ఉన్నందున మలుపులో చిరు వ్యాపారస్తుల ఆక్రమణతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలత్తుతుంది. పొదిలి రోడ్లను మద్దులూరు రోడ్లను ఆక్రమణ పర్వంతో ప్రజలు సమస్యలు ఎదుర్కోవటంతో పాటు వాహనాల రద్దీ ఎక్కువైంది. సంబంధిత అధికారులు ఆయా సమస్యలను గుర్తించి ట్రాఫిక్కు అంతరాలు కలిగించే ఆక్రమణ తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన విద్యార్థిని రమ్యను సన్మానించిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్

### - ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేత

### - విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయుడికి సన్మానం



**గిద్దలూరు, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పాములపల్లె గ్రామానికి చెందిన నక్క రమ్య సంవిధాన్ దివస్ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపికై రాష్ట్ర హోమ్ మంత్రిగా తన ప్రతిభను చూపి అందరి మన్ననలు పొందింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు చిన్నారి రమ్యకు అభినందనలు తెలిపి ప్రశంస పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గురువారం గిద్దలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి విద్యార్థిని నక్క రమ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. తన ప్రతిభకు ప్రోత్సాహకంగా రూ. 10వేలు అందజేశారు. అదే విధంగా విద్యార్థినీ రమ్య ప్రతిభను గుర్తించి, తనకు అన్నీ విధాలుగా ప్రోత్సాహం అందించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎల్ సగీర్‌ను శాలువా వేసి సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయటంతో పాటు వారిలోని ప్రతిభను గుర్తించి, వారికీ ప్రోత్సాహం అందించటం ద్వారా విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల విద్యాధికారులు పోలా నాగభూషన్ రెడ్డి, నల్లబోతుల అశ్విన్, గిద్దలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, పాలుగుళ్ళ చిన్నశ్రీనివాసరెడ్డి, బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, కో ఆప్షన్ మెంబర్ దమ్మాల జనార్ధన్, స్కూల్స్ కమిటీ చైర్మన్ మోడీ బాలు నాయక్, గిద్దలూరు పట్టణ నాయకులు, అధ్యాపక బృందం, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులపై స్పష్టీకరణ

### - కమిషనర్ డివిఎస్ నారాయణరావు ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ వినతిపత్రం సమర్పణ



**మార్కాపురం, నవంబరు 27, ప్రభాతవార్త :**

మార్కాపురం పురపాలక సంఘ పరిధిలో ఇటీవల ఇంటి పన్నులు పెంపుదల చేయడం మరియు కొత్తగా పన్నులు విధించడం నేపథ్యంలో, పలువురు గృహ యజమానులు తమ అభ్యంతరాలను తెలియజేస్తున్న కారణంగా, మార్కాపురం పట్టణ ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ పురపాలక సంఘ కమిషనర్ డివిఎస్ నారాయణరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఓరుగంటి మల్లిక్ పన్ను పెంపుదల జరిగిన ప్రతి గృహ యజమానికి నోటీసులు అందజేయాలని, తదుపరి వారికి అవసరమైన సలహాలు, సూచనలు స్పష్టంగా తెలియజేయాలని కమిషనర్‌ను కోరినట్లు వెల్లడించారు. దీనిపై స్పందించిన పురపాలక సంఘ కమిషనర్ డివిఎస్ నారాయణరావు ఇటీవల కాలంలో గతంలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌పై అదనంగా నిర్మించిన ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ తదితర అంతస్తులకు మాత్రమే పన్ను పెంపుదల చేయబడిందని, అలాగే కొత్తగా నిర్మాణం చేపట్టిన ఇండ్లకు నూతనంగా పన్నులు విధించబడినట్టు తెలియజేశారు. అలాగే పన్ను సవరణకు సంబంధించి యజమానులకు నోటీసులు అందిన తర్వాత 15 రోజుల్లో జనరల్ రివిజన్ పిటిషన్ (జిఆర్‌పి) దాఖలు చేసే అవకాశం ఉందని, పిటిషన్ స్వీకరించిన అనంతరం 30 రోజుల్లో వారి సమక్షంలో విచారణ జరిపి, ఏవైనా పొరపాట్లు ఉంటే అవి సరిచేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటి పన్ను నిర్ధారణలో ప్లాన్ డివియేషన్, కొలతల్లో తేడా, యూజేజీలో మార్పులు, ఫ్లోర్ వివరాల్లో భిన్నతలు ఉన్నట్లయితే అవి కూడా తనిఖీ చేసి సవరించబడతాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారమే పన్నులు విధించబడుతున్నాయని, ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని సూచించారు. పన్ను నిర్ధారణపై ఎవరైనా ప్రజలకు సందేహాలు, అభ్యంతరాలు ఉన్నట్లయితే, పురపాలక సంఘ కార్యాలయం రెవెన్యూ విభాగాన్ని పనివేళల్లో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కమిషనర్ డివిఎస్ నారాయణరావు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన మార్కాపురం క్రీడాకారులు




**మార్కాపురం, నవంబరు 27, ప్రభాతవార్త :**

69వ ఎస్‌జిఎఫ్ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎస్‌కేవిటి డిగ్రీ కళాశాల, అంబేద్కర్ భవన్‌లో నవంబర్ 23 నుండి 26 వరకు ఘనంగా నిర్వహించబడ్డాయి. అండర్14, అండర్17, అండర్19 బాలురు బాలికల విభాగాల్లో జరిగిన ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొన్న మార్కాపురం ఎంఎస్ స్పోర్ట్ కరాటే స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఎస్‌కే జోయా సిద్ధిక్ అండర్ 14 గర్ల్స్ 50 కేజీ, ఎస్ కే హుస్సేన్ బాష, అండర్ 17 బాయ్స్ -66 కేజీ స్వర్ణ పతకాలు సాధించగా, జవాంగల సాయి భార్గవ్ - అండర్ 17 బాయ్స్ -50 కేజీ,ఎస్ కే మహమ్మద్ షాకీర్ భాష - అండర్ 17 బాయ్స్+82 కేజి, ఎస్ కే రిజ్వానా - అండర్ 14 గర్ల్స్ -56 కేజీ, రజత పతకాలు సాధించారు. స్వర్ణ పతకాలు సాధించిన ఇరువురు విద్యార్థులు రాబోయే జనవరిలో ఇండోర్ మరియు పూణేలో జరగబోయే జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే చాంపియన్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున అర్హత సాధించారు. ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూలు చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాసరెడ్డి (బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్), సీనియర్ ఇన్స్ట్రక్టర్ తోట ప్రసాద్ ((బ్లాక్ బెల్ట్ 6 డాన్)) విద్యార్థులను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడ గెలుపు ధోరణిని కొనసాగించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మల్లారెడ్డిని పరామర్శించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి



**కొమరోలు, నవంబర్ 27, ప్రభాతవార్త :**

మండలంలోని బాధినేని పల్లెకు చెందిన మల్లారెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డిని గురువారం గిద్దలూరు డిజిఆర్ ఆసుపత్రి వద్దకు వెళ్లి పరామర్శించారు. వైద్యులు బిజ్జాల విరాట్ రెడ్డిని అడిగి అనారోగ్యం సమస్య గురించి అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సంగాని ప్రతాప్ రెడ్డి, అనిల్, హర్షవర్ధన్ తదితరులు పరామర్శించారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నూతన ఏటీఎంను ప్రారంభించిన కదిరి పార్ధసారధి



**సీఎస్‌పురం, నవంబర్ 27, ప్రభాతవార్త**

శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు ఏటీఎంను గురువారం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి దంపతులు, తిరుపతి కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు కళాశాలలో ఏర్పాటు చేసిన ఏటీఎం సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏటీఎం ద్వారా నగదు జమ చేయవచ్చును, నగదు తీసుకువచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్ బి.రాఘవేంద్ర, డివిజనల్ మేనేజర్ వై.శ్రీనివాసులు, కే.లీల ప్రతాప్, సీఎస్‌పురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి.సంజయ్ కుమార్, మేనేజర్ జే.సతీష్, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, కళాశా, మునగల వెంకట నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబురావు, ఎన్.నారాయణ, టి.లక్ష్మీనారాయణ, నాయబ్ రసూల్, ఎం.మస్తాన్‌రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, కే.వెంకటాద్రి, చిన్న వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Main tab page 10_Main tab page 10.qxd 11/28/2025 12:24 AM Page 1



## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మైనంపాడు

### - విద్యార్థులను అభినందించిన డీఈఓ కిరణ్ కుమార్

**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22,23,24 తేదీలలో తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించిన సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.గిరి వర్ధన్ ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23,24 వ తేదీల్లో అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన అండర్ 19 రాష్ట్ర స్థాయి హామీ పోటీలలో ప్రకాశం జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మైనంపాడు హైస్కూల్ విద్యార్థి తన్నీరు సాయి శ్రీవాణి, ప్రతిభ కనపరిచి ఏపీ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరిద్దరూ త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు డీవీ ఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన కీడాకారుల్ని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌లను జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమచారి ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను పశు పోషకులు,రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఈఓ ,డిఎల్డిఎ డాక్టర్ బి.మురళీకృష్ణ


**పొన్నలూరు, నవంబరు 26 ప్రభాత వార్త :**



ప్రభుత్వ పథకాలను పశు పోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈఓ, డిఎల్డిఎ డాక్టర్ బి మురళీకృష్ణ, పొన్నలూరు పశు వైద్యాధికారి డాక్టర్ జె శివరామకృష్ణ అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని భోగనంపాడులో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సను నిర్వహించి, పశువులకు తలెత్తే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈఓ, డిఎల్డిఎ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతులకు చేయూతనిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, గ్రామంలో పాల ఉత్పత్తి పెరగడానికి అనుగుణంగా కేవలం 150 రూపాయలకే పడ్డ దూడ పుట్టే విధంగా లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. దానిని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పశు వైద్యాధికారి డాక్టర్ జె శివరామకృష్ణ మాట్లాడుతూ పశువులకు మినీ గోకులం, 100శాతం సబ్సిడీ పై పశుగ్రాసాల పెంపకం, 50శాతం సబ్సిడీపై దాణ, 75శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాల పంపిణీ, 7శాతం వడ్డీతో కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు అందుబాటులో ఉన్నాయని ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని 20గేదెలకు చూడు పరీక్షలు, 25గేదెలకు గర్భ కోశ వ్యాధులకు చికిత్స, 10పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స చేశామన్నారు. 22దూడలకు ఏలిక పాముల మందు తాపించడం,1690 గొర్రెలకు,మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు మరియు లివర్ టానిక్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపాలెం డాక్టర్ పి కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధక సహాయకులు నూర్జహాన్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవస్థానం అయ్యప్ప పీఠం వద్ద అరటి బోదెల మండలపారాధన వైభవం

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



కనిగిరి సాయిబాబా దేవస్థానంలో కొలువై ఉన్న అయ్యప్ప పీఠం వద్ద గురువారం అరటి బోదెల మండపారాధన పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పహారాలు సమర్పించి నైవేద్యాలు అర్పించారు. అనంతరం భజనలు శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామియే శరణమయప్ప అనే నినాదాలతో భక్తులు పరవశించగా కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. అయ్యప్ప మాల ధరించిన స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, సేవా సమితి ప్రతినిధులు పూజా క్యాక్రమాలను పద్ధతిగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల ద్వారా భక్తులందరికి శాంతి, సుఖసంతోషాలు కలగాలని అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా ముగిసింది.

## కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్ర చాయ్ 3.0

### - 2వ వార్డులో ప్రజల సమస్యలపై నేరుగా చర్చ

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేపతున్న చాయ్ 3.0 కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కనిగిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 6.30గంటలకు 2వ వార్డు శివనగర్ కాలనీలో చాయ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్థానిక ప్రజలతో మమేకమై కాలనీలో నెలకొన్న సమస్యలను వినిపించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా చర్చించనున్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలుతదితర మౌలిక సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. కావున ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వార్డు అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని నిర్వాహకులు కోరారు. ప్రజల భాగస్వామ్యంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ముందుకెళ్లడమే 'చాయ్ 3.0' కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

## అభివృద్ధి అజెండాగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనంతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భేటీ

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల మంజూరు, పనుల పురోగతి, దేవాలయాల అభివృద్ధి తదితర అంశాలపై టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పిడతల నెమలయ్య, మోడీ ఆంజనేయులు, పుల్లలచెరువు సత్యనారాయణ, మానం రమేష్, సోమేపల్లి శ్రీనివాసరావు, కూరపాటి నారాయణ స్వామి, మారం శ్రీనివాసరెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, నూగులపాటి శివ కోటేశ్వరరావు, సానే స్బయ్య, గుర్రం బాలకృష్ణ, మానం గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



దర్శిలోని కురిచేడు రోడ్డులో గల ఎన్ఎస్‌పీ కాలువ బ్రిడ్జి కింద 30-40 సంవత్సరాల మధ్య వయసు గల మగ మనిషి శం ఉంది. మగ మనిషి శవం ఉందని దర్శి వీఆర్వో మాదాసు మురళి ఇచ్చిన రిపోర్టు మేరకు దర్శి పోలీసులు కేసు నమోదు చేసుకొని, సదరు మగ మనిషి శవమును దర్శి ప్రభుత్వ ఆసుపత్రి శవాగారము లో ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచడం అయింది. మృతుడిని గుర్తించుటకు ఎటువంటి అనవాళ్ళు గాని, ఒంటిపై ఎటువంటి బట్టలు గాని పుట్టుమచ్చలు ప్రత్యేక గుర్తులు కనిపించడం లేదు. ఎవరైనా తప్పిపోయిన యెడల వారి యొక్క కుటుంబ సభ్యులు దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి శవగారములో ఫ్రీజర్ బాక్స్‌లో ఉన్న మృతుడిని గుర్తించగలరని, లేదా ఎవరైనా మృతుడిని గుర్తించిన యెడల వెంటనే దర్శి పోలీసు వారికి సమాచారం తెలియపచాలన్నారు.

## అసభ్యకర పోస్టులు పెట్టే వ్యక్తిపై ఫిర్యాదు చేసిన కూటమి నాయకులు

**రాచర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త :**



ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులపై వాట్సాప్ గ్రూపులో అసభ్యకరంగా వార్తలు పెట్టే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు గురువారం రాచర్ల ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆయన సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి, మండలంలోని కూటమి నాయకులు, వారి కుటుంబ సభ్యులపై రాచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మల్లెబోయిన వినోద్ కుమార్ వాట్సప్ గ్రూపులో అసభ్యకరంగా పోస్టులు పెట్టి తమను మానసికంగా వేధిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని వారు ఎస్సైకి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ పీ కోటేశ్వరరావు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు కటిక యోగానంద్, కూటమి నాయకులు ఎన్ శ్రీనివాసులు, ఎస్‌టి తహెర్ బాషా, పఠాన్ ఆఫీస్ ఖాన్, ఎస్ కళ్యాణ్ రెడ్డి, డి కాశిరెడ్డి, పి సనావుల్లా ఖాన్, ఎమ్‌వి సాయి తదితరులు ఉన్నారు

## విచారణ చేపట్టిన డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వరరావు

**నాగులుప్పలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి తీరుపై బి.నిడమానూరు హైస్కూల్లో డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర రావు, జీసీడీఓ హేమలతలు గురువారం విచారణ చేపట్టారు. విద్యార్థినులు, గ్రామస్తులను విచారించి వివరాలు సేకరించారు.

**ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదుః**

నాగులుప్పలపాడు మండలం బ్రాహ్మణ నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలను లైంగికంగా వేదించాడని ఆ పాటశాల ఉపాధ్యాయుడు డాక్టర్ బక్కమంతుల వినయ్‌పై నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పాటశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను లైంగికంగా వేదింపులకు గురి చేశాడని పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసుల నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల ఉప వర్గీకరణ చేయడం పట్ల హర్షం

### - సుజన్ మాదిగ

**నాగులుప్పలపాడు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ కులాల ఉద్యోగుల పదోన్నతులలో జీవో ఎంఎస్ 127 ద్వారా ఉప వర్గీకరణ చేస్తూ జీవో చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ తెలియజేశారు. గురువారం ఒంగోలులోని స్థానిక ఎంఎస్‌పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగానే ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీ గ్రూపులుగా వర్గీకరించడం జరిగిందని, దీని ద్వారా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరుగుతుందన్నారు. దీంతో పాటుగా షెడ్యూల్ కులాల ఉద్యోగుల పదోన్నతుల్లో కూడా ఉప వర్గీకరణ చేపడుతున్నామని జీవో చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సుజన్ మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, బందారు సురేష్, పొగడ్త నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రేకుల షెడ్డులోకి దూసుకెళ్లిన లారీ

**బల్లికురవ, నవంబర్ 27, ప్రభాతవార్త**



అద్దంకి నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై గురువారం వేకువ జామున రహదారి పక్కన ఉన్న రేకుల షెడ్డులోకి గూడ్స్ లారీ దూసుకెళ్లిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుండి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ కొప్పెరపాడు సమీపంలో రహదారి పక్కనే ఉన్న షెడ్డులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో దుకాణంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులకు మంత్రి గొట్టిపాటి ఆశీర్వాదం

**బల్లికురవ, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తపాలెం, మల్లాయపాలెం, అంబడిపూడి గురువారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లినీడి గోవిందరావు, పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు కోయి పేరయ్య, దర్శి రామస్వామి, మాలపాటి పోతురాజు, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెలసిన క్రిస్మస్ తారలు - ముందస్తు క్రిస్మస్ సంబరాలు ప్రారంభం

**కొనకనమిట్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని పలు చర్చిల ప్రాంగణాలలో క్రిస్మస్‌కు ముందస్తుగా రంగురంగుల విద్యుత్ దీపాలతో స్టార్‌లను ఏర్పాటు చేశారు. కొనకనమిట్ల షారోన్ తెలుగు బాప్టిస్టు చర్చి, పెద్దారికట్ల ఆర్సీఎం చర్చి ప్రాంగణాలలో వెలుగోండ్రాయినిపల్లి, గొట్లగట్టు, ఎదురాళ్లపాడు చర్చిల వద్ద క్రిస్మస్ తారలను ఏర్పాటు చేశారు. క్రిస్మస్ మాసం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయా గ్రామాల పాస్టర్లు తెలిపారు.

## రైతులు అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

**పుల్లలచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త**



రైతుల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చొరువతో మినీ గోకులం షెడ్డు పుల్లలచెరువు మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో 2.0 లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన అన్నారు. మినీ గోకులం షెడ్లతో పాడి రైతులకు మరింత వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఏపీవో మోషే, మండల కన్వీనర్ పోట్ల గోవిందు, టీడీపీ సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, మేడికొండ లక్ష్మణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని హాజీపురం గ్రామంలో నేడు నిర్వహించే రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల పరిధిలోని కేఎస్ఎస్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కన్వీనర్ యూనిట్ కన్వీనర్, క్లస్టర్ కన్వీనర్, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, మహిళా సంఘం నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు మధ్యాహ్నం 12గంటలకు హాజీపురం గ్రామానికి చేరుకుని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గంజాయి అమ్ముతూ పట్టుబడిన ముగ్గురు అరెస్టు

### - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

### - యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్

**పెద్దదోర్నాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



పెద్దదోర్నాలలో గంజాయి అమ్ముతూ పట్టుబడిన ముగ్గురిని యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్, ఎస్సై వి.మహేష్ గురువారం అరెస్టు చేశారు. గంజాయి విక్రయాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి అమ్ముతూ పట్టుబడిన అరెస్టు అయిన వారిలో పెద్దారవీడు మండలం కలనూతల గ్రామానికి చెందిన పుచ్చకాయల శ్రీను, దోర్నాలకు అడపాల లాలా శ్రీను, సురేష్‌లు ఉన్నారు. యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు దోర్నాల ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నట్లు ఎస్సై వి.మహేష్ కు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి బోడే నాయక్ తాండ క్రాస్ రోడ్డు వద్దకు వెళ్ళగా అక్కడ ముగ్గురు వ్యక్తులు నిలబడి పోలీసుల రాకను గమనించి అడవిలోకి పారిపోతుండగా ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను దోర్నాల తహసీల్దార్ సమక్షంలో తనిఖీ చేయగా గంజాయి ఉంది. గంజాయిని తూకం వేయగా కేజీన్నర గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన గంజాయిని ఎస్సై వి.మహేష్ మరో మరో ఎమ్మార్వో సమక్షంలో సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పుచ్చకాయల శ్రీను, అడపాల లాలా శ్రీను, సురేష్‌ను గంజాయి వివరాలు అడగ్గా వారు చెడు వ్యసనాలకు బానిసలై వారికి డబ్బులు సరిపోక గతంలో వారికి తెలిసిన వ్యక్తి ద్వారా అరకు వద్ద గంజాయి దొరుకుతుందని, వారే అక్కడికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి శ్రీశైలం వెళ్లే దారిలో సాదువులకు అమ్మి డబ్బు సంపాదించాలని దోర్నాల వచ్చి శ్రీశైలం రోడ్డులో ఉండగా వారిని పట్టుకున్నట్లు సీఐ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు ఏవైనా సహించం, యువత ఆరోగ్యం పాడు చేసే గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం, రవాణా, వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువతను పెడదోవ పట్టిస్తున్న మత్తుపదార్థాల నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ చేపట్టామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షిస్తామని సీఐ అజయ్‌కుమార్ హెచ్చరించారు.

## మార్కాపురం జిల్లా ప్రకటనతో గంటవానిపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం - గూడూరి ఎరిక్షన్‌బాబు

**పెద్దదోర్నాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



మార్కాపురంను జిల్లాగా ప్రకటించడంతో పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరింది. కొత్త జిల్లాపై ప్రజల్లో నెలకొన్న ఆనందాన్ని గంటవానిపల్లెలో ఉత్సాహం వెల్లివిరిసింది. గురువారం శంకుస్థాపనకు విచ్చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై చంద్రబాబు నాయుడు జైజై చంద్రబాబునాయుడు అంటూ నినాదాలు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున చేరి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు పశ్చిమ ప్రాంత ప్రజల దశను మార్చే చారిత్రక నిర్ణయం. చంద్రబాబునాయుడు మాట ఇస్తే నిలబెడతాడు. జనాలు కోరిందే చేశారు. కొత్త జిల్లాతో పాలన ప్రజల వద్దకు వస్తుంది. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయి. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో కాలాలుగా ఎదురు చూసిన స్వప్నం నేడు నిజమైంది. వెనుకబడిన ప్రాంత అభివృద్ధి కోసం ఎరిక్షన్‌బాబు చేస్తున్న కృషికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి చేసిన పాలాభిషేకం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూతురైనా,కొడుకైనా ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలి..వెలుగు ఏపిఎం

**కొమరోలు,నవంబర్ 27 ప్రభాతవార్త :**



మహిళలు తమకు కూతురైనా, కొడుకైనా ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించి ఇద్దరినీ సమాన న్యాయం చేయాలని స్థానిక వెలుగు ఏపిఎం విద్యా సాగర్ తెలిపారు. గురువారం కొమరోలు వెలుగు కార్యాలయంలో విఓఏలకు, గ్రూప్ లీడర్లకు నిర్వహించిన నెలవారి సమావేశంలో ఏపిఎం విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నయీ చేతన్ పథకంపై ఆయన మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో ర్యాలీ నిర్వహించి వారందరితో నయీ చేతన్ ప్రతిజ్ఞ చేపించారు. కూతురైనా, కొడుకైనా ఇద్దరికీ పుట్టిన రోజు నిర్వహిస్తామని, కూతురు కొడుకు అనే తారతమ్యం చూపమని, సమాన విద్య, ఎదుగుదల కోసం కూతురు కొడుకు ఇద్దరికీ సమాన అవకాశం కల్పిస్తామని, బాల్యవివాహాలు, బలవంతపు వివాహలను ప్రోత్సహింపమని, గృహ హింసను వ్యతిరేకిస్థామని, మహిళలపై జరిగే ఏ రకమైన హింసనైనా వ్యతిరేకిస్థామని, ఎప్పటికి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసికోమని,కూతురు కొడుకుకు సమాన ఆస్తి హక్కులు కల్పిస్తామని, రాజ్యాంగం ద్వారా అందించబడిన మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు, విధులపై అందరికి అవగాహన కల్పిస్తామని, బలహీనలు మరియు నిరుపేదలకు అండగా ఉంటామని ఆయన హాజరైన మహిళలందరితో ప్రతిజ్ఞ చేపించారు. సమావేశంలో విఓఏలు, ఢ్వాక్రా మహిళలు, అకౌంటెంట్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారమే స్వామిత్వ పథకం

### : ఎంపీడీవో రాజ్‌కుమార్

**త్రిపురాంతకం, ప్రభాతావార్త**



గ్రామాల్లో భూ సమస్యలకు, ప్రభుత్వ పథకాలకు, ఇతరత్రా సమస్యలకు పరిష్కారమే స్వామిత్వ పథకమని ఎంపిడిఓ రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామ సచివాలయంలో ఎంపిడిఓ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వే అఫ్ విలేజెస్, మాపింగ్ విత్ ఇంప్రో వైజడ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్‌లో సర్వే చేసిన వివరాలను (కొలతలు, పేర్లు, హద్దులు, విస్తీర్ణం) ప్రజలకు తెలియజేయడం గ్రామసభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వాటిని సరి చూసుకోవడం, స్వామిత్వ సర్వే డ్రోన్ ద్వారా సర్వే చేసి, పొజిషన్ మ్యాప్‌లు (పిపిమ్‌స్), డేటా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో ఒక ఇంచు కూడా పొరపాటు లేకుండా ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు అన్నీ రికార్డు చేయడం జరిగిందన్నారు. రికార్డు ధృవీకరణ కొలతలు, పేర్లు, ఇతర వివరాలు సరైనవి అయితే అనెక్షర్2లో సంతకం చేయాలని, కొలతల్లో తేడాలు లేదా అభ్యంతరాలు ఉంటే అనెక్షర్3లో సంతకం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయలపల్లి కృపావతి, గ్రామ అభివృద్ధి అధికారి కందుల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ చల్లా జ్యోతి, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని కలిసిన మార్కండేయులు

**చీరాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



మంగళగిరి జనసేన పార్టీ సెంట్రల్ ఆఫీస్ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని చీరాల నియోజకవర్గ వేటపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి తోటి చీరాల నియోజకవర్గ పరిస్థితుల గురించి ఆయనతో మాట్లాడటం జరిగింది. నియోజకవర్గంలో జనసేన పార్టీ చేస్తున్న కార్యక్రమాలు, క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ నాయకులు చేస్తున్న కృషి వారికి వివరించారు.

## 30న ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం

**చీరాల, నవంబర్ 27, ప్రభాతవార్త**

చీరాల రోటరీ క్లబ్, హైదరాబాద్ బంజారాహిల్స్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత రక్త నాళాల(వేరికోస్ వీన్స్) వైద్య శిబిరం ఈనెల 30న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు రోటరీ కమ్యూనిటీ హాల్ నందు జరుగుతుందని రోటరీ ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణలు గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.5వేలు విలువైన రక్త నాళాల సర్జన్ కన్సల్టేషన్ వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును. చీరాల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## ధరణి ఇన్ఫ్రా భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న రవిశంకర్

**నాగులుప్పలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



మారెళ్ళ వివేకానంద ఆహ్వానం మేరకు ఒంగోలులోని వెంకటేశ్వర కాలనీలో ధరణి ఇన్ఫ్రా భూమిపూజ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌తో కలిసి రవివంకర్ గ్రూపు అధినేత ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పాల్గొన్నారు.

28-11Pg5exR_28-11Pg5exR.qxd 11/28/2025 1:30 AM Page 1



# శుద్ధమైన గాలికోసం ఏమని ఆదేశించాలి?

## ఢిల్లీ కాలుష్యంపై సిజెఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కాలుష్యం కారణంగా నగరవాసులు బెంబేలెత్తి పోతున్నారు. రోజురోజుకు గాలి నాణ్యత కోల్పోతున్నది.ఈ నేపథ్యంలో బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ కాలుష్యంపై అత్యవసరంగా కేసు విచారణ జరపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేస్తూ.. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని.. వెంటనే శుద్ధమైన గాలి వచ్చేలా మేం ఏమని ఆదేశించగలమని వ్యాఖ్యానించారు. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు కోర్టులు ఎటువంటి అద్భుతాలు చేయలేవన్నారు. 'ఢిల్లీ కాలుష్య సమస్య ఏమిటి అన్నది అందరికీ తెలుసు. అన్ని కారణాలను గుర్తించాలి. ప్రతి ప్రాంతంలో ఏ పరిష్కా రాలు సాధ్యమో అధ్యయనం చేయాల్సి న అవసరంఉంది. ఢిల్లీలోని వాయు కాలుష్యం నేపథ్యంలో బయటికి వెళ్లడం, వాకింగ్ చేయడం మానేశాను' అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. వచ్చే సోమవారం మరోసారి విచారణ జరుతామని తెలిపారు.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాలి

## 'సుప్రీం' ఘాటు వ్యాఖ్యలు..కేంద్రానికి నాలుగు వారాల గడువు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానెళ్లు ప్రారంభించి.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వింతగా ఉందని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. గురువారం యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంగురించి ప్రశ్నించడంద్వారా యూట్యూబర్ రణవీర్ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. తాను సొంతంగా ఛానెల్‌పెట్టాను. తాను ఎవరికీ జవాబు దారీగాఉండను అనే సంకేతాలువెళ్తున్నాయని.. ఇది సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. సోషల్‌మీడియా కంటెంట్‌నునియంత్రించేలా నిబంధనలు తీసుకురావాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం కేంద్రానికి సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది.



# ఇండొనేసియాలో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.3గా నమోదు

### 28 మంది మృత్యువాత

**జకార్తా, నవంబరు 27:** ఇండోనేసియాలోని సుమత్రా దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం ఆషే ప్రావిన్స్‌కు సమీపంలో భూ ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతున నమోదైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇపట్పికే కొండచరియలు, ఆకస్మిక వరదలతో ఉక్కిరి బిక్కిరి అవుతోన్న ఆ దేశాన్ని ప్రకృతి విపత్తు వణికించింది. సైక్లోన్ సెన్యార్ కారణంగా సుమిత్రా దీవుల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. దాంతో ఇప్పటివరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పదులు సంఖ్యలో ప్రజల ఆచూకీ లభ్యమైంది. ఈ వరదల వల్ల బ్రిడ్జ్ కూలిపోవడంతో పాటు రోడ్లు దెబ్బతిన్నాయి. దాంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు వెల్లడించారు. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌కు సమీపంలో ఉండే ఇండోనేసియా తరచూ భూకంపాలు, సునామీ వంటి విపత్తులను ఎదుర్కొంటోంది.

ఈ రింగ్‌అనేది పసిఫిక్ మహాసముద్ర తీరం వెంట విస్తరించిఉన్న భారీ టెక్టోనిక్ బెల్ట్. ఇక్కడే 90 శాతం భూకంపాలు సంభవిస్తుంటాయి. జపాన్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్, అలస్కాలోని అల్యూటియన్ ద్వీపాలు దీని పరిధిలోకి వస్తాయి.



# చైనాలో రైల్వే కార్మికులపైకి దూసుకెళ్లిన రైలు

## 11 మంది దుర్మరణం.. మరో ఇద్దరికి గాయాలు

**బీజింగ్, నవంబరు 27:** రైలు పట్టాల వద్ద పనిచేస్తున్న రైల్వే కార్మికులపైకి రైలు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 11 మంది కార్మికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైరుతి చైనాలోని యూనాన్ ప్రావిన్స్‌లో ఈ దుర్ఘటన జరిగింది. గురువారం తెల్లవారుజామున 'భూకంప పరికరాల పరీక్ష కోసం ఉపయోగించే' టెస్టింగ్ ట్రైన్ కున్మింగ్‌లోని లుయోయాంగ్ టౌన్ స్టేషన్‌లో ప్రయాణించింది. కాగా, వంపుగా ఉన్న రైలు పట్టాలవద్ద కొందరు కార్మికులు పని చేస్తున్నారు. అయితే ఆ పట్టాలపై ప్రయాణించిన ఆ రైలు వారి మీదకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 11 మంది రైల్వే కార్మికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు చైనాలో దశాబ్దానికి పైగా జరిగిన అత్యంత ఘోర ప్రమాదంగా ఆ దేశ రైల్వే అధికారులు అభివర్ణించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నానికి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

# కుమార్తెను వ్యభిచార కూపంలోకి దింపేందుకు తల్లి యత్నం

**ముంబై, నవంబరు 26:** ముంబై మహానగరంలోని ఘట్‌కోపర్ ప్రాంతంలో ఓ దిగ్భ్రాంతికరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పదో తరగతి చదువుతున్న కుమార్తెను కన్నతల్లే వ్యభిచార కూపంలోకి దించేందుకు ప్రయత్నించింది. పొరుగింటి వ్యక్తితో కలిసి డబ్బుల కోసం తనను వ్యభిచారం చేయాలని బలవంతం చేస్తున్నారంటూ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వ్యభిచారం చేయాలని ఏప్రిల్ నుంచి తన తల్లి, పక్కింటి వ్యక్తి ఒత్తిడి తెస్తున్నారని బాధితురాలు తెలిపింది. డబ్బులు సంపాదించేందుకు ఇదే సరైన మార్గమని చెప్పేవారని బాధిత బాలిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తల్లి నుంచి రోజురోజుకు ఒత్తిడి పెరుగుతుండటంతో తన బాధను స్నేహితురాలితో పంచుకుంది. ఆమె ఇచ్చిన ధైర్యం, ప్రోత్సాహంతో స్కూల్ టీచర్‌కు చెప్పింది. ఈ వేధింపుల తాళలేక ఒకసారి ఇంటి నుంచి పారిపోయి మూడు రోజుల పాటు స్నేహితురాలి ఇంట్లో దాచుకున్నట్లు వివరించింది. తిరిగి ఇంటికి వచ్చాక నిందితులు తనను కొట్టి, బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. బాలిక చెప్పింది విన్న ఉపాధ్యాయురాలు వెంటనే ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యానికి తెలియజేసింది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# హాంకాంగ్ అగ్నిప్రమాదంలో 16వ అంతస్తు నుంచి వ్యక్తిని రక్షించిన సిబ్బంది

**లండన్, నవంబరు 27:** హాంగ్‌కాంగ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. అయితే ఈ పెను విషాదం మధ్య ఓ అద్భుతం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన 24 గంటల తర్వాత ఒకవ్యక్తిని సహాయక సిబ్బంది ప్రాణాలతో కాపాడారు.గురువారం మధ్యాహ్నాం 32 అంతస్తుల ఈ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మంటలు చెలరేగాయి. సుమారు 1,200 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే నిన్న సాయంత్రం 16వ అంతస్తులో చిక్కుకుపోయిన వ్యక్తిని 24 గంటల తర్వాత ప్రాణాలతో బయటకు తీశారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉంది.

# పూర్తి ఆరోగ్యంతో ఇమ్రాన్

## జైలు అధికారులు వెల్లడి



**ఇస్లామాబాద్, నవంబరు 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ జైల్లో మరణించారంటూ సోషల్ మీడియాలో వ్యాపించిన వదంతులపై రావల్పిండిలోని అడియాలా జైలు అధికారులు స్పందించారు. ఆవార్తల్లో ఎలాంటి నిజంలేదని, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని గురు వారం స్పష్టంచేశారు. ఆయన్ను ఎక్కడికీ తరలించలేదని, ప్రస్తుతం తమ వద్దే ఉన్నారని తెలిపారు. జైలు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో, ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి తరలించారనే కథనాల్లో వాస్తవం లేదు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు, అవసర మైన పూర్తి వైద్య సంరక్షణ అందిస్తున్నాం అని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ వదంతులపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ తీవ్రఆందోళన వ్యక్తంచేసింది. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, ఇమ్రాన్‌తో ఆయన కుటుంబ సభ్యుల భేటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ సోదరీమణులను ఆయన్ను కలిసేందుకు అనుమతించకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. తమ సోదరుడిని కలిసేం దుకు అనుమతించకపోవడంతో ఇమ్రాన్ సోదరీ మణులు అలీమా ఖాన్, నూరీన్‌ఖాన్, ఉజ్మాఖాన్ అడియాలా జైలు బయట గంటలతరబడి నిరసన చేపట్టారు. లోపల ఏంజరుగుతోందో ఎవరికితెలుసు? బహుశా ఇమ్రాన్‌ను వేరేచోటుకు తరలించి ఉండవచ్చు. అందుకే మమ్మల్ని కలవనివ్వడం లేదు అని అలీమా ఖాన్ అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో అరాచకపాలననడుస్తోందని ఆమె విమర్శించారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో అధికారం కోల్పోయిన ఇమ్రాన్‌ఖాన్, అవినీతి, ఉగ్రవాదంవంటి పలు కేసుల్లో 2023 ఆగస్టు నుంచి జైలుశిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే.

# అమెరికా ఆంక్షల వేళ రష్యా చమురు భారీగా దిగుమతి

## రోజుకు 1.9 మి.బ్యారెల్స్



**అహ్మదాబాద్, నవంబరు 27:** రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఆపేయాలనే లక్ష్యంతో రష్యా చమురు సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. అలాగే రష్యా సంస్థల నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా తదితర దేశాలపైనా అగ్రరాజ్యం ఆర్థిక ఆంక్షలు పెట్టింది. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపకపోతే, భారత్‌పై 500శాతం సుంకాలు కూడా విధించే అవకాశముందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, నవంబర్ నెలలో భారత్ భారీగా రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంది. రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు రోజుకు సగటున 1.9 మిలియన్ బ్యారెల్స్‌తో రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

గ్లోబల్ రియల్ టైమ్ డేలా అనలిటిక్స్ ప్రొవైడర్ కెప్లర్ నివేదిక ప్రకారం... నవంబర్‌లో ఇప్పటివరకు రష్యా అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారుగా భారత్ నిలిచింది. ఈ నెలలో ఇప్పటిదాకా కార్గోలు సగటున రోజు 1.886 మిలియన్ బ్యారెల్స్ చమురు దిగుమతి చేసుకున్నాయి. అక్టోబరు నెలతో పోలిస్తే 17శాతం పెరిగాయి. 2024లో ఇదే నెలతో పోలిస్తే దాదాపు 6శాతం అధికమయ్యాయి. కొనుగోళ్లు పెరగడంతో భారత్‌కు రష్యన్ చమురు దిగుమతి 5నెలల గరిష్టానికి చేరుకుంది.

నవంబరు 21 నుంచి రష్యా చమురు సంస్థలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై అమెరికా అంక్షలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అంతకుముందే భారీగా క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆంక్షలు అమల్లోకి వచ్చినందున భారత్ చమురు దిగుమతులు తగ్గుముఖం పట్టే అవకాశముంది. అయితే, అది తాత్కాలికంగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది సరఫరా గొలుసులను పునర్ వ్యవస్థీకరించడానికి వీలు కల్పిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వైట్‌హౌస్ సమీపాన కాల్పులు

## ఇద్దరు నేషనల్ గార్డ్ పరిస్థితి విషమం

## నిందితుడు అఫ్ఘాన్ జాతీయుడిగా గుర్తింపు


## ఉగ్రదాడిగా అభివర్ణించిన అధ్యక్షుడు

**వాషింగ్టన్, నవంబరు 27:** వాషింగ్టన్‌లో కాల్పుల కలకలం రేగింది. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌కు సమీపంలో బుధవారం జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని అధికారులుతెలిపారు. బుధవారంమధ్యాహ్నాం వైట్‌హౌస్‌కు కొన్ని బ్లాకుల దూరంలోనే ఈ దాడి జరిగింది. వెస్ట్ వర్జీనియాకు చెందిన నేషనల్ గార్డ్ సైనికులు గస్తీ కాస్తుండగా, ఓ దుండగుడు అకస్మాత్తుగా వారిపై కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనతో భద్రతా దళాలు వెంటనే వైట్‌హౌస్ కాంప్లెక్స్‌ను లాక్‌డౌన్ చేశాయి. కాల్పుల సమయంలో ట్రంప్ ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో క్లబ్‌లో ఉన్నారు. భద్రతా సిబ్బంది జరిపిన ఎదురుకాల్పుల్లో గాయపడిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని 29 ఏళ్ల రెహమానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. ఇతడు 2021లో తాలిబన్లు అధికారం చేపట్టాక ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అమెరికా సైన్యానికి సహాయం చేసిన అఫ్ఘన్లకు ఇచ్చే ప్రత్యేక వీసాపై వచ్చిన ఇతడు, వీసా గడువు ముగిసినా అక్రమంగా దేశంలోనే ఉంటున్నట్లు తెలుస్తోంది.

ఈ ఘటనపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. 'హేయమైన చర్య', 'ఉగ్రవాద దాడి'గా అభివర్ణించారు. భద్రతను కట్టుదిట్టం చేసేందుకు తక్షణమే వాషింగ్టన్‌కు అదనంగా 500 మంది సైనికులను పంపాలని పెంటగాన్‌ను ఆదేశించారు. "సైనికులపై కాల్పులు జరిపిన నిందితుడికి తగిన మూల్యం తప్పదు. మన సైనికులకు, భద్రతా సిబ్బందికి దేవుడు అండగా ఉండాలి" అని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గత బైడెన్ ప్రభుత్వమే నిందితుడిని దేశంలోకి అనుమతించిందని ఆరోపించారు. నరకంలాంటి అఫ్ఘనిస్థాన్ నుంచి అతడినితీసుకొచ్చారని విమర్శించారు. బైడెన్ హయాంలో ఆఫ్ఘన్ నుంచి వచ్చిన శరణార్థులందరి వివరాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. సైనికుల కోసం ప్రార్థించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రజలను కోరారు.

# డాక్టర్ షాహిన్ నా భార్య.. గర్ల్‌ఫ్రెండ్ కాదు..

## 'ఉగ్ర' డాక్టర్ ముజమ్మిల్ వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబర్ 27:** ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసులో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. నిందితురాలు డాక్టర్ షాహిన్ షహిద్ గర్ల్‌ఫ్రెండ్ కాదని, తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ విచారణలో భాగంగా వెల్లడించాడు. 2023లో తమ నిఖా జరిగిందని చెప్పాడు. అల్ ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశం అందుకు వేదికైందని తెలిపాడు. ఈ మేరకు దర్యాప్తు అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2023లో ఆయుధాలు కొనేందుకు ముజమ్మిల్‌కు షాహిన్ రూ.6.5 లక్షలు ఇచ్చిందని, 2024లో బాంబర్ ఉమర్ నబీకి ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు కొనేందుకు రూ.3లక్షలు ఇచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ క్రమంలో ముజమ్మిల్, షాహిన్ బంధం గురించి బయటకు వచ్చింది. దీని ద్వారా షాహిన్‌కు జైషే మహమ్మదు మాడ్యూల్‌తో ఉన్న సంబంధాలు వెల్లడవుతాయా? అనే దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఆ మాడ్యూల్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు సమీకరించుకునేందుకు ఆమె రూ.27 లక్షలు, 28 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. అయితే అది మతపరమైన విరాళమని ఆమె దర్యాప్తులో వెల్లడించినట్లు తెలుస్తోంది. జైషే మహిళా విభాగంలో షాహిన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇప్పటికే వెలుగులోకి వచ్చింది. భారత్ ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబం చిన్నాభిన్నమైంది. ఆ ఉగ్ర సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం కూడా ధ్వంసమైంది. ఈ క్రమంలో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ జమాత్ ఉల్ మొమినాత్ విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ విభాగంలో షాహిన్‌కు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. పాక్‌లోని ఉగ్రవాదుల నుంచి అందుతున్న ఆదేశాలతో భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి, వారి నియామకాలు చేపట్టడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. కాగా నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు వెనుక కుట్ర కోణాలను జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసింది.

# డెంగ్యూకి సింగిల్ డోస్ వ్యాక్సిన్

## ప్రపంచంలోనే తొలిసారి



**న్యూఢిల్లీ, నవంబరు 27:** డెంగినివారణలో ప్రపంచం ఒక చారిత్రక ముందడుగు వేసింది. ప్రపంచంలోనే తొలిసింగిల్‌డోస్‌డెంగీ వ్యాక్సిన్‌కు బ్రెజిల్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా డెంగీ కేసులు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. సావో పాలోలోని ప్రఖ్యాత బుటాంటన్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసిన 'బుటాంటన్ డివీ' అనే ఈ వ్యాక్సిన్‌ను 12 నుంచి 59 ఏళ్ల వయసు వారికి అందించనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డెంగీ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా తీసుకోవాల్సి ఉండగా, ఈ కొత్త వ్యాక్సిన్ ఒక్క డోసుతోనే సరిపోతుంది. బ్రెజిల్‌లో 16,000 మంది వలంటీర్లపై ఎనిమిదేళ్ల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లో ఈ వ్యాక్సిన్ తీవ్రమైన డెంగీపై 91.6 శాతం సమర్థత చూపింది. మనిషిని కుదురు లేకుండా చేసే ఈ వ్యాధి లక్షణాల కారణంగా 'బ్రేక్‌బోన్ ఫీవర్' అని కూడా డెంగీని పిలుస్తారు. ఇది కొన్ని సందర్భాలలో అంతర్గత రక్తస్రావానికి కారణమై ప్రాణాం తకంగాకూడా మారుతుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 1.46కోట్లకేసులు, 12,000 మరణాలు నమోదయ్యాయని, వీటిలో సగం మరణాలు బ్రెజిల్‌లోనే సంభవించాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2026 ద్వితీయార్థంలో సుమారు 30 మిలియన్ల డోసుల వ్యాక్సిన్‌ను అందించేందుకు చైనాకు చెందిన వుసీ బయోలాజికల్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బ్రెజిల్ ఆరోగ్య మంత్రి తెలిపారు.

# సంక్షిప్తంగా..

## డ్రెస్, లిప్‌స్టిక్‌ను నిందించొద్దు: ఐశ్వర్యారాయ్

**ముంబై, నవంబరు 27:** ప్రముఖ బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ సామాజిక సమస్యలపై తన గళాన్ని మరోసారి బలంగా వినిపించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు వేధింపుల (స్ట్రీట్ హరాస్‌మెంట్) ఘటనల్లో బాధితులనే నిందించే ధోరణిపై ఆమె తీవ్రంగా స్పందించారు. "జరిగిన దానికి మీ డ్రెస్సునో, మీరు పెట్టుకున్న లిప్‌స్టిక్‌నో నిందించవద్దు. వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు" అని పేర్కొన్నారు. మహిళలు ఇలాంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, తమ ఆత్మగౌరవాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించుకోవద్దని ఆమె పిలుపునిచ్చారు. "మీ శరీరం, మీ గౌరవం మీ సొంతం. మీ విలువ విషయంలో ఎప్పుడూ రాజీ పడకండి. మీ ఆత్మ విశ్వాసాన్ని ఎప్పుడూ శంకించకండి. మీ గౌరవం కోసం పోరాడండి. వేధింపులు ఎప్పటికీ మీ తప్పు కానే కాదు" అని ఐశ్వర్య స్పష్టం చేశారు.

## ఢిల్లీలో హిమాన్షు భావు ముఠా సభ్యుడి అరెస్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 27:** ఢిల్లీ నగరంలోని ద్వారకలో గురువారం యాంటీ నార్కోటిక్స్ సెల్‌కు, హిమాన్షు భావు గ్యాంగ్‌కు చెందిన అంకిత్‌కు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో అంకిత్ కుడి కాలుకు బులెట్ తగిలింది. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అంకిత్‌ను యాంటీనార్కోటిక్స్ సెల్ అధికారులు అరెస్టు చేశారు. గత నెల చివర్లో రోహిత్ లాంబాపై నలుగురు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. హిమాన్షు భావు గ్యాంగ్ ఈవిషయంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేయగా, ఇద్దరు ప్రధాన షూటర్లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న నిందితులను అంకిత్, దీపక్ లుగా అధికారులు గుర్తించారు.

గురువారం నజాఫ్‌గఢ్‌లోని సాయిబాబా మందిర్ సమీపంలోకి అంకిత్ వస్తున్నట్లు ద్వారకాలోని యాంటీ నార్కోటిక్స్ సెల్ బృందానికి సమాచారం అందింది. దీంతో ఈరోజు ఉదయం 8:00 గంటల సమయంలో అంకిత్ బైక్ పై వస్తుండగా పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. అతను తప్పించుకోవడానికి ప్రయత్నించి పోలీసులపై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ ఓ పోలీసు కానిస్టేబుల్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను తాకింది. ఆత్మరక్షణ కోసం పోలీసులు నిందితుడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయమైంది. ఆ తర్వాత నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ముస్లింలు బిజెపికి ఓటేస్తేనే కేంద్ర కేబినెట్‌లో స్థానం

### కేరళ బిజెపి చీఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

**తిరువనంతపురం, నవంబరు 27:** ముస్లింలు బిజెపికి ఓటేయకపోవడం వల్లే కేంద్ర కేబినెట్‌లో వారికి ప్రాతినిధ్యం లభించడం లేదని కేరళ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కోజికోడ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ముస్లింలు బిజెపికి ఓటు వేస్తేనే ముస్లిం ఎంపిగా ఎన్నికవుతారు. ఎంపి లేనప్పుడు మంత్రి ఎలా ఉంటారు?" అని ఆయన ప్రశ్నించారు.

"బిజెపికి ఓటు వేయడానికి ఇష్టపడనప్పుడు, ప్రాతినిధ్యం ఎలా ఆశిస్తారు?" అని అన్నారు. ముస్లింలు బీజేపీకి ఓటేస్తే, ఆ ప్రాంతం నుంచి ఒక ముస్లిం ఎంపీ ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని, తద్వారా మంత్రి పదవి కూడా దక్కవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం వర్గానికి చెందిన మంత్రులు ఎవరూ లేకపోవడం గమనార్హం. స్వాతంత్రం వచ్చిన తర్వాత కేంద్ర కేబినెట్‌లో ముస్లిం ఎంపీకి స్థానం లభించకపోవడం ఇదే తొలిసారి. 18వ లోక్‌సభలో ఎన్డీయే కూటమి తరఫున ఏ ముస్లిం అభ్యర్థి కూడా గెలవలేదు. గత మోడీ ప్రభుత్వంలో ముక్తార్ అబ్బాస్ నఖ్వీ ఏకైక ముస్లిం మంత్రిగా ఉన్నారు.

## మహిళా ప్రయాణికురాలిపై ఉబెర్ డ్రైవర్ వేధింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశ రాజధాని ఢిల్లీలో ఓ మహిళా ప్రయాణికురాలికి ఉబెర్ డ్రైవర్ నుంచి వేధింపులు ఎదురయ్యాయి. ఆసుపత్రికి బయలుదేరిన తనపై ఉబెర్ డ్రైవర్ దాడి చేశాడని, తన చేతిని మెలిపెట్టాడని బాధిత మహిళ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ సమయంలో పోలీస్ హెల్ప్ లైన్ కానీ ఉబెర్ హెల్ప్ లైన్ నుంచి కానీ తనకు ఎలాంటి సహాయం అందలేదని వాపోయారు. ఎలాగోలా తానే తప్పించుకుని బయటపడ్డానని, డ్రైవర్ దాడిలో తనకు స్వల్ప గాయాలయ్యాయని ఆమె వివరించారు. ఈ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారి చర్చకు దారితీసింది. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.

28-11Pg6exHMNWJQE_28-11Pg6exHMNWJQE.qxd 11/28/2025 1:23 AM Page 1



## పూర్వీకులు మనకు అందించిన వైద్య విధానం యోగా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, నవంబరు 27 (ప్రభాతవార్త) :** రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్ వద్ద గోదావరి జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణ వర్గ్ లో భాగంగా, గోదావరినది తీరాన నిర్వహించిన యోగా కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు యోగా లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం రివర్ బేలో జరిగిన యోగా కార్యక్రమంలో మండలంస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ యోగా మన జీవనవిధానంలో ఒక భాగమని, యోగాను ప్రపంచ దేశాలలో ఒక దినోత్సవం నిర్వహిస్తున్న విషయాన్ని వివరిస్తూ ఇది మన పూర్వీకులు మనకు అందించిన ఒక వైద్య విధానమని పేర్కొన్నారు. యోగాను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వవ్యాప్తం చేసారన్నారని మాధవ్ కొనియాడారు. గోదావరి జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణవర్గలో భాగంగా తొలుత గోదావరి నది తీరాన ఇస్కాన్ టెంపుల్ వద్ద నూతన జెండా స్తూపాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, కేంద్ర భారీ పరిశ్రమల ఉప శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని విచారిస్తున్న సిట్ అధికారులు

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి వచ్చిన సునీల్ రెడ్డికి మద్యం కుంభకోణంలోని పలు అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నలు సంధించారు. మద్యం వ్యవహారంలో సునీల్ రెడ్డి నివాసంతోపాటు అతడి కంపెనీలపై సిట్ అధికారులు దాడులు చేసి.. కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 27వ తేదీన అంటే.. ఈ రోజు విచారణకు హాజరు కావాలంటూ సునీల్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు నర్రెడ్డి సునీల్ రెడ్డి సన్నిహితుడు.జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సిట్ చేత దర్యాప్తు జరుపుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి.. కీలక విషయాలను సిట్ రాబట్టింది. వాటి ఆధారంగా పలువురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో పలువురికి చెందిన రూ.కోట్లాది ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేసింది.

## రాష్ట్రంలో కేన్సర్ రిజిస్ట్రీ, ట్యూమర్ బోర్డు ఏర్పాటుకు కేంద్రం సూచన

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:.** క్యాన్సర్ నియంత్రణ చర్యలకు ఊతమిస్తామన్న కేంద్రం.. రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ మరియు నివారణ దిశగా జరుగుతున్న కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం గురువారం పలు సహాయక చర్యలను ప్రకటించింది. ఢిల్లీలో నేడు జరిగిన ఎన్సీడీ(విడిది) మరియు క్యాన్సర్ కేర్ వర్క్‌షాప్ లో చర్చల సందర్భంగా ఈ నిర్ణయాలను కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ మందుల కొనుగోలులో ఆర్థిక తోడ్పాటుతో పాటు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరికరాల కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం 80 శాతం మేరకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) అందిస్తామని కేంద్రం ప్రకటించినట్లు సౌరభ్ గౌర్ వెల్లడించారు. క్యాన్సర్ వ్యాధి నియంత్రణ మరియు నివారణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల ద్వారా సత్ఫలితాలు సాధించేందుకు రాష్ట్రంలో క్యాన్సర్ రిజిస్ట్రీ మరియు ట్యూమర్ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించిందని, ఈ విషయంలో కూడా కేంద్ర సహాయం అందే అవకాశాలున్నాయని ఆయన వివరించారు.



సిఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఒప్పంద దృశ్యం

## రాపిడోతో రాష్ట్ర పర్యాటక శాఖ జోడీ

### దేశంలోనే తొలిసారిగా డ్రైవర్ కం గైడ్ సేవలు.. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ప్రారంభానికి సన్నాహాలు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అందాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడో సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా డ్రైవర్‌కం గైడ్ విధానాన్ని ఏపీ పర్యాటక శాఖ ఆవిష్కరించింది. సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి మరియు రాపిడో సహవ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి సమక్షంలో ఏపీ ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఇటీవల విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ గురువారం పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎంఓయూ ద్వారా రాపిడోలో మంచి రేటింగ్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసి, వారికి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆతిథ్యం, భద్రతపై వచ్చే నెల నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం కాగా, ప్రపంచవ్యాప్తంగా అరుదైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని ప్రకటనలో పేర్కొన్నారు.త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ఈ సేవలు ప్రారంభించనుంది. రాపిడో యాప్‌లోనే టూరిస్ట్ ఆటోలు/క్యాబ్‌లు, పర్యాటక సర్క్యూట్ల వివరాలు అందు బాటులో ఉంటాయి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కోబ్రాండెడ్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి పర్యాటక సేవలను సులభతరం చేయనుంది. దీనివల్ల క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెక్నాలజీ సాయంతో పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, పర్యాటక రవాణాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు.

## అవమానకర ఉద్యోగ హోదాలకు స్వస్తి

### - గౌరవప్రదమైన హోదా పేర్లు సూచించాలంటూ ప్రభుత్వ ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత కాలానికి అనుగుణంగా లేని... అవమానకరంగా, వివక్ష చూపేలా ఉన్న ఉద్యోగుల హోదాల పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిన స్థానిక సంస్థలు,కార్పొరేషన్లు ఉన్న ఉద్యోగుల హోదాల పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, బోర్డులు,ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే ఫజట్టర్, చౌకీదార్, మసాల్చి, స్కావెంజర్, స్వీపర్ కంచౌకీదార్, హెల్పర్, అటెండర్, ప్లంబర్, ట్రైనర్, క్లీనర్, బట్లర్,దోభీ, మాలి,గేట్ కీపర్, ప్యాకర్, బోయ్,జూనియర్ వాచ్‌మెన్, హెడ్ యానిమల్ కీపర్,బ్లాక్‌స్మిగ్, బుకింగ్ క్లర్క్, లేబరర్ తదితర పేర్లు ఉన్నాయి. ఉద్యోగుల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం,సుప్రీంకోరుట తీర్పులను అనుసరించి అందరికి గౌరవంగా జీవించే హక్కు ఉన్నందున,ప్రభుత్వ నియామకాల్లో ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగ విలువలకు, ఆధునిక పరిపాలన సూత్రాలకు విరుద్ధమని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకనుగుణంగా గౌరవప్రదమైన కొత్త హోదా పేర్లు సూచిస్తూ వారం రోజుల్లో సంబంధిత శాఖలు పంపాలని పేర్కొంది. అన్ని శాఖల ప్రతిపాదనలు క్రోడీకరించి రాష్ట్రప్రభుత్వ బిజినెస్ రూల్స్ 2018 ప్రకారం మొత్తం పేర్ల మారుప ప్రక్రియను,నాలుగు వారాల్లో పూర్తి చేయాలని సిఎస్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు : మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, నవంబర్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 202223 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 202324లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు. 75 కిలోల బస్తాకు 1792 రూపాయల మద్దతు ధర తాము ఇస్తామని ప్రకటిచారు. 30 వ తేదీ వరకు ఏపీలో వర్షాలు లేవని.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దళారులు చేసే మోసాలు నమ్మవద్దని.. వారిని తరిమికొట్టాలని రైతులను కోరారు. 24 వేల ట్రక్స్.. ధాన్యం తరలింపుకు జీపీయస్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు.

## పలాసలో రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల మృతి

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 27 ప్రభాతవార్త** పలాస మండలం గరుడఖండి గ్రామ సమీప పాత జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ఘటన స్థలంలో మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యారు. కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పలాస ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చేసిన ప్రాథమిక ధర్యాప్తు ప్రకారం మృతులు పాతపట్నం మండలం సరళి గ్రామానికి చెందిన తలగాపు భీమారావు, తలగాపు వేణుగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన యువకుడు సుశాంత్ (23) ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా ఆర్ ద్రమగిరి బ్లాక్ దేరబా గ్రామానికి చెందిన యువకునిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమల సమాచారం

### స్వామివారి ఆశీస్సులందుకున్నాం - తెలంగాణ జడ్జి నగేశ్‌బీమపాక

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ నగేశ్ బీమపాక తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



### యాంకర్ శివజ్యోతిపై చర్యలు లేవు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శనార్థం క్యూలైన్లో ఉన్న యాంకర్ శివజ్యోతి అన్నప్రసాదాలపై కాస్ట్లీ బిక్షగాళ్ళనే వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై టిటిడి తప్పుపడుతూ ఆమెపై చర్యలకు ఉపక్రమించేలా చూసింది. అయితే ఏకంగా ఆమె ఆధార్‌కార్డును తిరుమల దర్శనాలకు నిషేధం విధించిందనే పుకార్లు టిటిడి ఖండించింది. ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపింది.

### గొంతుకోసుకుని తిరుమలలో అన్యమతస్తుడు ఆత్మహత్యాయత్నం

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** చాకుతో గొంతు,కడుపుపై కోసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులు,స్థానికుల సంచారం ఉండే ఆర్‌బి సెంటర్‌సమీపంలో జరిగింది. మానసికంగా బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అతను ఒక్కసారిగా చాకుతో గొంతు కోసుకున్నాడు. ఆ తరువాత కడుపులోకి గుచ్చుకున్నాడు. దీంతో పొట్టలోని మొత్తం బయటపడింది. పదునైనా చాకుతో ఈ దారుణానికి ఒడిగట్టాడు. అతని కుడిచేతిపై అన్యమతంకు సంబంధించి గుర్తు (శిలువ)ఉన్న పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో తిరుమల 2టౌన్ పోలీసులుఅక్కడకు చేరుకుని అతనిని తొలుత అశ్వినీ ఆస్పత్రికి ఆ తరువాత తిరుపతి రుయాకు తరలించారు. అయితే అతని వద్ద ఎలాంటి వివరాలు, ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. కుటుంబసమస్యలుగానీ, మానసికంగా ఇలా చేసుకునిఉంటాడనేది పోలీసులు సమాచారం.

## మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరుకానున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా

### - ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో గుంటూరు శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్న మూడవ వ ప్రపంచ తెలుగు మహా సభలకు భారత సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ హాజరు కానున్నారని, వారిని ఢిల్లీ లో వారి గృహంలో కలసి ఆహ్వానించామని, వారు 3 జనవరి 2026 తెలుగు మహా సభల ప్రారంభోత్సవానికి వారు సతీ సమేతంగా హాజరు కానున్నట్లు వారు తెలిపారని పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషను అజరామరం చేయడానికి అన్ని సంస్థలు కలిసిపని చేయాలని, సంస్థా గతమైన వ్యవస్థను ఏర్పరచుకొని మాతృభాష తెలుగును ఉద్యమ స్ఫూర్తిగా రాబోయే తరాల వారికి అందించేటట్లు అందరూ పని చేయాలని జస్టిస్ శ్రీ నరసింహ్ అభిప్రాయ పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## ప్రభుత్వ కార్యక్రమాల కార్యాచరణపై కలెక్టర్లకు సిఎస్ కీలకాదేశాలు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆర్టీజిఎస్,పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేసరాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, అంశాలపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఎపి సచివాలయం నుండి వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈసమావేశంలో ముందుగా ధాన్యం సేకరణపై సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో దక్షిణ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి,కడప జిల్లాలు సహా మిగతా కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున కలెక్టర్లు ఎక్కడా ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనిపై రైతులను అప్రమత్తం చేసి ఎక్కడా ధాన్యం తడవకుండా చూడాలని చెప్పారు.ధాన్యం తడిసి పోయి మాయిశ్చర్ శాతం పెరిగిందనే ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు.ఈకారణంతో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని బయట విక్రయించినట్టు ఫిర్యాదులు వస్తే సంబంధిత జాయింట్ కలెక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎస్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మిగతా అజెండా అంశాలపై సమీక్షి స్తున్నారు. ఈసమావేశంలో సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శి యం.యం.నాయక్,ఐఅండ్పిఆర్ డైరెక్టర్ కెఎస్ విశ్వనాధన్, ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ గోవింద రావు తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,సియం కార్యదర్శి ఎవి రాజమోళి,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు, వివిధ జిల్లాల కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భార్యని చంపిన భర్తకు జీవిత కాల జైలుశిక్ష

### ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, నవంబర్ 27 ప్రభాతవార్త:** భార్యను హతమార్చిన కేసులో ముద్దాయి (జీరు వెంకట రమణ)కి శ్రీకాకుళం మొదటవ అదనపు న్యాయస్థానం జడ్జి పి.భాస్కరరావు జీవిత ఖైదు శిక్షను విధించారని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కర్ణపు నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీరు వెంకట రమణ తన భార్య జీరు రమణమ్మ (24) వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఒక సంవత్సరంగా ఆమె తన కన్న వారి ఇంటిలో నివసిస్తుంది. అనంతరం వెంకటరమణ తండ్రి మరణంతో, అంత్యక్రియల నిమిత్తం భార్య జీరు రమణమ్మ ఇంటికి వచ్చినది. అదే రోజున సాయంత్రం 17.30 గంటలకు బాణం గ్రామంలోని వెంకటరమణ ఇంటి వద్ద వెంకటరమణ మరియు రమణమ్మల మధ్య వాగ్వాదం జరిగి, ఆమె 'తనతో కలిసి ఉండను' అని స్పష్టం చేయడంతో, ఆగ్రహంతో ముద్దాయి పదునైన కత్తితో ఆమె మెడపై విచక్షణా రహితంగా దాడి చేయగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అధికారి అయిన అప్పటి సిఐ, జేఆర్‌పురం సర్కిల్ వై.రామకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. తరువాత ముద్దాయి బెయిల్‌పై విడుదలై కొన్ని వాయిదాలకు హాజరై, అనంతరం గత ఐదేళ్లుగా కోర్టుకు హాజరు కాకపోవడంతో జిల్లా మొదటి అదనపు జడ్జి కోర్టు శ్రీకాకుళం వారు ముద్దాయిపై నాన్ బెయిల్‌బుల్ వారంట్ జారీ చేశారు. శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సూచనలు మేరకు ఆందోళన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ముద్దాయి ఉన్నచోట విచారణ జరిపి, గుంటూరు పట్టణంలో అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తదుపరి కోర్టు కేసును త్వరితగతిన విచారణ కోసం ట్రయల్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఆమదాలవలస సర్కిల్ మరియు ఎస్సై, పొందూరు పోలీస్ స్టేషన్ వారు సమన్వయంతో సాక్షులను పక్కాగా హాజరుపరిచారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కింజరాపు శ్రీనివాసరావు వాదనలు వినిపించగా, కోర్టు ట్రయల్‌ను వేగవంతంగా పూర్తి చేసింది. తీర్పు ప్రకారం ముద్దాయిపై నేరాలు పూర్తిగా రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ, సెక్షన్ 498-ఎ ఐపీసీ క్రింద జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.2,000/ జరిమానా విధిస్తూ, గురువారం మొదటి అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు తీర్పు వెలువరించారు. జిల్లాలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇలాంటి కేసుల్లో చట్టపరమైన చర్యలను వేగవంతం చేసేందుకు పోలీసులు కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు :మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధికి బాసటగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం నాడు తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ ట్రాన్స్ కో, ఏపీఎస్పీడీసీఎల్ కు చెందిన ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, తయారీ యూనిట్ల విస్తరణ, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో... పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న పరిశ్రమలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా ముఖ్యమైన విద్యుత్ ను అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమలతో పాటు గృహ వినియోగదారులు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ సంస్థలు ముందుగానే సిద్ధం కావాలని ఆయన సూచించారు. భవిష్యత్‌లో పెరుగనున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఉండేందుకు 132 కేవీ, 220 కేవీ, 400 కేవీ సామర్థ్యాలతో 29 కొత్త ఉప కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ ఉప కేంద్రాలు గ్రిడ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు కీలకంగా నిలుస్తాయని ఆశాభావంవ్యక్తం చేశారు.

## విజయవాడ జిజిహెచ్‌లో కేన్సర్ లీనాక్ పరికరం ఏర్పాటు : మంత్రి సత్యకుమార్‌యాదవ్

**నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ సర్వజనాస్పత్రి (జీజీహెచ్) లో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన లినాక్ పరికరం ఏర్పాటుకు అన్ని స్థాయిల్లో కృషి జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి,హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేసారు.ఆస్పత్రిలో సేవల వినియోగం బాగా పెరిగిందన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో విజయవాడ లోక్ సభ సభ్యులు కేశినేని శివనాథ్, నగర ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావులతో మంత్రి సత్యకుమార్ గురువారం ప్రత్యేకంగా సమావేశమై విజయవాడలోని జీజీహెచ్ అభివృద్ధి గురించి చర్చించారు.విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో క్యాన్సర్ వైద్య సేవలు మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా లీనాక్ (లీనియర్ యాక్సిలరేటర్) పరికరాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ ఉన్నతాదికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న సత్యకుమార్‌తో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ క్యాన్సర్ వెద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. విజయవాడ జీజీహెచ్లో లినాక్ ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి (సామాజిక బాధ్యత) ఆర్థిక సహకారం అందేందుకు ఉన్న మార్గాలను పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చర్చల్లో పాల్గొన్న డైరెక్టరేటు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు.



విజయవాడ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి సత్యకుమార్

## రైతుల కోసం కార్యక్రమం కూటమి చేపట్టిన డ్రామా: డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 27 ప్రభాతవార్త : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతుల కోసం కార్యక్రమం ఒక పెద్ద డ్రామా షో అని పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. స్థానిక గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన




ఈ రెండు సంవత్సరాలలో రైతులకు ఏమి చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం రైతన్న కోసం పేరుతో రైతుల ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించడం హాస్యాస్పదమన్నారు. పండించిన ఏ పంటకు ఈ ప్రభుత్వ హయాంలో గిట్టుబాటు ధర లేదని అరటి, మామిడి పంటలను కొనేనాథుడు లేక రైతులు రోడ్ల మీద పడేసే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో మొక్కజొన్న పంటకు 2,200 కొనుగోలు ధర లభిస్తే ప్రస్తుతం కేవలం 1600 తో సరిపెట్టుకునే పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్రంతో పని లేకుండా 20,000 ఇస్తామన్న ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో కేవలం 10000 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. తక్షణమే నరసరావుపేట మార్కెట్ యార్డ్ లో సీసీ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మొందా తుఫాను లో పల్నాడు జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి 55 ఎకరాల పత్తి పంట నష్టం జరిగిందని అంచనా పంపిస్తే, ఈ ప్రభుత్వం తిరిగి లాం వ్యవసాయ శాస్త్రవేత్తలతో పరిశీలన చేయించిఒక్క ఎకరా కూడా పంట నష్టం జరగలేదని, కేవలం 3000 హెక్టార్లు మాత్రమే నష్టం జరిగిందని ప్రకటించిన అన్నారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో కనీసం ఈ ప్రభుత్వం ఎన్యుమరేషన్ కూడా చేయలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఒక డ్రామా, రాజధాని నిర్మాణం పేరుతో ఒక డ్రామా ఆడుతూ ఇప్పుడు రైతన్న కోసం పేరుతో రైతాంగాన్ని మోసం చేసే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. కేవలం నాలుగు వేల ఎకరాల పత్తి పంటకు తప్ప మిగతా ఏ పంటకు డ్యామేజ్ కాలేదని ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. రైతన్న కోసం పేరుతో ఒక కంటి తుడుపు కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం నిర్వహిస్తూ రైతులను తిరిగి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డి మొన్న పులివెందులలోని అరటి తోటలు పరిశీలించి మా ప్రభుత్వం వచ్చాక న్యాయం చేస్తామని తెలియజేశారన్నారు. రైతులను ఆదుకునేది కేవలం వైసీపీనే అని తెలిపారు.

## ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ 57వ వార్షికోత్సవం




గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : దేశంలో ప్రముఖ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ సంస్థ ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ స్థాపించి 56 సంవత్సరాలు పూర్తి చేసుకొని 57వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా గురువారం ఆ కంపెనీ ప్రతినిధులు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం, ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఏరీస్ కంపెనీ ఉత్పత్తులు వినియోగించే పొలాల్లో అధిక దిగుబడి వస్తుందని, రైతు సుభిక్షంగా ఉండడమే కంపెనీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అమరయ్య, రాజేష్, శ్రీనివాసరావు, రామిరెడ్డి, వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.

## బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారులు



గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గురువారం పట్టణ సీఐ భాస్కర్, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శేషరెడ్డిలు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడు బ్రేకర్లు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## పాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్లపై సమీక్షా సమావేశం

గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : పట్టణంలో ఈనెల 30 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలపై గురువారం ఆర్డీవో మురళీకృష్ణ తన కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా



ఏర్పాట్లు చేయాలన్నారు. శానిటేషన్, శాంతి భద్రతలను కాపాడడం, అల్లర్లు చెలరేగకుండా చూడడం వంటి వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో డీఎస్పీ జగదీష్, తహసీల్దార్ దుర్గేష్, సీఐ భాస్కర్, ఏవో పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి దేవస్థాన కళ్యాణ మండపంకు శంకుస్థాపన



గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమ హేశ్వరపురంలో పల్నాడు తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన జరిపారు. ఈ కార్యక్రమంలో పోలు పవన్మయి వీరారెడ్డి, ఇష్టకామారెడ్డి, పోలా సతీష్, తెట్టా ప్రసాద్ మాష్టార్ దంపతులచే వేద పండితులు పూజా కార్యక్రమాల్ని నిర్వహించి శంకుస్థాపన జరిపించారు.

## చేనేత హస్తకళ ప్రదర్శన



గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా స్థానిక కారంపూడి రోడ్డులో గల శ్రీనివాస ఫంక్షన్ హాలులో చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలను గురువారం సీఐ భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ ప్రదర్శన డిసెంబరు 11వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకుడు రంగస్వామి తెలిపారు.

## వెంకట నరసయ్య హత్య కేసులో నిందితులకు యావజ్జీవం


గురజాల, నవంబరు 27 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేటసన్నిగండ్లలో 2016 జూలై 19వ తేదీన జరిగిన చప్పిడి వెంకట నరసయ్య హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ పదో అదనపు జిల్లా జడ్జి ప్రియదర్శిని గురువారం తీర్పును వెలువరించారు. పేటసన్నిగండ్ల గ్రామానికి చెందిన చప్పిడి వెంకటేశ్వర్లు తన కుమారుడు వెంకటనరసయ్య, కుమార్తె ఆదిలక్ష్మి, కూలి యేసురత్నంతో కలిసి 2016 జూలై 19వ తేదీన తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్నారు. అదే సమయంలో వెంకటేశ్వర్లు అన్న మల్లయ్య కుమారులు చప్పిడి అంజయ్య, శంకర్, నరసింహారావు, అయ్యప్పలు తమ ట్రాక్టర్‌లో ఆ పొలానికి వెళ్లి గొడ్డలి, వేట కొడవళ్లతో వెంకటనరసయ్యపై విచక్షణా రహితంగా దాడి చేసి హతమార్చారు. అడ్డుకోబోయిన వెంకటేశ్వర్లు వీపుపై వేటకొడవలితో దాడి చేసి గాయపరిచారు. గాయాలపాలైన వెంకటేశ్వర్లు గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి కారంపూడి ఎస్ఐ నారాయణస్వామి కేసు నమోదు



చేశారు. గురజాల సీఐ అలహరి శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేసి 2016 ఆగస్టు 8వ తేదీన నిందితులను అరెస్ట్ చేశారు. ఈనెల 17వ తేదీన పేటసన్నిగండ్ల గ్రామ శివారులోని ఎన్ఎస్‌పీ కాలువలో పడి నాలుగో నిందితుడైన అయ్యప్ప మృతిచెందారు. దీంతో మిగిలిన ముగ్గురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 1000 జరిమానాతోపాటు రెండో నిందితునికి పదేళ్ల జైలు శిక్ష రూ. 500 జరిమానా విధిస్తూ పదో అదనపు జిల్లా జడ్జి జి ప్రియదర్శిని గురువారం తీర్పును వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కందిమళ్ల నాగరాజు వ్యవహరించారు.

## ఎస్ఆర్ఎంలో అధునాతన ఆసుపత్రి

మంగళగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త : ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో అధునాతన సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ సెంటర్ ( ఆస్పత్రి )ను గురువారం వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు ఉద్యోగులకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఐదుగురు వైద్యులను ఏర్పాటు చేశారు. పీడియాట్రీషియన్ తో పాటు ఐదుగురు వైద్యులు నిత్యం అందుబాటులో వైద్య సేవలు అందించనున్నారని వైస్ ఛాన్సర్ సతీష్



కుమార్ పేర్కొన్నారు ఏడుగురు శిక్షణ పొందిన నర్సింగ్ ఉద్యోగులు కూడా అత్యవసర వైద్య సేవలను అందించనున్నారని పేర్కొన్నారు ఇప్పటివరకు రెండు పడకల ఆసుపత్రిగా ఉన్న మెడికల్ సెంటర్ ను ఎనిమిది పడకల ఆసుపత్రిగా విస్తరించినట్లు పేర్కొన్నారు సాధ్యమైనంత మేరకు యూనివర్సిటీ ఆసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఉన్నామని వైద్యులు పేర్కొన్నారు ఎక్స్ రే, స్కానింగ్లు, స్పెషలిస్టుల వైద్య పరీక్షల కోసం ఎయిమ్స్ ఎన్నారై ఆస్పత్రుల సహకారం తీసుకుంటామని వైద్యులు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ గురుప్రీత్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వరగానిలో రైతన్న మీకోసం ...

పెదనందిపాడు నవంబర్ 27(ప్రభాతవార్త) రైతులకు మేలు చేయడానికి సాగునీటి పొదుపు,డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవడం, అగ్రిటెక్ టెక్నాలజీ ని వాడుకోవడం, ఫుడ్ ప్రాసెసింగ్ అదేవిధంగా పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటివే కాకుండా ఇంకా రైతులకు మేలు చేయడానికి వారు అవసరమైనటువంటి టెక్నాలజీని అందించడానికి ఏమేమి అవసరం అవుతాయో తెలుసుకోవడానికి ఈ హౌస్ హోల్డ్ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం పద్మావతి అన్నారు. గురువారం వరగాని లో మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన.రైతున్న మీకోసం కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి పాల్గొన్నారు. అనంతరం సబ్సిడీ శనగ విత్తనాలును రైతుల కు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోపూరి వెంకటప్పయ్య. పలు రైతులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఆత్మకూరు సెంటర్ లో ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

మంగళగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు సెంటర్ లో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్



కోటేశ్వరరావు విగ్రహాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా ఆత్మకూరు సెంటర్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ వేడుకకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు తాటి వెంకట్రావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, మాదాల సునీల, నన్నపనేని నాగేశ్వరరావు, కొమ్మా లవ్ కుమార్, టి.ఏసు రత్నం, టి.ఏసుదాస్, టి.యేసోబు, టి.పన్నయ్యతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మంగళగిరిలో నూర్ మస్జీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

మంగళగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త : మతం ఏదైనా మానవత్వం ముఖ్యమని, భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆర్టీసీ డిపో వద్ద పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన నూర్ మస్జీద్ ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజలకు సేవ చేసే అవకాశం



నాకు దక్కింది. నాకున్న అవకాశాల మేరకు సేవ చేస్తున్నా. సీఎం చంద్రబాబునాయుడు గారికి రాష్ట్రానికి సేవ చేసే అవకాశం దక్కింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు. కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించాలి. సమాజంలో ఇంకా పేదరికం ఉంది. పేదరికంలో ఉన్నవారిని అందులో నుంచి బయటకు తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హాజీ షేక్ నాగుల్ మీరా, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, మసీదు కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ, మహమ్మద్ ఫిరోజ్, షేక్ సౌఖత్ అలీ, షాహిద్ అలీ, జాఫర్, నజీర్, ఆసిఫ్, అబ్దుల్లా కుట్టి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో మోడల్ లైబ్రరీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త : అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. మంగళగిరి పట్టణం శివాలయం వద్ద రూ.1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్



ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. లైబ్రరీ ఆధునీకరణకు సీఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ.90 లక్షలు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్(తిశిగిళీ) రూ.42 లక్షలు, నోవో(వివీజువీ) ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 లక్షలు అందించారు. లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో పిల్లల కోసం రీడింగ్ రూమ్, ప్లే ఏరియా, వివిధ దిన పత్రికలు, వార, మాసపత్రికలు అందుబాటులో వుండేవిధంగా రూమ్, బుక్ రీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రీడింగ్ ఏరియా, పబ్లిక్ రీడింగ్ ఏరియా, ఫలహారశాలతో పాటు మొదటి అంతస్తులో రెండు టీచింగ్ హాల్స్, స్టడీ రూమ్, నైపుణ్యంతో పాటు పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారికోసం రీడింగ్ ఏరియా, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ రీసోర్స్ సెంటర్ ను ఏర్పాటుచేశారు.

**లైబ్రరీ కోసం ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగిన మంత్రి లోకేష్**

మోడల్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. లైబ్రరీ మొత్తం కలియతిరిగి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జీవ ధ్వజ సంప్రోక్షణ



పొన్నూరు, నవంబరు 27,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్దిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న దశావతారాముల దేవాలయాలనికి సంబంధించిన జీవ ధ్వజస్తంభ సంప్రోక్షణ కార్యక్రమం గురువారం అత్యంత భక్తిశ్రద్దలతో జరిగింది.పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన దాతలు తాడేపల్లి సత్యమూర్తి-నందిని దంపతులచే అర్చకస్వాములు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్, సిబ్బంది, పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తి గౌరవప్రదమైనది-ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 27,ప్రభాతవార్త: న్యాయవాద వృత్తి చాలా గౌరవప్రదమైందని, పేదలకు న్యాయం అందేవిధంగా న్యాయవాదులు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



కోరారు. స్థానిక షరాఫ్ బజారులో న్యాయవాది జొన్నకూటి లక్ష్మీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన లా హౌస్‌ను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఉన్నటువంటి వారు పేద ప్రజలకు సరైన న్యాయం అందవిధంగా చూడాలన్నారు. కక్షిదారులకు నమ్మకం కలిగే విధంగా కేసులను వాదించి న్యాయాన్ని బ్రతికించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వట్టికూటి లీలాప్రసాద్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది తూమాటి రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మగ్బుల్‌బేగ్, జిఎస్ రాయెల్,టిడిపి నాయకులు ఫిరోజ్‌ఖాన్, షేక్ బాబ్జి, మహమ్మద్ గౌస్, లక్ష్మణమూర్తి, అలీషా, వైకాపా నాయకులు నన్నపనేని అంకినీడు చౌదరి, షేక్ షఫాయితుల్లా, బోయిన శివనాగరాజు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము) తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పిబిఎస్ ప్రారంభం

పొన్నూరు, నవంబరు 27,ప్రభాతవార్త: నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి, ఉద్యోగ కల్పన కోసం ప్రాజెక్టు పిబిఎస్(పే బ్యాక్ టు సొసైటీ) ప్రాజెక్టును ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5గంటలకు ప్రారంభిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ నాయకులు ఆకుల సాంబశివరావు, ఎస్.ఆంజనేయులునాయుడు తెలిపారు. లయన్స్‌క్లబ్ పొన్నూరు, లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ, లయన్స్‌క్లబ్ ఫ్రెండ్లీ వాకర్స్, ఎన్నారై తెలుగు పేరెంట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆకురాతి గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు ప్రారంభించడం జరుగుతుంద



న్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా, మండల కేంద్రాలలో స్వచ్ఛందంగా ఆఫీసు నిర్వహించగల రిటైర్డ్ ఉద్యోగులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. లయన్స్‌క్లబ్ నాయకులు, సభ్యులు, నిరుద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రాజెక్టుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో ఆకురాతి మురళీకృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడవల్లికి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

పొన్నూరు, నవంబరు 27,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత భూషణ్ అవార్డుల్లో భాగంగా పట్టణానికి చెందిన పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గూడవల్లి గంగాధర్‌కు అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్




నేషనల్ ఎక్సలెన్స అవార్డును అందజేసింది.ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అతిథులు చేతుల మీదుగా అందుకున్నారు. సోషల్ సర్వీసెస్ కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ విధంగా జాతీయస్థాయి అవార్డు అందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని గంగాధర్ అన్నారు. పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా గూడవల్లి గంగాధర్‌ను పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట, నవంబర్ 27 ప్రభాతవార్త : నరసరావుపేట పాలపాడు రోడ్డులో ఉన్న కృష్ణవేణి కళాశాల క్రీడా ప్రాంగణంలో బేతేలు ప్రార్ధన మందిరం చేపట్టిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కృష్ణవేణి కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సంఘ సభ్యులతో పాటు అనేక మంది భక్తుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు



చదలవాడ అరవింద బాబు ప్రధాన అతిథిగా వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేతేలు ప్రార్ధన మందిరం నిర్వాహకులు, క్రైస్తవ సంఘ సభ్యులు ఈ కార్యక్రమానికి తమ సహకారానికి కారణమైన అందరినీ అభినందించారు. సెమీ క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సంఘంలో యేసు క్రీస్తు జన్మ దినోత్సవానికి ముందుగా ఆచరించే ప్రత్యేక కార్యక్రమం. క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొట్ట కిరణ్, కడియాల తాండవ కృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకాశమంత అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది: ఎంపీ

మాచర్ల, నవంబరు 27 ప్రభాతవార్త: ఆకాశమంత అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉద్ఘాటించారు. గురువారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డు ప్రధాన ద్వారం ముందు భాగంలో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాలకు సంబంధించిన ఇన్నర్ బైపాస్ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ లావు, స్థానిక ఎమ్మెల్యే





జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు భూమపూజ చేశారు. రూ.54.09 కోట్ల నిధులతో నిర్మించనున్న ఈ రోడ్లకు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభావేదికపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో అమలు చేస్తున్న అనేక అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీల మేరకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీ లావు వివరించారు. పార్లమెంటు పరిధిలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా పుంజుకుంటేనే ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పార్లమెంటు పరిధిలో ఇప్పటికే వేల కోట్లతో దాదాపు 231 కి.మీ. మేర నూతన హైవే రోడ్లను నిర్మించామన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తిచేసే వరకు విశ్రమించేది లేదన్నారు. త్వరలో అన్ని అనుమతులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ముగించుకుని పనులను పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.1200 కోట్లత జల్‌జీవన్ మిషన్, రూ.124 కోట్లతో అమృత్ పథకాల పనులకు త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.

**అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యం: ఎమ్మెల్యే జూలకంటి**

ప్రాంతీయంగా అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యమని సీఎం చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఆ ప్రశాంతతను పాడు చేసేందుకే వైసీపీ అలజడులు సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన 15 ఏళ్లుగా మాచర్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల హామీ కార్యరూపం దాల్చిందన్నారు. పట్టణ చరిత్రలో రూ.54.09 కోట్లతో రోడ్డు విస్తరణ జరగడం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ లిక్కర్‌ను మాచర్లకు తీసుకొచ్చి అమ్మకాలు జరిపి ఆదాయానికి గండికొడుతున్న ఏ ఒక్క వైసీపీ అక్రమార్కులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఆర్అండ్‌బీ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా ఆశ్రమాలకు సరుకుల పంపిణీ

మాచర్ల, నవంబరు 27 ప్రభాతవార్త: మాచర్ల వివేకానంద సేవాశ్రమం, శ్రీనివాస మహల్‌పక్కన గల ఆశ్రమం, ఆత్మకూరు గ్రామంలోని వృద్ధాశ్రమంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి స్వామి వివేకానంద సేవాశ్రమం



అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడఉతూ చిన్నారులు చిన్నతనం నుంచే సేవాకార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని కూడబెట్టి సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇలాంటి వారే బాధ్యత కలిగిన పౌరుగులగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జానకి రామిరెడ్డి, కోఆర్డినేటర్స్ భద్రారెడ్డి, గౌసియ, రిహాని, ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, రాజేశ్వరి, విజయలత, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీంద్ర, వ్యాయా ఉపాధ్యాయులు చంద్రయ్య వివేకానంద సేవాశ్రమం అధ్యక్షులు మెట్టు గోవిందంరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోసిన్ సేవలు ప్రశంసనీయం


మాచర్ల, నవంబరు 27 ప్రభాతవార్త: సామాజిక సేవలో టీడీపీ సైతం అన్నట్లు తెలుగు యువత మాజీ అధ్యక్షులు షేక్ మోసిన్ చేస్తున్న సేవలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ప్రశంసించారు. గురువారం స్థానిక పట్టణ బైపాస్ రోడ్డు



వవిసనతరణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా వీధి వ్యాపారం చేసుకుని జీవించే కుటుంబాలకు ఉచితంగా తోపుడు బండ్లను అందజేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఉపాధికి ఊతాన్ని ఇచ్చే తోపుడు బండ్లను పేదలకు ఉచితంగా మోసిన్ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీసర్వేతో శాశ్వత భూహక్కు: తహశీల్దారు


కారంపూడి, నవంబరు 27 ప్రభాతవార్త: రీసర్వేతో రైతులకు శాశ్వత భూహక్కు కలుగుతుందని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, మండల సర్వేయరు సలోమాన్‌ఖాన్ అన్నారు. గురువారం



సర్వేయర్లతో తహశీల్దారు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రీసర్వేతో రెండు తరాల వరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హక్కు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేటసన్నెగండ్ల గ్రామంలో 4159.7 ఎకరాల విస్తీర్ణం ఉందని ఇప్పటికి 2,600 ఎకరాల భూమి గ్రౌండ్ ట్రూతింగ్ వర్కు పూర్తయిందన్నారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గ్రౌండ్ ట్రూతింగ్ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారం కూడా ఉందని, గ్రామాల్లో అందుబాటులో లేని రైతులు పక్కపొలాల రైతులకు సమాచారం అందించాలని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, మండల సర్వేయరు సులోమాన్ ఖాన్ తెలిపారు. ఇప్పటిక వీరలక్ష్మీపురం, చినకొదమగుండ్ల గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి హక్కు పత్రాలు అందజేశామన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రీసర్వే పూర్తి చేస్తామని తెలిపారు.

## పెదనందిపాడు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో రైతు పక్షోత్సవాలు

పెదనందిపాడు నవంబర్ 27 (ప్రభాతవార్త)బ్యాంక్ ఆఫ్ బరోడా పెదనందిపాడు వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రైతు పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో బ్యాంకు ఆధ్వర్యంలో రైతు పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, కౌలు రైతులకు రుణాల




అందించడానికి రుణ మేళా, ఆక్వా, డైరీ, స్వయం సహాయక బృందాలకు రుణాలు తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలు ద్వారా అభివృద్ధి చెందడానికి రైతులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోనల్ మేనేజర్ రితీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, నాబార్డ్ డి డి ఎం శరత్, గుంటూరు లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా గుంటూరు రీజినల్ మేనేజర్ కిరణ్ రెడ్డి, పెదనందిపాడు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ వంగవీటి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖల సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్లు, పలు గ్రామాల నుండి విచ్చేసిన రైతు సోదరులు పాల్గొన్నారు.

28-11pg10_28-11pg10.qxd 11/28/2025 2:05 AM Page 1





# జనవరి 9 నుంచి డబ్ల్యూపీఎల్

## ముంబయి వేదికగా నెల రోజులు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని అతిపెద్ద మహిళా క్రికెట్ లీగ్‌లలో ఒకటైన డబ్ల్యూపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలైంది. సుమారు నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నమెంట్ జనవరి 9, 2026న తొలి మ్యాచ్ నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమై, ఫిబ్రవరి 5 న వడోదరలోని బిసిఎ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో (టైటిల్ పోరు)తో ముగుస్తుంది. ఈ టోర్నమెంట్ రెండు నగరాల్లో జరుగుతుందని బీసీసీఐ ప్రకటించింది. ఈ డబ్ల్యూపీఎల్‌లో జట్లు లీగ్ దశలో ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. లీగ్ దశలో మొదటి స్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండో, మూడో స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. సాధారణంగా డబ్ల్యూపీఎల్ సంప్రదాయం ప్రకారం, టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ గత సీజన్ ఛాంపియన్, రన్నరప్ జట్ల మధ్య జరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన గత సీజన్ విజేతలైన ముంబై ఇండియన్స్, రన్నరప్ అయిన ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జనవరి 9 న తొలి మ్యాచ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఇక గత మూడు సీజన్లలో ఈ టోర్నమెంట్ క్రమంగా ప్రజాదరణ పొందుతోంది. 2023లో ముంబై ఇండియన్స్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్‌ను గెలుచుకుంది. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, 2025లో ముంబై ఇండియన్స్ మళ్లీ ఛాంపియన్‌గా నిలిచింది.




# భారత్ విజయం

## 3-2 తేడాతో న్యూజిలాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, నాల్గవ పూల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. మలేషియాలోని ఇపోలో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు న్యూజిలాండ్‌తో తలపడింది. న్యూజిలాండ్ నుంచి తొలి ఒత్తిడి వచ్చిన తర్వాత, భారత్ దాన్ని అధిగమించి తమకు లభించిన ఏకైక అవకాశాన్ని గోల్‌గా మార్చుకుంది. ఫలితంగా మొదటి క్వార్టర్ ముగించే సమయానికి భారత్ జట్టు 1-0 ఆధిక్యం సంపాదించింది. బ్లాక్ స్టిక్స్ రెండవ క్వార్టర్‌ను అదే దూకుడుగా ప్రారంభించి పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుంది. అయితే దాన్ని గోల్‌గా మార్చడంలో న్యూజిలాండ్ విఫలమవ్వడంతో భారత్ తన ఆధిక్యాన్ని కొనసాగించింది. మూడవ క్వార్టర్‌లో పెనాల్టీ కార్నర్ లభించింది. కెప్టెన్ సంజయ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను గోల్‌గా మార్చడంతో భారత్ స్కోరు 2-0కి చేరుకుంది. గోల్ కీపర్లు ఇద్దరూ భారత్ జట్టులోని పవన్, న్యూజిలాండ్ యొక్క హేవార్డ్ తమ ఆటను వేగవంతం చేస్తూ రెండు జట్లకు బహుళ పెనాల్టీ కార్నర్ అవకాశాలను అడ్డుకున్నారు. చివరకు 43వ నిముషంలో జార్జ్ బేకర్ ఫీల్డ్ గోల్‌తో న్యూజిలాండ్ స్కోర్‌కార్డ్‌ను తెరవడంతో స్కోర్ 2-1గా చేరింది. 48వ నిముషంలో అద్భుతంగా లభించిన పెనాల్టీ కార్నర్‌ను జార్జ్ బేకర్ ఐదు నిమిషాల్లోనే గోల్‌గా మలిచాడు. దీంతో న్యూజిలాండ్ స్కోరు 2-2తో సమం అయింది. 54వ నిముషంలో కార్తీ సెల్వం ఫీల్డ్ గోల్‌తో భారత్‌ను తిరిగి 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. చివరి క్వార్టర్ ప్రారంభంలోనే బేకర్ పెనాల్టీ కార్నర్ గోల్ చేయడం ద్వారా వారి 2 గోల్స్ తప్పాయి. చివరి 7 నిమిషాల్లో కార్తీ అద్భుత ప్రదర్శనతో భారత్ తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. చివరి విజిల్ వరకు ఆధిక్యంలో ఉండి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అంతకు ముందు ఆతిథ్య మలేషియాపై 4-3 తేడాతో విజయం సాధించిన భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని న్యూజిలాండ్‌పై తన విజయ జోరును కొనసాగించింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు 4 ఆటల్లో 9 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# డేంజర్‌లో టీమిండియా



## ఫైనల్ రేస్‌కు చేరేనా?

### పాయింట్ల పట్టికలో దిగజారిన ర్యాంక్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్ రేసుకు సంబంధించి టీమిండియా ప్రమాదంలో పడింది. దక్షిణాఫ్రికా చేతిలో దారుణంగా ఓటమి పాలైన టీమిండియా డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానం నుండి దిగజారిపోయింది. ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా ప్రస్తుత పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. అయితే, ఈ సిరీస్‌తో భారత జట్టు స్థానం మరింత దిగజారింది. ఇప్పుడు పాకిస్తాన్ కంటే దిగువకు పడిపోయింది. ఒక సంవత్సరం వ్యవధిలో టీం ఇండియా స్వదేశంలో రెండవ టెస్ట్ సిరీస్ ఓటమిని చవిచూసింది. కేవలం ఇది ఓటమి కాదు, రెండవ వైట్‌వాష్. 2024లో న్యూజిలాండ్, ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా భారత జట్టు పరువు తీసేసింది. గౌహతిలో జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా భారత్‌ను 408 పరుగుల భారీ తేడాతో ఓడించి, సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. టీం ఇండియా అవమానకరమైన ఓటమిని చవిచూడడమే కాకుండా, ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానానికి పడిపోయింది. మరోపక్క టీమిండియా పరిస్థితి దిగజారుతోంది. జూన్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు డబ్ల్యూటిసి 2025-27 సైకిల్ ప్రారంభమైంది. ఆ పర్యటన నుంచి టీం ఇండియా మొత్తం తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగు మాత్రమే గెలిచి, నాలుగు ఓడిపోయింది, ఒకటి డ్రా అయింది. తత్ఫలితంగా ఈ తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌లలో టీం ఇండియా 52 పాయింట్లను కలిగి ఉంది. అయితే ఈ పాయింట్ల శాతం 48.15కి తగ్గిపోయింది. ఫలితంగా, టీం ఇండియా నాల్గవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పడిపోయింది. ఈ టెస్ట్ సిరీస్‌కు ముందు, టీమిండియా మూడవ స్థానంలో ఉంది. కానీ, కోల్‌కతా టెస్ట్ ఓడిపోయిన తర్వాత, పాయింట్ల శాతం 54.17గా ఉంది. దీంతో నాల్గవ స్థానానికి పడిపోయింది. అయితే, గౌహతిలో గెలవలేకపోవడం వల్ల పాకిస్తాన్ 50 పాయింట్ల శాతంతో నాల్గవ స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా విషయానికొస్తే, 25 సంవత్సరాల తర్వాత భారతదేశంలో సిరీస్ గెలిచి క్లీన్ స్వీప్ పూర్తి చేసింది. టెంబా బావుమా నేతృత్వంలోని ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ జట్టు ప్రస్తుతం నాలుగు టెస్టుల్లో మూడు విజయాలతో రెండవ స్థానంలో ఉంది. 36 పాయింట్లు, 75 పాయింట్ల శాతం సంపాదించింది. ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా, శ్రీలంక 66.17 శాతం



# బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు తన్వి

**న్యూఢిల్లీ:** సయ్యద్‌మోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌ప్లేయర్లు విజయాలతో అదరగొట్టారు. గురువారం భారత బ్యాడ్మింటన్ సీజన్‌లో అత్యంత అద్భుతమైన ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. 16 ఏళ్ల తన్వి శర్మ మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారాను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. మహిళల సర్క్యూట్‌లో అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణితో తలపడిన తన్వి, తొలి గేమ్‌ను 13-21తో కోల్పోయింది. కానీ రెండవ గేమ్‌లో దూకుడుగా నెట్ ప్లేతో గేర్లు మార్చిన తన్వి చివరి రెండు పాయింట్లను సాధించి 13-21, 21-16, 21-19 తేడాతో విజయాన్ని నమోదు చేసింది. అలాగే టాప్ సీడ్ ఉన్నతి హుడా, రక్షిత శ్రీ, శ్రీకాంత్, కిరణ్ జార్జ్, గాయత్రి తదితరులు గెలుపు బాటలో దూసుకెళుతున్నారు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి ప్రత్యర్థి ఆకర్షి కశ్యప్‌ను 21-13, 21-18 తేడాతో ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ సింగపూర్‌కు చెందిన టెహ్ 21-19, 21-17 తేడాతో భారత్‌కు చెందిన రిత్విక్ సంజీవిని ఓడించి 16వ రౌండ్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అలాగే శ్రీకాంత్ కవిన్ తంగంను 21-13, 21-10 తేడాతో ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఏడో సీడ్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ తన మహిళల సింగిల్స్ ఛాలెంజ్‌ను 21-12, 21-14 తేడాతో శ్రేయ లేలేపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ విభాగంలో కిరణ్ ఇజ్రాయెల్‌కు చెందిన డేనియల్ దుబోవెంకోను 21-17, 21-9 తేడాతో ఓడించాడు.

# కాసులు కురిపించిన వేలం

## అత్యధికంగా రూ.3.20 కోట్లకు అమ్ముడైన క్రికెటర్ దీప్తి

**న్యూఢిల్లీ:** డబ్ల్యూపీఎల్ 2026, నాలుగో సీజన్ వేలంలో స్టార్ ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. ఆక్షనీర్ మల్లికా సాగర్ నిర్వహిస్తున్న ఈ వేలంలో ఈమధ్యే ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన క్రికెటర్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఢిల్లీలో మెగా వేలం మొదలైంది. ఇటీవలే వరల్డ్ కప్‌లో అదరగొట్టిన దీప్తి శర్మ రూ.3.20 కోట్లు పలికింది. మ్యాచ్ విన్నర్ అయిన దీప్తిని ఆర్టీఎం ద్వారా యూపీ వారియర్స్ సొంతం చేసుకుంది. ప్రపంచకప్‌లో రెండు శతకాలతో రెచ్చిపోయిన లారా వొల్వార్డ్‌ను రూ.1.20 కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్ పట్టేసింది. అయితే ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీకి మాత్రం వేలంలో చుక్కెదురైంది. అలీసా, తంజిమ్ బ్రిట్స్ వంటి స్టార్ ప్లేయర్లను కొనేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు. భారత పేసర్ రేణుకా సింగ్ రూ.60 లక్షలకు గుజరాత్ జెయింట్స్ గూటికి చేరింది. సెమీఫైనల్లో టీమిండియాపై సెంచరీ బాదిన ఆస్ట్రేలియా అమ్మాయి ఫొబే లిచ్‌ఫీల్డ్ రూ. 1.20 కోట్లు, గత సీజన్‌లో ఢిల్లీని నడిపించిన మేగ్ లానింగ్‌ను రూ.1.9కోట్లకు యూపీ వారియర్స్, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సోఫీ ఎకిల్‌స్టోన్‌ను రూ.80 లక్షలకు యూపీ,




న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు సొంతం చేసుకున్నాయి. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డెవినె రూ.2కోట్లు పలికింది. ఆల్‌రౌండర్ అయిన డెవినె కోసం ఢిల్లీ, యూపి వారియర్స్ పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ భారీ ధరతో కివీస్ స్టార్‌ను కొన్నది. టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ శ్రీ చరణి కోటి కొల్లగొట్టింది.
గత సీజన్‌లో రూ.55 లక్షలకే తీసుకున్న ఢిల్లీ ఈసారి రూ.1.30 కోట్లకు సొంతం చేసుకుంది. వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయాల్లో కీలకమైన పేసర్ క్రాంతి గౌడ్ రూ.1.50 కోట్లు పలికింది. ఆల్‌రౌండర్ రాధా యాదవ్‌ను రాయల్ ఛాలెంజర్స్ రూ.65 లక్షలకు, స్పిన్నర్ ఆశా శోభనను యూపీ రూ.1.10 కోట్లకు దక్కించుకున్నాయి. లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను ఇరుకున పెట్టే పేస్ గన్ ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్‌ను ఆర్సీబీ రూ.90 లక్షలకు దక్కించుకుంది.

# బిట్‌కాయిన్ 91,000 డాలర్లు

## వారం రోజుల్లో ఇదే తొలిసారి...

## పెద్ద ఇన్వెస్టర్లు మొగ్గు


## ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గుతాయనే అంచనాలతో మళ్లీ జోరుగా కొనుగోళ్లు

**న్యూయార్క్, నవంబరు 27:** బిట్‌కాయిన్ మళ్ళీ పుంజుకుంది. వారం రోజుల పతనం తర్వాత 91,000 డాలర్లు దాటింది. షార్ట్ సెల్లింగ్ క్లోజ్ అవ్వడం, పెద్ద ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, వడ్డీ రేట్లు తగ్గుతాయనే అంచనాలు దీనికి కారణాలు. ఇథేరియం, ఇతర క్రిప్టోలు కూడా జోష్‌లో ఉన్నాయి. మార్కెట్ కాస్త స్థిరపడినా, భవిష్యత్తులో పెద్ద కదలికలు ఉండొచ్చు. అతి పెద్ద క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ (బిటిసి)



చాలా రోజుల తర్వాత లాభాల్లోకి మళ్లింది. గత వారం రోజుల్లో మొదటిసారి ధర 91,000 డాలర్లు దాటింది. దీంతో నెల రోజుల డౌన్ ట్రెండ్ వల్ల భారీగా నష్టపోయిన క్రిప్టో ఇన్వెస్టర్లకు ఇప్పుడు కాస్త ఉపశమనం లభించినట్లు అయింది. మార్కెట్ స్థిరంగా ఉన్నందున ఇన్వెస్టర్లు మళ్లీ కొనుగోళ్లు ప్రారంభించారు. ఫలితంగా బుధవారం బిట్ కాయిన్ ధర 4 శాతానికిపైగా పెరిగింది.
అమెరికా మార్కెట్లో, బుధవారం ఇంట్రాడేలో బిట్‌కాయిన్ ధర 4 శాతం జంప్ చేసి 91,280 డాలర్లకు చేరింది. ఇథేరియం కూడా 4 శాతానికిపైగా పెరిగి 3,034 డాలర్లకు చేరింది. ఇతర క్రిప్టోల్లో కూడా జోష్ కన్పించింది. ఎక్స్‌ఆర్‌పి, బిఎన్‌బి, సొలానా, ట్రాన్, డోజ్ కాయిన్, కార్డనో, హైపర్ లిక్విడ్ కూడా ఇవన్నీ 4 శాతానికిపైగా ర్యాలీ చేశాయి.
కాగా, అక్టోబర్ మొదట్లో బిట్ కాయిన్ రికార్డు స్థాయిలో 1,26,000 డాలర్లకు చేరింది. ఆ స్థాయితో పోలిస్తే ఇప్పుడు 28శాతం తక్కువ ధర వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది భారీ పతనం కాదు. మళ్లీ నెమ్మదిగా రికవరీ అవుతోంది.
చాలా మంది క్రిప్టో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ ఇంకా పడిపోతుందని భావించి షార్ట్ సెల్ చేశారు. కానీ ధర పైకి వెళ్లడం చూసి కొంటున్నారు. గత పొజిషన్లు క్లోజ్ చేస్తున్నారు. దీంతో బిట్‌కాయిన్ మరింత పైకి దూసుకెళ్తోంది. ఇనిస్టిట్యూషన్ ఇన్వెస్టర్లు కూడా మళ్లీ బిట్‌కాయిన్ కొనుగోళ్లకు ఆసక్తి చూపిస్తున్నారు. గత 4 రోజుల్లో 2 రోజులు బిటిసి ఇటిఎఫ్‌కి ఇన్‌ఫ్లో వచ్చింది. పెద్ద పెట్టుబడిదారులు మళ్లీ కొంటున్నారు. ఎక్స్‌చేంజ్‌ల నుంచి 1.8 మిలియన్ బిట్‌కాయిన్ కొనుగోలు చేశారు. ఇది బైయింగ్ సిగ్నల్. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉండటం కూడా బిట్‌కాయిన్‌కు బూస్ట్ ఇస్తోంది. డిసెంబర్‌లో రేట్ కట్ ఉండొచ్చని భావిస్తున్నారు.

వాణిజ్యం



## ట్రేడింగ్‌లో సరికొత్త శిఖరాలకు

# స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 86026, నిఫ్టీ 26,306

### ఆపై స్వల్ప లాభాలతో ముగింపు

### మిడ్‌క్యాప్ లాభపడగా, స్మాల్‌క్యాప్ సూచీ నష్టపోయిన వైనం

### బ్యాంకింగ్, ఐటి షేర్లలో కొనుగోళ్లు.. ఆటో, మెటల్ షేర్లలో అమ్మకాలు

### జిడిపి గణాంకాలు, ఆర్‌బిఐ పాలసీపై మార్కెట్ దృష్టి

**ముంబై, నవంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం సరికొత్త రికార్డులు సృష్టించాయి. ట్రేడింగ్ సమయంలో చారిత్రాత్మక గరిష్ఠాలను తాకినప్పటికీ, చివరికి స్వల్ప లాభాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. భారత స్టాక్ మార్కెట్ల సరికొత్త చరిత్ర తొలిసారిగా 86,000 మార్కును దాటిన సెన్సెక్స్ 26,306 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరిన నిఫ్టీ వెల్లువెత్తిన విదేశీ పెట్టుబడులు వడ్డీ రేట్ల తగ్గింపుపై పెరిగిన అంచనాలు.. భారత స్టాక్ మార్కెట్లు సరికొత్త చరిత్ర సృష్టించాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిలను నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 86,000 మార్కును దాటి 86,026.18 వద్ద కొత్త రికార్డు సృష్టించగా, నిఫ్టీ సైతం 26,306.95 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది.
మరోవైపు ప్రపంచ మార్కెట్ల నుంచి వస్తున్న సానుకూల సంకేతాలు కూడా సూచీల ర్యాలీకి దోహదపడ్డాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు 85 శాతానికి చేరడంతో అంతర్జాతీయంగా ఇన్వెస్టర్లలో ఉత్సాహం నెలకొంది. దీనికి తోడు వచ్చే వారం ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమావేశం జరగనున్న నేపథ్యంలో మదుపరులు సానుకూలంగా వ్యవహరిస్తున్నారు.
నిఫ్టీ50లో బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, లార్సెన్ అండ్ టూబ్రో వంటి షేర్లు 2 శాతం వరకు లాభపడి మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ఆసియా, అమెరికా మార్కెట్లు కూడా లాభాల్లో ట్రేడ్ అవ్వడం దేశీయ సూచీల జోరుకు అదనపు బలాన్నిచ్చింది. బుధవారం ఒక్కరోజే రూ. 4,778.03 కోట్ల విలువైన భారత ఈక్విటీలను కొనుగోలు చేయడం మార్కెట్లకు భారీ ఊతమిచ్చింది.
అయితే ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 110.87 పాయింట్లు లాభపడి 85,720.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 10.25 పాయింట్ల స్వల్ప లాభంతో 26,215.55 వద్ద నిలిచింది.
బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.08 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.53 శాతం నష్టపోయింది. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ, ఎఫ్‌ఎంసీజీ రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. అయితే, ఆటో, మెటల్, ఎనర్జీ, రియల్టీ వంటి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ కంపెనీలలో బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడ్డాయి.
రేపు వెలువడనున్న జీడీపీ గణాంకాలు, అమెరికాభారత్ ఒప్పందం, రాబోయే ఆర్‌బీఐ పాలసీ సమావేశం వంటి కీలక అంశాలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. మార్కెట్ తదుపరి దిశను ఈ పరిణామాలు నిర్దేశిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

# రియల్ ఎస్టేట్‌లో హైదరాబాద్ నం.2

## బడ్జెట్ ఇళ్ల విభాగంలో 35 శాతం వృద్ధి నమోదు

## లగ్జరీలో 41శాతం, మిడ్ రేంజ్‌లో 49శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, నవంబరు 27:** రియల్ ఎస్టేట్‌లో దేశంలోని ప్రధాన నగరాల్లో సరాసరి 50శాతం వృద్ధి నమోదైంది. ప్రధానంగా హౌసింగ్ మార్కెట్‌లో దేశ రాజధాని ఢిల్లీ టాప్‌లో నిలిచినా, బడ్జెట్ ఇళ్లు, మిడ్ రేంజ్ విభాగాల్లో హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధిస్తోంది. గత మూడేళ్లుగా భారతదేశ హౌసింగ్ మార్కెట్‌లో పెద్ద మార్పు వచ్చింది. లగ్జరీ ఇళ్ల కొనుగోళ్లు బాగా పెరిగాయి. అంతేస్థాయిలో మిడ్ రేంజ్, బడ్జెట్ ఇళ్ల విభాగాల్లోనూ అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రగతికారక నగరాలుగా గుర్తింపు పొందిన హైదరాబాద్, బెంగళూరు సిటీలు ముంబై, ఢిల్లీని ఢీకొడుతున్నాయి. తాజాగా ఎఎన్‌ఎఆర్‌ఒసికె విడుదల చేసిన డేటా ప్రకారం.. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి ప్రముఖ నగరాలలో అన్ని బడ్జెట్ విభాగాలలో అత్యధికంగా గృహాల ధరల పెరుగుదలను నమోదు చేసింది. అదేంటంటే.. 2022 నుండి 2025 మధ్యకాలంలో లగ్జరీ, మిడ్‌రేంజ్ ఇంకా బడ్జెట్ గృహాల విభాగాలలో దేశంలోని అన్ని ఇతర నగరాల



కంటే ఢిల్లీ ఎన్‌సీఆర్ అగ్రస్థానంలో ఉంది. ఈ అనూహ్య వృద్ధి భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ప్రధాన కేంద్రంగా ఎన్‌సీఆర్‌ను నిలబెట్టింది. ప్రస్తుతం మార్కెట్లో సుమారు రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న లగ్జరీ ఇళ్లే ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. గత మూడేళ్లలో అగ్రగామి ఏడు నగరాల్లో లగ్జరీ ఇళ్ల ధరలు సగటున 40శాతం పెరిగాయని ఎఎన్‌ఎఆర్‌ఒసికె రిపోర్ట్‌లో తేలింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అయితే లగ్జరీ ఇళ్ల ధరల పెరుగుదల ఏకంగా 72శాతం పెరిగింది. ఈ పెరుగుదల ముంబైలో 43శాతం, బెంగళూరులో 42 శాతం, హైదరాబాద్‌లో 41శాతంగా ఉంది. ఈ విపరీతమైన పెరుగుదల ఎన్‌సీఆర్‌ను ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, బెంగళూరు వంటి ఖరీదైన మార్కెట్ల కంటే ముందు నిలబెట్టింది. ముంబై ఇప్పటికీ అత్యంత ఖరీదైన లగ్జరీ మార్కెట్‌గా ఉన్నప్పటికీ.. ధరల పెరుగుదల వేగంలో మాత్రం ఎన్‌సీఆర్ అగ్రస్థానం దక్కించుకుంది. మిడ్‌రేంజ్ విభాగంలోనూ ఢిల్లీనే అగ్రస్థానంలో నిలిచింది. రూ.40 లక్షల నుండి రూ.1.5 కోట్ల మధ్య ధర కలిగిన మిడ్‌రేంజ్ ఇళ్ల విభాగంలో కూడా ఢిల్లీ 54శాతం పెరుగుదలతో ముందంజలో ఉంది. ఈ విభాగంలో బెంగళూరు 62, హైదరాబాద్ 49శాతం పెరుగుదలను చూశాయి.

**బడ్జెట్ ఇళ్ల విభాగంలో..**

అంటే రూ.40 లక్షల కంటే తక్కువ ధర ఉన్న సరసమైన గృహాల విభాగం మాత్రం దేశవ్యాప్తంగా నెమ్మదిగా వృద్ధిని నమోదు చేసింది. కేవలం 26 శాతం మాత్రమే ఉంది. డిమాండ్ తక్కువగా ఉండటం, కొత్త ప్రాజెక్ట్‌లు తక్కువగా ప్రారంభించడం దీనికి కారణం. అయినా ఇక్కడ కూడా ఎన్‌సీఆర్ మినహాయింపుగా నిలిచింది. ఎన్‌సీఆర్‌లో సరసమైన గృహాల ధరలు 48శాతం పెరిగాయి. ఆ తర్వాత 35శాతం వృద్ధితో హైదరాబాద్ రెండవ స్థానంలో ఉంది. మొత్తం రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ఎన్‌సీఆర్ ఆధిపత్యాన్ని ఇది స్పష్టం చేస్తోంది.

**ఢిల్లీ ఇంత బలంగా ఎందుకు ఉంది?**

పొల్యూషన్ కు, జన సాంద్రతకు ఢిల్లీ పెట్టింది పేరు. ఇక్కడ నివసించడానికి పెద్దగా ఇష్టపడరు అని అందరూ అనుకుంటారు. కానీ, దీనికి భిన్నంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఢిల్లీ దూసుకుపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. అక్కడ ఏర్పాటుచేస్తున్న కొత్త మౌలిక సదుపాయాలు, అన్ని రకాల బడ్జెట్‌లకు అనుకూలంగా ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేయడం వంటివి దీనికి ప్రధానం కారణాలుగా ఉన్నాయి. డెవలపర్లు ఇప్పుడు సరసమైన గృహాలపై కాకుండా మిడ్ రేంజ్, ప్రీమియం హౌసింగ్‌పై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. ఈ అవకాశాలు ఢిల్లీలోనే ఎక్కువగా ఉన్నాయి. అందుకే అక్కడి మార్కెట్ వేగంగా దూసుకెళ్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole › 523001, ph: 2312451, Fax: 08592›236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/3